అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

బుధవారం 18-01-2023

సమగ్ర తెలుగు దినపత్రిక



సంపుటి : 8 | సంచిక : 324 | Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50



ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మాదుల దుశ్చర్యలను ఖండించాలి

- నాబార్డు నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వరకు నిరసన ర్యాలీలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్
- కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు, నిరసనలు



నవతెలంగాణ-సిటీబ్యూరో/కంఠేశ్వర్

నిజామబాద్ జిల్లా కోటగిరిలో దళిత టీచర్ మల్లికార్జున్‌ను కులం పేరుతో దూషిస్తూ, బలవంతంగా గుడికి తీసుకెళ్ళి బొట్టు పెట్టించి, అతన్ని అవమానిస్తూ, గ్రామ వీధుల్లో ఊరేగించి, అనాగరిక చర్యలకు పాల్పడిన ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మాద దుండగులు చేసిన దుశ్చర్యలను ఖండించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించి, సామూహిక వినతి పత్రాలను అందించారు. అందులో భాగంగా హైదరాబాద్‌లో నాబార్డు బ్యాంక్ నుంచి ప్రదర్శన నిర్వహించి, ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వరకు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ.. 4 నెలల కిందట మల్లిఖార్జున్ అనే టీచర్ వినాయక చవితికి చందా ఇవ్వలేదనే కక్షతో బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు ఈ ఘోరానికి ఒడిగట్టారని, మల్లిఖార్జున్‌ను అత్యంత అమానుషంగా కించపర్చారన్నారు. బడి నుంచి గుడి వరకు బలవంతంగా మెడలు పట్టి కొట్టుకుంటూ లాక్కెళ్ళి జైశ్రీరామ్ అని అనాలని ఒత్తిడి చేస్తూ, అతనికి బొట్టు పెట్టి మనోభావాలను దెబ్బతీసి, కులం పేరుతో దూషించి తీవ్రమైన పరుష పదజాలాలతో హేళన చేయడం దుర్మార్గమన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతో పురోభివృద్ధి సాధించినప్పటికీ సాటి మనిషిని, మనిషిలాగా చూడలేని దుర్మార్గపు స్థితి బీజేపీ పాలనలో సర్వసాధారణమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలగుడు భాస్కర్ మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చాక దళితులు, గిరిజనులు, మైనార్టీలే లక్ష్యంగా దాడులకు పాల్పడుతున్నదని, మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఊనా పట్టణంలో ఆవు మాంసం వలుస్తున్నారనే నెపంతో నలుగురు దళిత యువకులను చెట్టుకు కట్టేసి కొట్టి, తమ కారుకి కట్టి ఈడ్చుకుంటూ తీసుకెళ్లారని, ఒక దళితుడు గుర్రం ఎక్కాడని కిందపడేసి కొట్టి చంపారని, యూపీలో ఓ దళిత యువతిని హత్రాస్‌లో సామూహిక లైంగికదాడి చేసి, నాలుక కోసి, నడుములు విరిచినా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా తీసుకోలేదన్నారు. హాస్పిటల్‌లో బాధితురాలు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మరణిస్తే కనీసం ఆ శవాన్ని కూడా కుటుంబానికి ఇవ్వలేదని, ఇలాంటి దారుణాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మరెన్నో జరుగుతున్నాయని గుర్తుచేశారు. వీటన్నింటిలో భాగంగానే కోటగిరి స్కూల్ టీచర్ మల్లిఖార్జున్‌పై దాడి జరిగిందన్నారు. తెలంగాణలో 70 కుల దురహంకార హత్యలు జరిగాయని, మంథని మధుకర్, ఆంబోజి నరేష్, పెరుమాండ్ల ప్రణయ్ వంటి హత్యలు రాష్ట్రాన్ని కుదిపేశాయన్నారు. గ్రామాభివృద్ధి కమిటీ(వీడీసీల) పేరుతో సాంఘిక బహిష్కరణలు జరుగుతున్నాయని, ఇలాంటి ఘటనల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, దాడికి పాల్పడిన దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.రమ, భూపాల్, రాష్ట్ర కార్యదర్శులు జె.వెంకటేష్, ఎం.వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న, పి.సుధాకర్, పి.సునీత, ప్రసాద్, హైదరాబాద్ సెంట్రల్ సిటీ అధ్యక్షులు జె.కుమార్, కోశాధికారి ఆర్.వాణి, సిటీ నాయకులు రాములు, సత్తయ్య, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఏవో ప్రశాంత్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జంబిశెట్టి శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. దళిత టీచర్ మల్లికార్జున్‌పై పోలీసుల సమక్షంలో దాడి జరుగుతున్నప్పటికీ పట్టించుకోకుండా వ్యవహరించిన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక లౌకికవాదులు ప్రశ్నిస్తే గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని, వారిపై దేశద్రోహులుగా ముద్ర వేసి దేశం విడిచి పోవాలని బెదిరిస్తున్నారని అన్నారు. ఈ చర్యలను నిరసిస్తూ ప్రజాస్వామిక లౌకికవాదులు ఏకమై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ ఉపాధ్యక్షులు రమేష్ బాబు, జిల్లా సహాయ కార్యదర్శి మల్యాల గోవర్ధన్, చక్రపాణి మోహన్, నన్నేసాబ్, డి. కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యేశాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

భాషాపండిట్, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలి




నవతెలంగాణ-సిద్దిపేట

భాషా పండితులు, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేసి న్యాయం చేయాలని కోరుతూ తెలుగు, హిందీ, ఉర్దూ పండితులు, పీఈటీలు మంగళవారం సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉన్నత పాఠశాలల్లో భాషా పండితులు పదో తరగతి వరకు బోధిస్తూ వెట్టిచాకిరీ చేస్తున్నారన్నారు. నూతనంగా నియామకమైన స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగుల కంటే కేడర్ తక్కువగా ఉండటంతో చిన్నచూపునకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ తెలుగు మహాసభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీకి కట్టుబడి పండిట్, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేసి, త్వరలో వెలువడనున్న పదోన్నతుల షెడ్యూల్లో భాషా పండితులు, పీఈటీలకు అవకాశం కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఉన్నత పాఠశాలల్లో అన్ని స్కూల్ అసిస్టెంట్ పోస్టుల మాదిరిగానే పండిట్, పీఈటీ పోస్టులు కూడా ఉండాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భాషా పండితులు, పీఈటీలు బద్దిరాజు, రఫీ, రాజలింగం, ఉండ్రాళ్ళ రాజేశం, చంద్రకాంత్ గౌడ్, నరేష్, బైరారెడ్డి, ఉమా, రాజేశ్వర శర్మ, రమేష్, విజయ మోహన్ రాజు, కౌసల్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పేరు మారితే సరిపోదు.. సరికొత్త విధానాలుండాలి

- సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు



నవతెలంగాణ- ఖమ్మం

టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా పేరు మారిస్తే సరిపోదని.. సరికొత్త విధానాలుండాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ లాంటి మరో జాతీయ పార్టీగా బీఆర్ఎస్ ఆవిర్భవిస్తే దేశానికి ఏమంత ప్రయోజనం ఉండదని, మిలిగిన పార్టీల లాగానే అదొక పార్లమెంటరీ పార్టీ అవుతుందన్నారు. మతోన్మాదం, నిరంకుశత్వంతో దేశాన్ని ఫాసిస్టు ప్రమాదంలోకి తీసుకపోతున్న మతోన్మాద పాలకుల పాలనా నేపథ్యంలో నేడు దానికి వ్యతిరేకంగా బలమైన ప్రతిపక్షాల ఐక్యత ఎంతో దేశానికి అవసరమని తెలిపారు. అయితే 8 ఏండ్ల టీఆర్ఎస్ పాలనలో కొన్ని సంస్కరణలు, పథకాల అమలు జరిగింది గానీ, ప్రజాస్వామిక హక్కుల విషయంలో, నిరుద్యోగం, నియామకాలు చేపట్టడంలో, కౌలు రైతులు, రైతుల ఆత్మహత్యలు ఆపడంలో విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు, విద్యా, వైద్యం, విద్యార్థులు, గిరిజనులు, దళితులు, బడుగువర్గాల ఆశయం నెరవేర్చడంలో సఫలం కాలేదన్నారు. ఈ స్థితిలో బీఆర్ఎస్ ఏర్పాటుపై అనేక ప్రశ్నలు ఉద్భవిస్తున్నాయని, నిన్నటి దాకా బీజేపీకి పార్లమెంట్‌లో జీఎస్టీ, నోట్ల రద్దు, 370 ఆర్టికల్, పౌరసత్వ చట్టం లాంటి ఎన్నో ప్రజా వ్యతిరేక, దేశ వ్యతిరేక చట్టాల్లో టీఆర్ఎస్ భాగస్వామి అయిందని, ఇప్పుడు ఆకస్మాత్తుగా ఘర్షణ పడుతుందని, కేంద్ర ప్రభుత్వం నిరంకుశత్వం మీద జరిగే ఈ ఘర్షణ నికరంగా ఉండాలని ఆశిస్తున్నామన్నారు. ఎన్నికల కోసమే ఈ ఘర్షణ కాకుండా, నిజమైన రాష్ట్రాల హక్కుల సాధనకు నిలబడాలని కోరుతున్నామని చెప్పారు. అలానే ఎన్నికల ముందు కాంగ్రెసేతర ప్రతిపక్షాల ఐక్యత అంటూ బీజేపీకి పరోక్షంగా లాభం చేకూర్చే 'బి' జట్టుగా మారవద్దని సూచిస్తున్నామన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు, నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, జి.రామయ్య, సివై.పుల్లయ్య, శివలింగం, ఆవుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

1/70 చట్టాన్ని రద్దు చేయాలని సుప్రీం కోర్టులో పిటిషన్

- కేంద్ర ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలి: తెలంగాణ గిరిజన సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భారత రాజ్యాంగం ఐదో షెడ్యూల్‌లో భాగంగా గిరిజనులకు కల్పించిన 1/70 చట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్రానికి చెందిన సూరెడ్డి రమణారెడ్డి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారనీ, దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎం ధర్మానాయక్, ఆర్ శ్రీరాంనాయక్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజ్యాంగం కల్పించిన ఐదో షెడ్యూల్డ్ హక్కులను రద్దు చేసేందుకు కుట్రలు చేస్తున్నదని పేర్కొన్నారు.. ఒకే దేశం, ఒకే చట్టం, ఒకే భాష నినాదాలతో ముందుకు పోతున్నదని తెలిపారు. అందుకు ఆటంకమైన చట్టాలన్నింటిని రద్దు చేయాలని పూనుకున్నదని పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రాంతంలో స్థానిక గిరిజనులకు 100శాతం విద్యా, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న జీవో నెంబర్ 3 ని న్యాయస్థానం ద్వారా రద్దు చేయించిందని తెలిపారు. అటవీ సంరక్షణ నియమాలు2022 పేరుతో పెసా 'చట్టాన్ని రద్దు చేసేందుకు వచ్చే పార్లమెంట్‌లో చట్టం చేయబోతున్నదని పేర్కొన్నారు. బీజేపీ మద్దతుదారులే 1/70 చట్టాన్ని రద్దు చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారని తెలిపారు.

జోన్‌ల పేరుతో.. కంపెనీలకు భూములు కట్టబెట్టే యత్నం

- మాస్టర్ ప్లాన్ రద్దు చేయాల్సిందే : ఏఐకేఎస్ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి డిమాండ్
- 20న విప్ ఇంటి ముట్టడి

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

భూ సేకరణ చట్టం-2013 ప్రకారం భూములు సేకరించేందుకు 80 శాతం మంది రైతులు అంగీకరించాల్సి ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం రకరకాల జోన్ల పేరుతో రైతులను ఇక్కట్లు పెట్టి వారి భూములు లాక్కొని కంపెనీలకు కట్టబెడుతోందని ఏఐకేఎస్ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. దాంట్లో భాగంగానే కామారెడ్డి, జగిత్యా లలో మొదటి విడుతగా అమలు చేసేందుకు యత్నిస్తుందని చెప్పారు. కామారెడ్డి మాస్టర్‌ప్లాన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రైతు ఐక్యకార్యా చరణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కామారెడ్డి జిల్లా పాతం రాజంపేట్‌లో ఏర్పాటుచేసిన సమావేశానికి సారంపల్లి మల్లారెడ్డి హాజరై మాట్లాడారు. మాస్టర్‌ప్లాన్‌ను రద్దు చేయాలని, కంపెనీలు పెట్టేం దుకు కామారెడ్డిలో తాము భూములు చూపిస్తామని చెప్పారు. భూములు రక్షించుకోవడం కోసం రైతులకు అండగా ఏఐకేఎస్ పోరాడుతోందని తెలిపారు. ఉద్యమాలను ఉధృతం చేస్తే ప్రభుత్వం దిగిరాక తప్పదని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతి రామ్ నాయక్, మల్లేష్, నర్సింలు, కమ్మరి సాయిలు, మధు, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



20న విప్ ఇంటి ముట్టడి

మాస్టర్‌ప్లాన్‌ను రద్దు చేయకుంటే ఈ నెల 20వ తేదీన ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ ఇంటి ముట్టడికి రైతు ఐక్య కార్యాచరణ కమిటీ తీర్మానం చేసింది. మంగళవారమిక్కడ సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణపై పలు తీర్మానాలు చేశారు. గుంట భూమి కూడా రైతులకు నష్టం కలిగించే ప్రసక్తే లేదని చెప్పన్న కలెక్టర్, కమిషనర్, ఎమ్మెల్యే మాట ప్రకారం ఈ నెల 19 వరకు మున్సిపల్ సర్వసభ్య సమావేశం పెట్టి మాస్టర్ ప్లాన్ రద్దుకు తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే 19వ తేదీ 3 గంటల వరకు విలీన గ్రామాలకు చెందిన 9 మంది కౌన్సిలర్లు రైతులకు మద్దతుగా, మాస్టర్‌ప్లాన్‌కి వ్యతిరేకంగా రాజీనామా చేయాలని కోరారు. ఒక వేళ ఎవరైనా రాజీనామా చేయకపోతే వారిపై వచ్చే సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని, తమతో కలిసి వచ్చిన కౌన్సిలర్లతో కమిషనర్‌కు రాజీనామా ఇస్తామని అన్నారు.

రైతు ఆత్మహత్యాయత్నం

- మాస్టర్‌ప్లాన్‌తో తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన





మాట్లాడుతున్న రైతు భార్య

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

కామారెడ్డి మాస్టర్ ప్లాన్ రైతుల జీవితాలను చిన్నాభిన్నం చేస్తోంది. ఇప్పటికే సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన రైతు పయ్యావుల రాములు ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువకముందే మరొక రైతు ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటన కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన మర్రిపల్లి బాలకృష్ణ, సంతోష్ ఇద్దరు అన్నదమ్ములు. వీరికి సర్వే నంబర్ 89లో ఎకరం భూమి ఉంది. అయితే బాలకృష్ణకు ఇద్దరు ఆడపిల్లలు (కవలలు) మిధున, మేఘన ఉన్నారు. ప్రస్తుతం వారు తాడ్వాయి సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. అయితే ఇద్దరు పిల్లలు డాక్టర్ చదువు కోసం ప్రయత్నిస్తున్నారు. దానికోసం తన భాగం భూమిని అమ్మడానికి ప్రయత్నించగా గతంలో రూ.70 లక్షలు పలికింది. ఇప్పుడు మాస్టర్‌ప్లాన్‌తో గ్రీన్‌జోన్‌లోకి తన భూమి రావడంతో రూ.20 లక్షలకు కూడా అడగడం లేదు. దాంతో తన పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుందని మనస్తాపం చెందిన బాలకృష్ణ గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయం వద్ద గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసి ఇంటికి వచ్చి విషయం చెప్పాడు. దాంతో అతన్ని హుటాహుటిన జిల్లా ఆస్పత్రికి తరలించారు.

విషయం రైతు ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులకు తెలియడంతో ఆస్పత్రికి వెళ్లి బాలకృష్ణను పరామర్శించారు. మెరుగైన చికిత్స నిమిత్తం అతన్ని ఎల్లారెడ్డిపేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా రైతు బాలకృష్ణ భార్య లక్ష్మీ మాట్లాడుతూ.. తమ భూమి మాస్టర్ ప్లాన్‌లో గ్రీన్ జోన్లో పోతుందని తెలిసి తన భర్త ఆవేదనకు గురయ్యాడన్నారు. నెల రోజులుగా రైతులతో కలిసి ఉద్యమంలో కూడా పాల్గొంటున్నాడని తెలిపారు. తమ భూమి మాస్టర్ ప్లాన్‌లో పోకుండా చూడాలని ఆమె వేడుకుంది.

20 మంది ఎమ్మెల్యేలను మారిస్తే.. 75-100 సీట్లు బీఆర్ఎస్ గెలుస్తుంది

- మంత్రి 'ఎర్రబెల్లి' వ్యాఖ్యలతో బీఆర్ఎస్‌లో కలకలం
- 'నవతెలంగాణ' కథనంతో చర్చ..



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తాజా వ్యాఖ్యలు బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలల్లో కలకలం సృష్టించింది. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలో మంగళవారం నిర్వహించిన ఖమ్మం బహిరంగసభ సన్నాహక సమావేశంలో మంత్రి మాట్లాడారు. తాను నిర్వహించిన సర్వేలో 15-20 మంది ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఉందని వెల్లడైందని, తన సర్వే ఎప్పుడూ తప్పు కాలేదని తెలిపారు. వీరిని మారిస్తే 75-100 సీట్లు బీఆర్ఎస్ గెలుస్తుందన్నారు. ఈసారి సిట్టింగ్‌లకే మళ్లీ టికెట్‌లు ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో 'ఎర్రబెల్లి' వ్యాఖ్యలు బీఆర్ఎస్‌లో ప్రకంపనలు సృష్టించాయి. సీఎం కేసీఆర్‌కు కొంత మంది ఎమ్మెల్యేలపై కోపం ఉందని ప్రకటించడంతో సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో ఆందోళన వ్యక్తమవుతోందన్నారు. క్షేత్రస్థాయిలో బీజేపీకి పట్టు లేదని, మూడు, నాలుగు జిల్లాల్లో 15 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్, బీజేపీకి మధ్య పోటీ ఉంటుందని, ఆరేడు జిల్లాల్లో మరో 20-25 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య పోటీ ఉంటుందని స్పష్టం చేశారు.

'నవతెలంగాణ' కథనంతో చర్చ..

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో మాజీ డిప్యూటీ సీఎంలు కడియం శ్రీహరి, డాక్టర్ టి రాజయ్య మధ్య జరుగుతున్న వాగ్యుద్ధం నేపథ్యంలో కొత్త నేతల పేర్లు తెరపైకి వస్తున్నాయని మంగళవారం 'నవతెలంగాణ'లో రాజకీయ కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేసిన వ్యాఖ్యలతో 'నవతెలంగాణ' కథనం.. ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ శ్రేణుల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో 11 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉండగా, వారిలో ఎంత మందిపై వ్యతిరేకత ఉందో మంత్రి 'ఎర్రబెల్లి'కే ఎరుక అంటూ పార్టీ శ్రేణుల్లో చర్చ సాగుతోంది. ఇప్పటికే స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ, మహబూబాబాద్ ఎమ్మెల్యేల వ్యవహారశైలిపై బహిరంగంగానే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి 'ఎర్రబెల్లి' వ్యాఖ్యలు పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

బుధవారం 18-01-2023

సంపుటి : 8 | సంచిక : 317 | Published from Rangareddy, Hyderabad, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

హైదరాబాద్‌లో వన్డే ధమాకా



భారత్, న్యూజిలాండ్ ఢీ నేడు

నవతెలంగాణ-హైదరాబాద్ : ఐదు నెలల వ్యవధిలోనే హైదరాబాద్ మరోసారి అంతర్జాతీయ క్రికెట్ సందడికి వేదికైంది. సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియాతో టీ20 మ్యాచ్ జరుగగా.. తాజాగా న్యూజిలాండ్‌తో వన్డే సమరానికి రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదికగా నిలువనుంది. హైదరాబాద్ వన్డే ధమాకా కోసం న్యూజిలాండ్ జట్టు మూడు రోజుల ముందే నగరానికి చేరుకోగా.. భారత జట్టు సోమవారం ఇక్కడికి చేరుకుంది. వన్డే ధమాకా ముంగిట మంగళవారం ఇరు జట్లు సెషన్ల వారీగా ప్రాక్టీస్ సెషన్లో చెమటోడ్చాయి. ఉప్పల్ స్టేడియం ఇప్పటివరకు ఆరు వన్డేలకు ఆతిథ్యం వహించగా.. ఇది ఇక్కడ ...5లో

రూ.12 లక్షల కోట్లు అదృశ్యం!

మోడీ సర్కార్ 8ఏండ్ల పాలనలో రికార్డుస్థాయిలో ఎన్‌పీఏలు

- మొత్తం రుణాల్లో ఎన్‌పీఏలు 6.5శాతం
- అత్యంత రహస్యంగా.. రైట్ ఆఫ్ : రాజకీయ విశ్లేషకులు
- యుపీఏ హయాంలో బ్యాంకులకు ఏటా రూ.50వేల కోట్ల లాభాలు
- ఇప్పుడు ఏటా రూ.2లక్షల కోట్ల నష్టాలు..

దేశ ఆర్థిక వ్యవస్థ, బ్యాంకింగ్ రంగాన్ని అతలాకుతలం చేస్తున్న అంశం 'మొండి బకాయిలు' (ఎన్‌పీఏ). మార్చి 2014న ఎన్‌పీఏలు రూ.2.51లక్షల కోట్లు. 2021-22నాటికి రూ.14.5లక్షల కోట్లకు చేరుకుంది. ఇందులో బడా కార్పొరేట్లు తీసుకున్న దాదాపు రూ.12లక్షల కోట్లు ఒక పద్ధతి ప్రకారం ఎన్‌పీఏలుగా మారాయి. ఇవి ఒక ప్రణాళిక, వ్యూహం ప్రకారం అత్యంత రహస్యంగా రైట్ ఆఫ్ అవుతున్నాయని బ్యాంకింగ్ రంగ నిపుణులు, రాజకీయ విశ్లేషకులు ఆరోపిస్తున్నారు. మోడీ సర్కార్ అండదండలతోనే ఇదంతా జరుగుతోందన్నది బహిరంగ రహస్యం. బ్యాంకింగ్ వ్యవస్థలో ఉండాల్సిన లక్షల కోట్లు.. కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లిందని, సడిచప్పుడూ లేకుండా.. వ్యవహారాలు(ఎన్‌పీఏలుగా ముగించటం) నడుస్తున్నాయని ఆరోపణలున్నాయి.





న్యూఢిల్లీ : మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చింది మొదలు దేశంలోని బడా కార్పొరేట్ సంస్థలకు పండగే పండగ. మోడీ సర్కార్ ఆర్థిక విధానాలతోనే నీరవ్ మోడీ, మెహుల్ చోక్సీ వంటి ఆర్థిక నేరగాళ్లకు వేల కోట్లు రుణాలు అందాయి. అదంతా ఎగ్గొట్టి.. విదేశాలకు ఎగిరిపోయారు. ఈ రుణ ఖాతాల వివరాలు ఎవ్వరికీ తెలియదు. ప్రధాని మోడీకి అత్యంత సన్నిహితుడు అయిన అనిల్ అంబానీ వ్యాపార సంస్థలకు బ్యాంకుల నుంచి దాదాపు రూ.1లక్ష కోట్ల రుణాలు అందాయి. ఇదంతా కూడా ఎన్‌పీఏగా మారింది. ఈ కేసుపై కేంద్రం నోరు మెదపటం లేదు. ఈడీ, సీబీఐ, ఇన్‌కం ట్యాక్స్.. ఇవేవీ దాడులు చేయవు. విచారణ చేపట్టవు. డీహెచ్ఎఫ్ఎల్ తీసుకున్న రూ.35వేల కోట్లు ఎన్‌పీఏలుగా మారాయి. 17 బ్యాంకులకు నష్టం. గుజరాత్‌కు చెందిన ఏబీజీ షిప్‌యార్డ్ 28 బ్యాంకులకు రూ.23వేల కోట్లు ఎగ్గొట్టింది. రిలయన్స్, వేదాంత, ఆర్సెలర్ మిట్టల్, టాటా, పిరామల్.. మొదలైన కంపెనీలకు 'రైట్ ఆఫ్'లతో పెద్ద ఎత్తున లబ్ది చేకూరిందని ఆరోపణలున్నాయి.

ఏ దేశంలోనూ ఇలా లేదు

ప్రపంచంలో ఏ దేశంలోనూ జరగని వ్యవహారం. బడా కార్పొరేట్లు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు చాలా నిశ్శబ్దంగా ఎన్‌పీఏలుగా మారుతున్నాయి. మొండి బకాయిలేవీ ఇక తిరిగిరావని ప్రభుత్వ, ప్రయివేటు బ్యాంకుల ఉన్నతాధికారులు చెబుతున్నారు. చట్టబద్ధంగా రుణాలు అందాయనీ, చట్టబద్ధమైన పద్ధతిలోనే వారి రుణాలు 'రైట్ ఆఫ్' అయ్యాయని బ్యాంకింగ్ వర్గాలు చెబుతున్నాయి. ఇలా జరగటం వెనుక.. రాజకీయ అధికార బలం ఉందని తెలుస్తున్నది. కేంద్ర ప్రభుత్వ అండదండలు లేకుండా వేల కోట్లు, లక్షల కోట్లు 'రైట్ ఆఫ్' కావని, ప్రపంచంలో ఏ దేశంలోనూ ఇలాంటి పరిస్థితి లేదని బ్యాంకింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు.

వెసులుబాటు ఇచ్చినా..

ఏదైనా రుణ ఖాతా బకాయిలు చెల్లింపు 90 రోజులు జరగకపోతే అది 'ఎన్‌పీఏ'గా మారినట్టే. అయితే రుణ వాయిదాలు, బకాయిల చెల్లింపులకు బ్యాంకులు అనేక అవకాశాలు ఇస్తాయి. అయినా చెల్లంపులు లేకపోతే వాటిని వివిధ కేటగిరీలుగా వర్గీకరిస్తుంది. మొదట 'సబ్ స్టాండర్డ్'గా పేర్కొంటాయి. తర్వాత 'డౌట్‌ఫుల్ లెవల్-1', ఆ తర్వాత లెవల్-3గా మారుస్తాయి. చివరికి 'లాస్ అస్సెట్'గా చూపుతాయి. తుది దశ 'రైట్ ఆఫ్'కు రావడానికి దాదాపు 4 ఏండ్లు పడుతుంది. ఈ కాలంలో బ్యాంకుల కన్సార్టియం అనేక సంప్రదింపులు, చర్యలు చేపడుతుంది. రుణ ఖాతాలో వడ్డీలు, ఇతర రుసుములు మొత్తంగా మాఫీ చేసి..అసలు కట్టాలని ...5లో

నేడే బీఆర్ఎస్ ఆవిర్భావ సభ

ఖమ్మం గులాబీమయం

- నూతన కలెక్టరేట్ వద్ద సిద్ధమైన సభా ప్రాంగణం
- నలుగురు సీఎంలు రానుండటంతో భారీ భద్రత
- అక్కడే కంటివెలుగుకు శ్రీకారం
- 5200 మంది పోలీసులతో భద్రత కట్టుదిట్టం
- ఉదయం 6 గంటల నుంచే ట్రాఫిక్ మళ్లింపు





నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం గులాబీమయమైంది. ఎటుచూసినా బీఆర్ఎస్ ఫ్లెక్సీలు, తోరణాలు, బ్యానర్లు దర్శనమిస్తున్నాయి. నగరంలో ప్రతి పది మీటర్లకు ఓ ఫ్లెక్సీ.. భారీ కటౌట్లు ఏర్పాటుచేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభ సందర్భంగా ఖమ్మంలో బుధవారం భారీ బహిరంగసభ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ సభను ఐదు లక్షల మందితో నిర్వహించేందుకు ఆ పార్టీ నాయకత్వం భారీ ఏర్పాట్లు చేసింది. సభకు తెలంగాణ, కేరళ, ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కె.చంద్రశేఖరరావు, పినరయ్ విజయన్, అరవింద్ కేజ్రీవాల్, భగవంత్‌మాన్ సింగ్‌తో పాటు యూపీ మాజీ సీఎం అఖిలేష్‌యాదవ్, సీపీఐ జాతీయ కార్యదర్శి డి.రాజా, సీపీఐ(ఎం), సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావు హాజరుకానున్నారు. సభా ప్రాంగణంలో సంబంధిత సీఎంలు, ముఖ్యనాయకుల కటౌట్లతో అలంకరించారు. స్వాగత ద్వారాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నూతన కలెక్టరేట్‌ను ప్రారంభించనున్నారు. అదేవిధంగా కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు.

సిద్ధమైన సభాప్రాంగణం..

నూతన కలెక్టరేట్ ఎదుట ఇప్పటికే సభా ప్రాంగణాన్ని సిద్ధం చేశారు. ప్రాంగణాన్ని స్థల అనుకూలతను బట్టి సెక్టార్లుగా విభజించారు. 5వేలు మొదలు 50వేల వరకు ఒక్కోసెక్టార్ సామర్థ్యం ఉండేలా బారికేడ్లు ఏర్పాటుచేశారు. ముఖ్యమంత్రుల పర్యటన షెడ్యూల్‌ను బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసింది. రెండు హెలికాప్టర్లలో సీఎంలు సభాస్థలికి చేరుకుంటారని నేతలు ...5లో

భారత్‌లోనూ బ్రెజిల్ పరిణామాలు

ప్రజలే అప్రమత్తంగా ఉండాలి

- ఎస్వీకే వెబినార్‌లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు అరుణ్‌కుమార్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

భారతదేశంలోనూ బ్రెజిల్ తరహా పరిణామాలు సంభవించే ప్రమాదం ఉన్నదని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు అరుణ్‌కుమార్ హెచ్చరించారు. బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సనారో అవలంబించిన విధానాలనే భారతదేశంలోనూ ప్రధాని నరేంద్రమోడీ అమలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికాలో ట్రంప్ ఓటమి పాలయ్యాక, అక్కడి పార్లమెంటు భవనంపై ఆయన మద్దతు దారులు దాడులు చేశారనీ, అదే తరహాలో ఇప్పుడు బ్రెజిల్‌లోనూ బోల్సనారో మద్దతు దారులు దాడులకు తెగబడ్డారని వివరించారు. అమెరికా, బ్రెజిల్ ఆర్థిక విధానాలు ఒక్కటేననీ, ఇప్పుడు భారతదేశ ఆర్థిక విధానాలు కూడా వాటికోవలోనే ఉన్నాయని చెప్పారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో "బ్రెజిల్ ప్రజాతీర్పు. వ్యతిరేకిస్తున్నదెవరు? కారణాలేంటి?" అంశంపై మంగళవారం జరిగిన వెబినార్‌లో ఆయన మాట్లాడారు. ట్రంప్, బోల్సనారో ఇద్దరికీ ప్రజాస్వామ్యం, న్యాయవ్యవస్థలపై నమ్మకం లేదనీ, అందుకే ఆ వ్యవస్థల్ని సాధ్యమైనంత ఎక్కువగా నిర్వీర్యం చేసే చర్యలకు పాల్పడ్డారని విమర్శించారు. ఇప్పుడు ...5లో



ఇక ప్రతి నెలా విద్యుత్ చార్జీల పెంపు

కొత్త నిబంధనలతో కేంద్రం గెజిట్ నోటిఫికేషన్

న్యూఢిల్లీ : విద్యుత్ వినియోగదారులపై భారాలు మోపేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త కొత్త నిబంధనలు తీసుకొస్తుంది. విద్యుత్ చట్టసవరణ బిల్లు-2020కు పార్లమెంట్ ఆమోదం పొందకపోయినా దొడ్డిదారిలో భారాలు మోపుతోంది. ప్రతి నెల ట్రూ అప్ భారం ప్రజలపై మోపేందుకు కొత్త నిబంధనను కేంద్రప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ మేరకు విద్యుత్ నిబంధన చట్టం-2005లోని నిబంధనలు మారుస్తూ కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ డిసెంబర్ 29వ తేదితో విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌ను తన వెబ్‌సైట్‌లో ఆలస్యంగా పొందుపరిచింది. ఈ నోటిఫికేషన్‌లో ట్రూఅప్ భారాన్ని నెలనెల వసూలు చేయాలని రాష్ట్రాలను ఆదేశించింది. ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ అడ్జస్ట్‌మెంట్ సర్‌చార్జ్(ఎఫ్‌పీపీఏఎస్) పేరుతో దీనిని అమలు చేయాలని కేంద్రం పేర్కొంది. ఇప్పుడు పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుతున్నట్లే ఇక కరెంట్ చార్జీలు నెలకొక్కసారి పెరుగుతుందన్న మాట. ప్రస్తుతం డిస్కంలు మూడు నెలలకోసారి చేసిన ఖర్చు ఆదాయంలో రాకపోతే ట్రూఅప్ ...5లో

కేటీఆర్‌కు అరుదైన గౌరవం

సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్స్ జాబితాలో చోటు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మున్సిపల్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మంత్రి కేటీఆర్‌కు అరుదైన గౌరవం దక్కింది. ప్రపంచంలోనే టాప్ సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయన్సర్స్ జాబితాలో చోటు దక్కించుకున్నారు. వరల్డ్ టాప్ 30 ఇన్‌ఫ్లూయన్సర్స్ జాబితాలో మన దేశం నుంచి ఇద్దరు యువనేతలకు మాత్రమే చోటు దక్కడం విశేషం. అందులో ఒకరు మంత్రి కేటీఆర్ కాగా, మరొకరు ఎంపీ రాఘవ్ చద్దా. అయితే ఈ జాబితాలో ఎంపీ కంటే మంత్రి కేటీఆరే ముందు వరుసలో నిలబడటం గమనార్హం. అటు అఫిషియల్, ఇటు పర్సనల్ అకౌంట్... రెండింటిలోనూ మంత్రి కేటీఆర్ అగ్రస్థానంలో నిలిచారు. ఈ జాబితాలో మంత్రి కేటీఆర్ 12వ స్థానాన్ని దక్కించుకున్నారు. రాఘవ్ చద్దా 23వ స్థానంలో నిలిచారు. కాగా, ...5లో

పిల్లలకు అమ్మమ్మ నానమ్మల ప్రేమ ముఖ్యం

హైకోర్టు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పిల్లలకు తల్లిదండ్రుల ప్రేమే కాకుండా.. నానమ్మ, అమ్మమ్మ, తాతయ్యల అభిమానం, ఆప్యాయత, ప్రేమ ఎంతో ముఖ్యమని హైకోర్టు స్పష్టం చేసింది. వారి వాత్సల్యం పిల్లల ఎదుగుదలకు దోహదం చేస్తుందని చెప్పింది. పిల్లల సంరక్షణ అంటే డబ్బు మాత్రమే కాదని స్పష్టంచేసింది. పలు దృక్కోణాల్లో చూడాలని ఓ కేసు విచారణ సందర్భంగా హైకోర్టు తీర్పు చెప్పింది. మొదటి భార్య(ఓ చిన్నారి తల్లి) మరణించడంతో నల్లగొండకు చెందిన ఓ వ్యక్తి రెండో వివాహం చేసుకున్నాడు. ఆ చిన్నారి ప్రస్తుతం తండ్రి వద్దే ఉంటోంది. చిన్నారిని చూసేందుకు అనుమతివ్వాలని అమ్మమ్మ వినతిని ఆ జిల్లా కోర్టు తిరస్కరించడంతో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మనమరాలిని వారంలో రెండు గంటల పాటు చూసేందుకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లలిత అనుమతినిచ్చారు. అల్లుడు, అత్తల మధ్య వివాదాలు పిల్లల మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపకూడదని అన్నారు. అమ్మమ్మ తన మనవరాలిని వారానికోసారి కలవడానికి అనుమతివ్వాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు.

ఇక్కడా అవే మార్గదర్శకాలను పాటించండి

- గూగుల్‌కు సుప్రీంకోర్టు ఆదేశం

వివరాలు 5లో

రెండు కోట్ల ఉద్యోగాల జాడెక్కడ?


భగత్ సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్



నవ తెలంగాణ- కొల్లాపూర్ రూరల్.

కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి ఇస్తానన్న రెండు కోట్ల ఉద్యోగాలు జాడ ఎక్కడని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండం గ్రామం బస్టాండ్ చౌరస్తాలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ), భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం భగత్ సింగ్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. భగత్ సింగ్ చిత్రపటానికి గ్రామ సర్పంచ్ దశరథం నాయక్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ సమగ్రత, సమైక్యత కోసం, ...5లో



ప్రభుత్వ తీరు మారకపోతే సమ్మెను ఉధృతం చేస్తాం



హెచ్చరించిన బ్రిటన్ నర్సులు, టీచర్లు

లండన్ : తమ వేతన వివాదాలను జనవరి నెలాఖరులోగా పరిష్కరించని పక్షంలో ఫిబ్రవరి నుంచి నేషనల్ హెల్త్ సర్వీస్ (ఎన్‌హెచ్ఎస్) సిబ్బంది సమ్మె మరింత ఉధృతమవుతుందని రాయల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ (ఆర్‌సిఎన్) హెచ్చరించింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ గత కొద్ది నెలలుగా బ్రిటన్‌లో వివిధ రంగాలకు చెందిన కార్మికులు, సిబ్బంది సమ్మెలు చేస్తున్నారు. ఎన్‌హెచ్ఎస్‌లో పదివేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, గతంలో ఎన్నడూ లేనంతగా రోగులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆర్‌సిఎన్ ప్రధాన కార్యదర్శి పాట్ కుల్లెన్ తెలిపారు. ద్రవ్యోల్బణం పెరగడం, జీవన వ్యయ సంక్షోభం, తీవ్రమైన సిబ్బంది కొరత, పెరుగుతున్న పనిభారంతో నర్సులు ఎంతగా నిరుత్సాహానికి గురవుతున్నారో తాము అర్థం చేసుకున్నామని ఎన్‌హెచ్‌సి తాత్కాలిక చీఫ్ ఎగ్జిక్యూటివ్ సఫ్రాన్ కార్డెరీ పేర్కొన్నారు. ఈ సమ్మెలు కలిగించే తీవ్ర ప్రభావాన్ని చూస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరింత తీవ్రమయ్యే అవకాశాలు కూడా వున్నాయని, ఇలాంటి పరిస్థితులు కొనసాగాలని ఎవరూ కూడా కోరుకోరని అన్నారు. గతేడాది బ్రిటన్‌లో ద్రవ్యోల్బణం రికార్డు స్థాయిలో పెరిగింది. నవంబర్‌లో వినియోగదారుల ధరల సూచిక (సిపిఐ) 10.7 శాతానికి పెరిగింది. అయితే నర్సులకు మెరుగైన వేతనాలుఅందించడంలో ప్రభుత్వం విఫలమైంది. నేడున్న వాస్తవ పరిస్థితులతో పోల్చినట్లైతే నర్సుల జీతాలు 2010లో కన్నా 20 శాతం తక్కువగా ఉన్నాయి.

మరోవైపు వేతనాల పెంపు కోరుతూ ఉపాధ్యాయులు కూడా సమ్మెకే ఓటు వేశారని నేషనల్ ఎడ్యుకేషన్ యూనియన్ (ఎన్ఈయూ) పేర్కొంది. చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని, కానీ ప్రభుత్వం స్పందించడం లేదని తెలిపింది. జులైలో అందించిన ఐదు శాతం వేతనం పెంపు వాస్తవానికి పెరుగుతున్న ద్రవ్యోల్బణంతో పోల్చితే ఏడుశాతం వేతన కోతకు సమానమని ఎన్ఇయు పేర్కొంది. వాస్తవ పరిస్థితులతో పోలిస్తే ప్రస్తుత వేతనంలో 20 శాతం క్షీణత ఉందని పేర్కొంది. దీంతో చాలా మంది ఉపాధ్యాయ వృత్తినే వదిలివేయాలని భావిస్తున్నారంటూ ఆందోళన వ్యక్తం చేసింది. దేశవ్యాప్తంగా వివిధ ...5లో

నిరాశ, దురాశ..
ఈ రెండూ పతనానికి హేతువులు - ఎమర్సన్

సంపాదకీయం


'నేర' నేతలు

"నేరాల కోసం రాజకీయాలు." "రాజకీయాల కోసం నేరాలు.." అన్నట్టుగా మారిపోయాయి దేశ రాజకీయాలు. హత్యాయత్నం కేసులో పదేండ్లు శిక్ష పడటంతో లక్షద్వీప్ ఎంపీ మహ్మద్‌ఫైజల్‌పై తాజాగా అనర్హత వేటుపడింది. ఎన్సీపీకి చెందిన సదరు ఎంపీపై 2009లో కేసు నమోదైతే, పుష్కరకాలం తరువాత శిక్ష పడింది. ముజఫర్‌నగర్ అల్లర్ల కేసులో యూపీ

నిరుడు సింగపూర్ ప్రధానమంత్రి లీ సీన్ తమ పార్లమెంటులో 'చట్టసభల పవిత్రత - ప్రజాస్వామ్య వ్యవస్థ' అనే అంశంపై స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. ఆ సందర్భంలో ఆయన భారత ఎంపీల నేరచరితల గురించి ప్రస్తావించారు. దానిపై మన నేతాశ్రీలు ఆనాడే భుజాలు తడుముకొన్నారు. ప్రభుత్వ వర్గాలైతే 'లీ' వ్యాఖ్యలపై అధికారికంగానే అభ్యంతరాలు వెలిబుచ్చాయి. ఎవరు అవునన్నా కాదన్నా నేర రాజకీయాల కబంధ హస్తాల్లో భారత ప్రజాస్వామ్యం విలవిల్లాడు తోందన్నది వాస్తవం.

బీజేపీ ఎమ్మెల్యే విక్రమ్ సింగ్ సైనీ శాసనసభ్యత్వం కూడా ఇటీవలే రద్దయ్యింది. విద్వేష వ్యాఖ్యలు చేసినందుకు గాను అదే రాష్ట్రానికి చెందిన ఎస్పీ ఎమ్మెల్యే ఆజంఖాన్, మరో ఇద్దరు బీహార్ ఆర్జేడీ శాసనసభ్యులు కొద్ది నెలల క్రితమే బహిష్కృతులయ్యారు. ఆరేండ్ల కిందటి కేసులో ఝార్ఖండ్ కాంగ్రెస్ నేత మమతాదేవి గత నెలలోనే తన ఎమ్మెల్యే గిరీని వదులుకోవాల్సి వచ్చింది. దేశవ్యాప్తంగా నాయకులుగా చలామణీ అవుతున్న ఇలాంటి నేరగాళ్ళు ఇంకెందరో..!

ప్రస్తుత లోక్‌సభలో46శాతం మందిపై క్రిమినల్ కేసులుంటే, కేంద్రమంత్రుల్లో 42శాతం మంది నేరగాళ్లే అని ప్రజాస్వామ్య సంస్కరణ సంఘం స్పష్టం చేసింది. ఇందులో 'తిలా పాపం తలా పిడికెడు' అన్నట్టు అన్ని పార్టీల వారున్నా సింహభాగం మాత్రం పాలక బీజేపీదే. హత్య, హత్యాయత్నం, లైంగికదాడులు, అపహరణలు, బలవంతపు వసూళ్ళు, దోపిడీ తదితర తీవ్ర కేసులు ఉన్నవారు కోకొల్లలు. నేరమయ రాజకీయాలే పరమావధిగా మారిన చోట ఆ పార్టీల నుంచి నేరరహిత నేతలను ఆశించడం అత్యాశే అవుతుంది. పైపెచ్చు ఆ చరిత్ర తమకే కాదు ప్రజలకూ ఉండాలని భావిస్తున్నారు! లేదంటే అధికార పార్టీ ఎంపీనే స్వయంగా కత్తులతో దాడులు చేయండని ప్రజలకు పిలుపు నివ్వడమేమిటీ?



నిరుడు సింగపూర్ ప్రధానమంత్రి లీ సీన్ తమ పార్లమెంటులో 'చట్టసభల పవిత్రత - ప్రజాస్వామ్య వ్యవస్థ' అనే అంశంపై స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. ఆ సందర్భంలో ఆయన భారత ఎంపీల నేరచరితల గురించి ప్రస్తావించారు. దానిపై మన నేతాశ్రీలు ఆనాడే భుజాలు తడుముకొన్నారు. ప్రభుత్వ వర్గాలైతే 'లీ' వ్యాఖ్యలపై అధికారికంగానే అభ్యంతరాలు వెలిబుచ్చాయి. ఎవరు అవునన్నా కాదన్నా నేర రాజకీయాల కబంధ హస్తాల్లో భారత ప్రజాస్వామ్యం విలవిల్లాడు తోందన్నది వాస్తవం. ఇలాంటి నేపథ్యంలో నేరస్తులు చట్టసభలలోకి ప్రవేశించకుండా అడ్డుకోవడంలో చేతులెత్తేసిన ఈసీ చివరికి సుప్రీంకోర్టు తలుపు తట్టింది. దీనిపై 2018 సెప్టెంబర్‌లోనే బలమైన చట్టం చేయాలని పార్లమెంటును న్యాయస్థానం ఆదేశించింది. అయినా కేంద్రంలో ఉన్న బీజేపీ సర్కార్ ఆ ఆదేశాలను బేఖాతరు చేస్తూనేవుంది. 'నేరాలు రుజువు కాకుండా ఒక వ్యక్తిని చట్టసభలలోకి రానీయకుండా తాము ఆపలేమని దానిపై నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటే'నని సుప్రీంకోర్టు స్పష్టం చేయడంతో నిర్ణయాధికారం పార్లమెంటు చేతుల్లోకి వెళ్లిపోయింది. ఇంకేముంది మినుకుమినుకుమనే ఆశ కూడా అడుగంటి పోయే పరిస్థితి దాపురించింది. అధికారానికి నేరాన్ని ఒక మెట్టుగా భావించే బూర్జువా పార్టీలు నేర, అవినీతి రహితులను ఎందుకు ఎంచుకుంటాయి? తమ ప్రత్యర్థి పార్టీలకి మించిన నేరగాళ్లను బరిలోకి దింపాలనుకుంటాయి తప్ప సచ్ఛీలుర్ని అక్కున చేర్చుకుంటాయనుకుంటే పొరపాటే అవుతుంది. ఒకరికొకరు కూడబలుక్కున్నట్టు, ఒకరితో ఒకరు కుమ్మక్కు అయినట్టు బూర్జువా పార్టీలన్నీ కలిసి నేరరహితుల్ని ఎన్నికల బరిలోకే రాకుండా నియంత్రించేందుకు యత్నిస్తున్నాయి. ఈ స్థితిలో బూర్జువా పార్టీల నుంచి మనం రాజకీయాల్లో నేరప్రక్షాళన చట్టాలను ఊహించగలమా? తమ వ్యక్తిగత జీవితాలను త్యాగం చేస్తూ ప్రజల తరపున పోరాడే వారిపై, ముఖ్యంగా కమ్యూనిస్టులపై పాలకులు అత్యంత తీవ్రమైన నిర్బంధాలకు పాల్పడుతున్న వైనాన్ని మనం చూస్తూనే ఉన్నాం. కాబట్టి, నేరచరితుల విషయంలో సుప్రీంకోర్టే గట్టి చట్టాన్ని తీసుకురావాలని ఆశించడం తప్ప పార్లమెంటుపై ఆశలు పెట్టుకునే అవకాశం ఆవగింజంతయినా లేదు. ఈ విషయంలో సుప్రీంకోర్టు సైతం చేతులెత్తేస్తే భారత ప్రజాస్వామ్యానికి దిక్కెవరు? ప్రజాస్వామ్యాన్ని నేతస్వామ్యంగా మార్చి మేడిపండు చందంగా చేస్తున్న భ్రష్ట రాజకీయాలకు చరమగీతం పాడాలి. చట్టాలు చేసే వారే చట్టానికి అతీతులుగా మారితే, వారిని దారికి తెచ్చే శక్తి ఒక్క ప్రజలకు మాత్రమే ఉంది. కనుక ప్రజలే ఆ దిశగా ఆలోచించాలి.

చైనాను బూచిగా చూపిస్తున్న అమెరికా మిలిటరీ ఉన్మాదం!



ఎం.కోటేశ్వరరావు

2023లో 858 బిలియన్ డాలర్ల మేరకు మిలిటరీ ఖర్చు చేయాలని పెంటగన్ (అమెరికా రక్షణశాఖ) నిర్ణయించింది. ఇది అడిగినదానికంటే 45 బి.డాలర్లు అదనం. నిజానికి 1200బి.డాలర్లు ఖర్చు పెట్టాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు. రాజు తలచుకోవాలే గానీ దెబ్బలకు కొదవా అన్నట్టుగా మిలిటరీ పరిశ్రమల కార్పొరేట్లు కనుసైగ చేయాలేగానీ అమెరికా పాలకులు డాలర్లతో వాలిపోతారు. స్టాక్‌హోం అంతర్జాతీయ శాంతి పరిశోధనా సంస్థ (ఎస్ఐపిఆర్ఐ-సిప్రీ) గతేడాది వెల్లడించిన సమాచారం ప్రకారం 2021లో తొలిసారిగా ప్రపంచ రక్షణ ఖర్చు రెండు లక్షల కోట్ల డాలర్లు (2,113 బి.డాలర్లు) దాటింది. అమెరికా, చైనా, భారత్, బ్రిటన్, రష్యా వాటా మొత్తంలో 62శాతం ఉంది. కరోనాను ఎదుర్కొనేం దుకు లేదా బాధితులను ఆదుకొనేందుకు చేసిన ఖర్చు సంగతేమో గానీ వరుసగా ఏడేండ్లు, కరోనాలో ఆర్థిక రంగం దిగజారినప్పటికీ వరుసగా రెండవ సంవత్సరం మిలిటరీ ఖర్చు మాత్రం పెరిగింది.

అమెరికాలో 2021లో 801 బిలియన్ డాలర్లు ఖర్చు పెట్టారు. సాంకేతికంగా ఇతర దేశాల కంటే పైచేయిగా ఉండాలన్న వైఖరితో ఏటా భారీ ఎత్తున పరిశోధన - అభివృద్ధికి ఖర్చు చేస్తున్నారు. రష్యా నుంచి ప్రధానంగా ఎగుమతి జరిగే చమురు ధరలు తక్కువగా ఉండి రాబడి తగ్గటంతో 2016 నుంచి 2019 వరకు దాని మిలిటరీ ఖర్చు తగ్గింది. అయితే, అమెరికా, ఇతర నాటో దేశాల కుట్రలను పసిగట్టిన తరువాత ఉక్రెయిన్ సరిహద్దులో మిలిటరీని పెంచటంతో ఖర్చు కూడా పెరిగింది. అంతకు ముందు ఏడాదితో పోల్చితే 2021లో ఖర్చు పెరిగినందున 65.9బి.డాలర్లకు చేరింది. గతేడాది 75, ఈ ఏడాది 84బి.డాలర్లకు పెరగవచ్చని అంచనా. రెండవ స్థానంలో ఉన్న చైనా ఖర్చు 293 బి.డాలర్లుంది. గత 27 సంవత్సరాలుగా వరుసగా పెరుగుతూనే ఉంది.76.6 బి.డాలర్లతో మన దేశం

అమెరికాతో సహా చైనాను దెబ్బతీసేందుకు చూస్తున్న దేశాలు దాన్ని ఒక బూచిగా చూపుతూ తమ ఖర్చును పెంచుతున్నాయి. ఏ దేశమూ మరో దేశాన్ని నమ్మే పరిస్థితి లేనందున మిలిటరీ నవీకరణకు తప్పనిసరిగా కొంత ఖర్చు పెరగటం సహజం. అమెరికా, ఐరోపాలోని ప్రయివేటు రంగంలోని ఆయుధ కంపెనీల లాభాలను పెంచేందుకు వివిధ ప్రాంతాలలో చిచ్చు రేపుతున్నందున, చిన్నా పెద్ద అనే తేడా లేకుండా అనేక దేశాలు ఖర్చును పెంచాల్సి వస్తోంది.

మిలిటరీ ఖర్చులో మూడవ స్థానంలో ఉంది. ఇటీవల జపాన్ భారీ మొత్తాలను పెంచటంతో మనలను వెనక్కు నెట్టి మూడవ స్థానాన్ని ఆక్రమించనున్నట్లు వార్తలు. 2021లో 50 బి.డాలర్లకు మించిన ఖర్చు ఉన్న దేశాలు వరుసగా అమెరికా (801), చైనా (293), భారత్ (76.6), బ్రిటన్ (68.4), రష్యా (65.9), ఫ్రాన్స్ (56.6), జర్మనీ (56), సౌదీ అరేబియా (55.6), జపాన్(54.1), దక్షిణ కొరియా (50.2) ఉన్నాయి.

అమెరికాతో సహా చైనాను దెబ్బతీసేందుకు చూస్తున్న దేశాలు దాన్ని ఒక బూచిగా చూపుతూ తమ ఖర్చును పెంచుతున్నాయి. ఏ దేశమూ మరో దేశాన్ని నమ్మే పరిస్థితి లేనందున మిలిటరీ నవీకరణకు తప్పనిసరిగా కొంత ఖర్చు పెరగటం సహజం. అమెరికా, ఐరోపాలోని ప్రయివేటు రంగంలోని ఆయుధ కంపెనీల లాభాలను పెంచేందుకు వివిధ ప్రాంతాలలో చిచ్చు రేపుతున్నందున, చిన్నా పెద్ద అనే తేడా లేకుండా అనేక దేశాలు ఖర్చును పెంచాల్సి వస్తోంది. ప్రపంచాన్ని భయ పెట్టేందుకు, తన పెత్తనాన్ని రుద్దేందుకు అవసరం లేకున్నా తొలిసారిగా అణుబాంబులను ప్రయోగించిన అమెరికా తరువాత కాలంలో ప్రపంచ మంతటా అణ్వాయుధాల తయారీ, ఇతర వాటికి పదును పెట్టే, సేకరణ పోటీకి తెరతీసింది. సోవియట్ యూనియన్‌ను బూచిగా చూపి రక్షణ పేరుతో నాటో కూటమిని ఏర్పాటు చేసి ఐరోపా ఖండాన్నే ఏకంగా తన గుప్పెట్లో పెట్టుకుంది. తన మిలిటరీ శక్తితో చైనా, ఇండో-చైనా దేశాలను ఆక్రమించుకున్నది జపాన్. అది రెండవ ప్రపంచ యుద్ధంలో ఓడిన తరువాత దాని మీదకు ఎవరో దాడికి రానున్నట్లు బూచిగా చూపి రక్షణ ఒప్పందం పేరుతో తన గుప్పిటలోకి తీసుకున్నదీ అమెరికానే. ఇప్పుడు చైనాను బూచిగా చూపి ఇతర దేశాలను తన ఉపగ్రహాలుగా మార్చుకొనేందుకు పూనుకుంది. దానిలో భాగంగానే కొత్త కథలు అల్లుతోంది.

చైనా దగ్గర ఇప్పుడున్న నాలుగు వందల అణ్వా యుధాలు 2035 నాటికి 1,500కు పెరుగుతాయని, అందువలన దాన్ని ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని పెంటగన్ అందరినీ ఉసిగొల్పుతోంది. అంతే కాదు, అమెరికాలోని ఆయుధ పరిశ్రమల కోసం కూడా మీడియాలో కట్టుకథలను అల్లించటం, వాటిని చూపి బడ్జెట్‌ను పెంచాలని వత్తిడి తేవటం అమెరికాలో అనేక మంది అధికారుల, ఎంపీల రోజువారీ వృత్తి. ప్రస్తుతం ప్రపంచంలో అన్ని దేశాల దగ్గర 13,080 అణ్వాయుధాలు ఉన్నట్లు ఒక అంచనా. ఇక అణువిద్యుత్ కేంద్రం ఉన్న ప్రతి దేశం వాటిని ఏ క్షణంలోనైనా రూపొందించగల సత్తా కలిగినదిగా పరిగణిస్తున్నారు. రష్యా వద్ద 6,257 అణ్వస్త్రాలు ఉంటే వాటిలో తక్షణమే దాడికి పనికి వచ్చేవి 1,458, అందుబాటులో ఉన్నవి 3,039, పనికి రానివి 1,760గా చెబుతున్నారు. ఆ తరువాత అమెరికా వద్ద ఇలాంటివే వరుసగా 5,550-1,389-2,361-1,800 ఉన్నట్లు అంచనా. వీటితో పోలిస్తే చైనా ఒక మరుగుజ్జు మాదిరి ఉంటుంది. ఇక దేశాల వారీగా చైనా వద్ద 350, ఫ్రాన్స్ 290, బ్రిటన్ 225, పాకిస్థాన్ 165, భారత్ 156, ఇజ్రాయెల్ 90, ఉత్తర కొరియా వద్ద 40 నుంచి 50 వరకు ఉన్నట్లు అంచనా. ఈ అంచనాలు, సంఖ్యలను ఎవరూ పూర్తిగా నిర్ధారించలేరు. అవసరమైతే ఎప్పటికప్పుడు రూపొందించే ఆధునిక పరిజ్ఞానం అమెరికా, రష్యా వద్ద ఉంది. మరి ఇప్పుడు చైనాను చూపి మరింతగా మిలిటరీ ఖర్చు ఎందుకు చూపుతున్నట్లు అన్నది ప్రశ్న.

ఏడాదికి ఒక సారో రెండుసార్లో ఎవరైనా కొనుగోలు చేసి కాల్చగల దీపావళి బాంబుల వంటివి కాదు అణ్వాయుధాలు. వాటి రూపకల్పనకు ఖర్చైన మాదిరే నిర్వీర్యం చేసేందుకు కూడా చేతి సొమ్ము వదిలించుకోవాల్సిందే. అమెరికా తప్ప ఇంతవరకు ఏ దేశమూ వాటిని ప్రయోగించలేదు. అలాంటి పని చేస్తే ఏ దేశమూ మిగలదు. భారత్‌కు పాకిస్థాన్ ఎంత దూరమో పాకిస్థాన్‌కూ భారత్ అంతే దూరం. అదే విధంగా ఇతర అణుశక్తి దేశాలూ కూడా. ఎవరు అస్త్రాన్ని వదిలినా వెంటనే మరొకరు సంధిస్తారు. కట్టుకథలు, పిట్టకతలను ఆకర్షణీయంగా మలచటం తప్ప వాటిలో హేతుబద్ధత కనిపించదు. ఉదాహరణకు గతేడాది నవంబరు 29న సిఎన్ఎన్ ఒక వార్తను అల్లింది. దాని ప్రకారం చైనా వద్ద 2020లో రెండువందల అణ్వాయుధాలుండగా 2022 నాటికి 400కు పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ వేగానికి అనుగుణంగా 2035 నాటికి 1,500కు పెరగవచ్చని చెప్పారు. ప్రతి రెండు సంవత్సరాలకు రెట్టింపు పెరిగితే పదమూడు సంవత్సరాల్లో 12,800కు చేరతాయి. అది జరిగేదేనా? ఈ లోగా ఇతర దేశాలు చేతులు ముడుచుకు కూర్చుంటాయా? ఇలాంటి అంకెలకు ఆధారం ఏమిటి?

అణ్వాయుధాల కోసం అవసరమైన యురేనియం, ప్లుటోనియం కోసం అణురియాక్టర్లు, శుద్ధి కేంద్రాల నిర్మాణం జరగాలి. దానికోసం ఎంతో ఖర్చు అవుతుంది. అనేక దేశాలు విద్యుత్ వంటి పౌర అవసరాల కోసం అణుకేంద్రాల నిర్మాణం చేస్తున్నాయి. అక్కడే అణ్వాయుధాల రూపకల్పనకు అవసరమైన గ్రేడ్ల యురేనియం, ప్లుటోనియం కూడా తయారు చేయవచ్చు. విద్యుత్ కోసం చైనాతో సహా అనేక దేశాలు అణుకేంద్రాల నిర్మాణం చేపట్టాయి. మన దేశంలో 22 రియాక్టర్లు, ఎనిమిది విద్యుత్ కేంద్రాలున్నాయి. మరో పది రియాక్టర్లు, విద్యుత్ కేంద్రాలు నిర్మాణం, ప్రతిపాదనల్లో ఉన్నాయి. పెంటగన్ నివేదికల్లో చెప్పినవన్నీ ప్రమాణాలు కాదు. ఊహాగానాలు, ఆధారంలేని ఆరోపణలే అనేకం



ఉంటాయి. మూడు వందల ఖండాంతర క్షిపణుల (ఐసిబిఎం)ను ప్రయోగించేందుకు అవసరమైన నిర్మాణాలను చైనా జరుపుతోందన్నది దానిలో ఒకటి. దీనికి ఎలాంటి ఆధారం లేదని అమెరికా పత్రికలే రాశాయి. అమెరికా 1960 దశకం నుంచి ఐసిబిఎం, అణుక్షిపణి జలాంతర్గాములు, దీర్ఘశ్రేణి బాంబర్లను సమన్వయం చేసే విధానాన్ని రూపొందించి అమలు చేస్తున్నది. బరాక్ ఒబామా పాలనా కాలంలో వీటిని మరింత నవీకరించేందుకు 1.8లక్షల కోట్ల డాలర్లతో ఒక పథకాన్ని ప్రారంభించారు. చైనా కూడా ఇలాంటి వ్యవస్థలను రూపొందిస్తున్నదనే అనుమానం పెంటగన్‌కు ఉండి, చీకట్లో బాణాలు వేస్తున్నట్లు చెబుతున్నారు. ఏ దేశానికైనా తన జాగ్రత్తలో తానుండే హక్కు, అవకాశం ఉంది.

అణుక్షిపణుల జలాంతర్గాములతో 1959 నుంచే అమెరికా పహారా కాస్తున్నది. చైనా వద్ద ఉన్న అలాంటి జలాంతర్గాములు 2021 నుంచి పని చేస్తున్నట్లు అంచనా. అమెరికా వద్ద 11,840 కిమీ దూరంలోని లక్ష్యాన్ని చేరుకొనే జలాంతర్గాములు క్షిపణులు ఉండగా చైనా వద్ద 6,880 కిమీ

ఆయుధ నిధి కోసం తాము 106బి.డాలర్లు ఖర్చు చేస్తామని గతేడాది ఫిబ్రవరి 27న ఉక్రెయిన్ సంక్షోభం ప్రారంభమైన మూడు రోజుల తరువాత జర్మన్ ఛాన్సలర్ ఓల్ఫ్ షుల్జ్ ప్రకటించాడు. జర్మనీ ఆయుధ కొనుగోళ్లపై ఉన్న ఆంక్షలను తప్పించుకోవటంతో పాటు, అమెరికాను సంతుష్టీకరించటం నాటోలో అమెరికా తరువాత పెత్తనం తనదే అని ప్రదర్శించుకొనే ఎత్తుగడ కూడా ఇందులో ఉంది. ఇప్పటి వరకు ఆ స్థానంలో ఉన్నా ఆర్థికంగా దిగజారి ఉన్నందున బ్రిటన్ ఖర్చు పెంచే స్థితిలో లేదు. జపాన్ మాదిరే ఇటీవలి కాలంలో జర్మనీ తన ఆధిపత్యాన్ని పెంచుకొనేందుకు చూస్తున్నది. తటస్థ దేశాలుగా ఉన్న స్వీడన్, ఫిన్లండ్ కూడా నాటోలో చేరి మిలిటరీ ఖర్చును పెంచనున్నాయి. పోలాండ్ కూడా ఖర్చు పెంచేందుకు పూనుకుంది. ఇవన్నీ జరిగితే సింహభాగం అమెరికా సంస్థలే లబ్ధి పొందుతాయి.

దూరం వెళ్లే క్షిపణులున్నట్లు ఊహిస్తున్నారు తప్ప ఆధారాలు లేవు. ఒక్కటి మాత్రం వాస్తవం చైనా అంటే చౌక ధరలకు అందించే పాదరక్షలు, దుస్తులు, ఫోన్లు, టీవీల వంటి వినియోగవస్తువులను మాత్రమే భారీ ఎత్తున తయారు చేయగలదని అనేక మంది ఇప్పటికీ ఒక భ్రమలో ఉన్నారు. బొమ్మ విమానాలు, దీపావళి తారాజువ్వ లనే కాదు నిజమైన వాటిని రూపొందించగల సత్తా సమకూర్చుకుంది. చైనాలో గుట్టు ఎక్కువ. రోజువారీ వస్తువులతో పాటు తనను దెబ్బతీసేందుకు చూసే వారికి దడపుట్టించే ఆధునిక అస్త్రాలను కూడా అది ఇప్పుడు కలిగి ఉంది. అమెరికాకు పట్టుకున్న భయాలలో అదొకటి. ఇటీవల తైవాన్ జలసంధిలో అలాంటి వాటిని చైనా ప్రదర్శించింది.

2023లో జర్మనీతో సహా నాటో దేశాలన్నీ రక్షణ ఖర్చును భారీ ఎత్తున పెంచనున్నాయి. వాటి జీడీపీలో రెండు శాతం అందుకు కేటాయించాలని, నాటో ఖర్చును తామెంత కాలం భరించాలంటూ, ఒక వేళ రష్యా గనుక దాడి చేస్తే రక్షణకు తాము వచ్చేది లేదంటూ డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నపుడు బహిరంగంగానే వత్తిడి తెచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఉక్రెయిన్ సంక్షోభ నేపథ్యంలో భారీగా పెంచుతున్నప్పటికీ పెంటగన్ వాటిని లోకకల్యాణం కోసం అన్నట్లుగా చూస్తున్నది. జీడీపీలో రెండు శాతం అన్న దానికి అనుగుణంగా ప్రత్యేక ఆయుధ నిధి కోసం తాము 106బి.డాలర్లు ఖర్చు చేస్తామని గతేడాది ఫిబ్రవరి 27న ఉక్రెయిన్ సంక్షోభం ప్రారంభమైన మూడు రోజుల తరువాత జర్మన్ ఛాన్సలర్ ఓల్ఫ్ షుల్జ్ ప్రకటించాడు. జర్మనీ ఆయుధ కొనుగోళ్లపై ఉన్న ఆంక్షలను తప్పించుకోవటంతో పాటు, అమెరికాను సంతుష్టీకరించటం నాటోలో అమెరికా తరువాత పెత్తనం తనదే అని ప్రదర్శించుకొనే ఎత్తుగడ కూడా ఇందులో ఉంది. ఇప్పటి వరకు ఆ స్థానంలో ఉన్నా ఆర్థికంగా దిగజారి ఉన్నందున బ్రిటన్ ఖర్చు పెంచే స్థితిలో లేదు. జపాన్ మాదిరే ఇటీవలి కాలంలో జర్మనీ తన ఆధిపత్యాన్ని పెంచుకొనేందుకు చూస్తున్నది. తటస్థ దేశాలుగా ఉన్న స్వీడన్, ఫిన్లండ్ కూడా నాటోలో చేరి మిలిటరీ ఖర్చును పెంచనున్నాయి. పోలాండ్ కూడా ఖర్చు పెంచేందుకు పూనుకుంది. ఇవన్నీ జరిగితే సింహభాగం అమెరికా సంస్థలే లబ్ధి పొందుతాయి.

సెల్:8331013288

మెయిల్ @ నవతెలంగాణ

సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలంటే..!

మన దైనందిన జీవితంలో ఉదయం నుంచి రాత్రి వరకూ ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు ఇప్పుడు మామూలయ్యాయి. టికెట్లు, వస్తువుల కొనుగోళ్లు, బిల్లుల చెల్లింపులకు ఆన్‌లైన్ మార్గమే శరణ్యమనేంతగా ఆధారపడుతున్నారు. ఇదే సమయంలో సైబర్ నేరగాళ్లు మాటువేసి అమాయకులను లూటీ చేయడం పెరిగింది. ఏదో ఒకరకంగా మభ్యపెట్టి నగదు దోచేస్తారు. విద్యావంతులు కూడా వీరి వలలో పడుతున్నారు. అలా పోయిన డబ్బు పోలీసులకు, బ్యాంకులకు, ఫిర్యాదు చేస్తే 100శాతం తిరిగి వస్తుందన్న గ్యారంటీ ఏమీ లేదు. అందుకే సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్త పడడమే ఉత్తమమైన మార్గం.

భారతదేశంలో సైబర్ నేరాలు ఏ విధంగా విజృంభిస్తున్నాయో అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. జాతీయ నేర గణాంక సంస్థ (నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో) గణాంకాల ప్రకారం 2011లో ఐటి అక్ట్ కింద 1791 సైబర్ నేర కేసులు నమోదైతే, 2012లో 2876 కేసులు నమోదయ్యాయి. ఒక్క ఏడాదిలోనే 60శాతం పెరుగుదల నమోదైంది. 2008లో దేశవ్యాప్తంగా 288 సైబర్ నేరాలు నమోదైతే, 2009లో 420, 2010లో 966, 2011లో 1791, 2012లో 2876 కేసులు నమోదయ్యాయి. అంటే సైబర్ నేరాల తీవ్రత ఆందోళనకర స్థాయిలో పెరుగుతోందని స్పష్టమవుతోంది. ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ సెక్షన్) ప్రకారం 2011లో 422 సైబర్ నేరాలు నమోదైతే, 2012లో 601 సైబర్ నేర కేసులు నమోదయ్యాయి. అంటే ఒక్క ఏడాది వ్యవధిలో 42.4శాతంత పెరుగుదల నమోదయిందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. డబ్బు వ్యవహారాలు ఆన్‌లైన్ అయ్యేకొద్దీ, ఆర్థిక నేరాలు తీవ్రమవుతున్నాయి. సైబర్ మోసగాళ్ల వల్ల డబ్బు కోల్పోయిన 75శాతం మంది బాధితులకు ఆ సొమ్ము తిరిగి రావడం లేదు. లోకల్ సర్కిల్స్ అనే సంస్థ సైబర్ నేరాల బాధితులను మూడేండ్ల పాటు సర్వే చేయగా, వారిలో 74శాతం మందికి ఇప్పటికీ డబ్బు వాపస్ కాలేదని తెలిసింది. 33శాతం మంది తమ బ్యాంక్ అకౌంట్, డెబిట్ లేదా క్రెడిట్‌కార్డు పాస్‌వర్డ్స్, ఆధార్, పాన్‌కార్డు నంబర్లను కంప్యూటర్‌లో దాచుకున్నారు. 11శాతం మంది ఈ వివరాలు అన్నింటిని మొబైల్‌లో భద్రపరచుకున్నట్లు చెప్పారు. దీంతో సులభంగా వంచకులు, హ్యాకర్ల చేతికి అందడంతో వంచనకు గురవుతున్నారు.

సైబర్ నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో అన్ని విధాలుగా సైబర్ భద్రతకు సంబంధించి ఎదురవుతున్న సమస్యల్ని పరిష్కరించడం కోసం ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను తీసుకురావాల్సిన అవసరం ఉంది. దేశంలో వివిధ స్థాయిల్లో సైబర్ భద్రతతకు వాటిల్లే ముప్పును ఎదుర్కొనేందుకు వీలుగా యంత్రాంగాలను ఏర్పాటు చేయాలని జాతీయ ఇంటర్నెట్ భద్రత విధానం సూచిస్తోంది. సైబర్ భద్రతకు సంబంధించిన అన్ని వ్యవహారాలను ఒక జాతీయ నోడల్ ఏజెన్సీతో కలిసి సమన్వయం చేసుకుంటూ ఈ యంత్రాంగాలు పనిచేయాల్సి ఉంటుంది.

"సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి, తస్మాత్ జాగ్రత్త" అని పోలీసులు సైతం ప్రజలను పదేపదే హెచ్చరిస్తున్నారు. అయినా కొందరు అమాయకులు వారి ఉచ్చులో పడి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. సోషల్ మీడియా వేదికగా సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. లాటరీలు, రివార్డులు, జాబ్స్, కమిషన్లు, డిస్కౌంట్ల పేరుతో సులభంగా డబ్బు సంపాదించుకోవచ్చని ప్రజలకు ఆశచూపి, నిలువునా ముంచుతున్నారు. బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నామని, ఆధార్ నంబర్ చెప్పండని, మీ మొబైల్‌కు వచ్చిన ఓటీపీ చెప్పండని, మీ ఏటీఎం పనిచేయడం లేదని, మీరు కారు గెలుచుకున్నారని, మనీ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని, ఇలా రకరకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తూ తెలియకుండానే డబ్బులు కాజేస్తున్నారు.

ఈ ఆన్‌లైన్ మోసాలు సైబర్ నేరాలపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రభుత్వం విస్తృతంగా అవగాహన కల్పించాలి. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వారు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి, వివరాలు తెలియజేస్తే 24గంటల్లో డబ్బు తిరిగి వచ్చే అవకాశం ఉందని పోలీసులు వివరిస్తున్నారు. సైబర్ నేరానికి గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలి. మొబైల్‌కు వచ్చిన ఓటీపీ ఎవరికీ చెప్పొద్దు. అనవసర సమయాల్లో ఇంటర్నెట్ ఆఫ్ చేయడం మంచిది. గుర్తుతెలియని వ్యక్తులు పంపిన లింకులను ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయకూడదు. అధికారిక వెబ్‌సైట్లను మాత్రమే ఉపయోగించుకోవాలి. బహుమతులు, లాటరీలు గెల్చుకున్నారంటూ వచ్చే సందేశాలను గుడ్డిగా నమ్మవద్దు. వర్క్ ఫ్రం హోం ఉద్యోగం కల్పిస్తామని చెప్పే వారితో జాగ్రత్తగా ఉండాలి. బయటి ప్రాంతాల్లో ఉచిత వైఫై ఉపయోగించకపోవడం మంచిది. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత విషయాలు అప్‌లోడ్ చేయకపోవడం ఉత్తమం. గోప్యత పాటించాలి. అప్పుడే సైబర్ నేరాలు తగ్గి, ఎవరి చేతిలో మోసపోకుండా ఉంటాం.

- మోటె చిరంజీవి, సెల్: 9949194327

జాడలేని జాతీయ సేవాపథకం

డి.ఎస్. కొఠారి (1964-66) నేతృత్వంలోని విద్యా కమిషన్ అన్ని దశలలో విద్యార్థులను ఏదో ఒక విధమైన సామాజిక సేవతో ముడిపెట్టాలని సిఫారసు చేసింది. భారత ప్రభుత్వం విద్యపై జాతీయ విధానం ప్రకటనలో పని అనుభవం జాతీయ సేవ విద్యలో అంతర్భాగంగా ఉండాలని నిర్దేశించింది. మే, 1969 సంవత్సరంలో విద్యా మంత్రిత్వశాఖ, విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థల విద్యార్థుల ప్రతినిధుల సమావేశం కూడా ఏకగ్రీవంగా జాతీయ సేవ జాతీయ సమైక్యతకు శక్తివంతమైన సాధనం కాగలదని ప్రకటించింది. దేశ పురోభివృద్ధికి, అభ్యున్నతికి విద్యార్థి సమాజం చేస్తున్న కృషికి చిహ్నంగా ఉంటుందని జాతీయ సేవా పథకం తీసుకరావడం జరిగింది.

కానీ గత నాలుగు సంవత్సరాలుగా జాతీయ సేవ పథకం కార్యక్రమాలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ మధ్య కాలంలో సేవ తక్కువ ప్రచారం ఎక్కువగా ఉంటున్నది. మానవ సంబంధాలు ఏమాత్రం లేని వారిని ఏరికోరి ప్రోగ్రాం ఆఫీసర్లుగా నియమిస్తున్నారు. ప్రతి విశ్వవిద్యాలయం పరిధిలో కనీసం లక్ష మంది విద్యార్థులు ఉంటున్నారు, మారుమూల ఉన్న ప్రయివేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో సైతం కనీసం రెండువేల మంది విద్యార్థులు ఉన్నప్పుడు సంవత్సరానికి నాలుగు రోజులు, రోజుకు నాలుగు పనిగంటలు అంటే సుమారు పదహారు వేల పనిగంటల సమయంతో ఎన్నో పనులు చేయవచ్చు. ఎన్నో శాశ్విత పథకాలకు రూపకల్పన చేయవచ్చు. గతంలో జాతీయ సేవ పథకానికి ఎంతో గుర్తింపు ఉండేది. గ్రామాలను దత్తత తీసుకునే వారు, గ్రామాభ్యుదయం, ప్రజల జీవన సరళి, వైవిధ్యత, జాతీయ సమైక్యత భావన విద్యార్థులలో ఉండేది. విశ్వవిద్యాలయాలలో యూత్ అండ్ కల్చరల్ ఫెస్టివల్స్ జరిగేవి. దేశంలో వివిధ ప్రాంతాల సంస్కృతి, ఆహార అలవాట్లు, ఆచారాలు, కట్టుబాట్లు తెలిసేవి. సమాజం అవసరాలు, సమస్యలను గుర్తించడం వాటి పరిష్కారాలు యోచించడం జరిగేది. తమలో తాము సామాజిక, పౌర బాధ్యతల భావనను పెంపొందించుకోవడం. వ్యక్తిగత, కమ్యూనిటీ సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాలను కనుగొనడంలో వారి జ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ఎంతో ఉపయోగకరంగా ఉండేది. కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని సమీకరించడంలో నైపుణ్యాలను పొందడం, నాయకత్వ లక్షణాలను, ప్రజాస్వామిక విలువలను పెంచుకోవడం, అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం, జాతీయ సమైక్యత, సామాజిక సామరస్యాన్ని అభ్యసించడం ప్రధాన లక్ష్యాలుగా పనిజరిగేది. ఇప్పుడవి మచ్చుకు కూడా కనిపించకపోవడం ఆందోళనకరం. విద్యార్థి దశలోనే అలాంటి ఉన్నత భావాలు పాదుకొల్పినప్పుడే ఉత్తమ పౌర సమాజాన్ని ఆశించవచ్చు. సేవా దృక్పథం లేని సమాజం వృథా!

- డాక్టర్ ముచ్చుకోట సురేష్‌బాబు

మాకూ "వెలుగులు" ప్రసాదించండి



కె. యాద నాయక్

ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు, ఆయా దేశాలలోని రాష్ట్రాలు అభివృద్ధిపథంలో ముందు వరుసలో ఉండాలంటే ప్రజలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలి. ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమించేది వైద్య ఆరోగ్య రంగ ఉద్యోగులు. వైద్య ఆరోగ్య రంగం అనేది ఒక "సేవారంగం." ఈ రంగాన్ని మిగతా అన్ని ప్రభుత్వ శాఖల మాదిరిగా చూడకూడదు. ఈ శాఖ మీద పూర్తిగా ప్రభుత్వానికి అజమాయిషి ఉంటేనే ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందుబాటులో ఉంటుంది. ప్రజలందరికీ పూర్తి స్థాయిలో వైద్య ఆరోగ్య చికిత్సలు సంతృప్తికరంగా అందాలంటే ఈ రంగంలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు మొదలుకొని ఇతర అన్ని కేడర్ల పారామెడికల్ ఉద్యోగులు, నాలుగో తరగతి సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, డాక్టర్స్ ఇతర స్పెషలిస్టులు, అన్ని స్థాయిల్లో పనిచేస్తున్న అధికారులు, వైద్య ఆరోగ్య శాఖలోని మొత్తం ఉద్యోగులకు సంబంధించి అన్ని విధాల బాగోగులు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలి.

ఇంతటి కీలకమైన వైద్య, ఆరోగ్యశాఖ ఉద్యోగులు గత రెండు దశాబ్దాలుగా నిరాదరణకు గురి అవ్వడం అత్యంత బాధాకరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచీకరణలో భాగంగా వైద్య, ఆరోగ్యరంగంలో 2000 సంవత్సరం నుండి ప్రయివేటీకరణ విధానాలు అమలు చేసి, ఈ రంగాన్ని ప్రయోగశాలగా మార్చి, రెగ్యులర్ ఉద్యోగుల స్థానంలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, థర్డ్ పార్టీ, హైయిర్డ్, డైలీ వైజెస్ తదితర పేర్లతో సిబ్బందిని నియమించి, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, రెగ్యులరైజేషన్ ఇతర చట్టబద్ధ సౌకర్యాలు ఏవీ అమలు చేయకుండ, గత 23ఏండ్లుగా వెట్టిచాకిరీ చేయిస్తున్నారు. ఈ వెట్టి చాకిరీ విధానం రద్దు చేయాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందర్నీ యధావిధిగా పర్మినెంట్ చేయాలని యూనియన్ల ఆధ్వర్యంలో ఉద్యోగులు పోరాటాలు చేస్తూనే ఉన్నారు.

2000 సంవత్సరంలో పట్టణ ప్రాంతాలలోని మురికివాడలలో నివసిస్తున్న పేదలకు వైద్య ఆరోగ్య సేవలు అందించడానికి నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో అర్బన్ హెల్త్‌సెంటర్లను ఏర్పాటు చేసి, ఇందులో కాంట్రాక్టు పద్ధతిలో డాక్టర్లు, ఏఎన్ఎంలు, కమ్యూనిటీ ఆర్గనైజర్, పబ్లిక్ హెల్త్ మేనేజర్, మెడికల్ ఆఫీసర్, అసిస్టెంట్, స్వీపర్, వాచ్ మెన్ తదితరులను నియమించారు. 22ఏండ్ల సర్వీసు పూర్తి అయినా వీరిలో ఏ ఒక్కరూ పర్మినెంట్ కాకపోవడం అత్యంత దుర్మార్గం. వీరి సర్వీసులు సంతృప్తికరంగా అందుతున్నాయని భావించిన ప్రభుత్వం గ్రామీణ మారుమూల ఏజెన్సీ గూడాలు, పల్లెలు, గ్రామాలల్లో కూడా వైద్య ఆరోగ్యసేవలు మెరుగుపరచాలని 2005లో నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల్లో రెండవ ఏఎన్ఎంలను నియమించింది.

2002లో రాష్ట్ర ప్రభుత్వం ఖాళీ సాక్షండ్ రెగ్యులర్ పోస్టులలో రెగ్యులర్ ప్రాతిపదికన సిబ్బందిని నియమించ తకుండా కాంట్రాక్టు పద్ధతిలో డీఎస్సీ ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ మెరిట్ ప్రాతిపదికన 100శాతం గ్రాస్ శాలరీ ఇచ్చి ఉద్యోగులను భర్తీ చేసింది. ఇందులో పని చేస్తున్న ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు ఇతర కాంట్రాక్టు ఉద్యోగులను యధావిధిగా రెగ్యులర్ చేసిన ప్రభుత్వం మీద ఏ మాత్రం భారం పడదు, అయినా ప్రభుత్వం రెగ్యులర్ చేయకుండా కాలయాపన చేస్తున్నది.

వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులలో మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ మేల్, మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ ఫిమేల్, రెండవ ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్స్, ఫార్మసిస్టులు, యూరోపియన్ ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, డ్రైవర్స్, సపోర్టింగ్ స్టాఫ్, స్వీపర్స్, సెక్యూరిటీ, సానిటేషన్, పేషెంట్ కేర్ సిబ్బంది, వాచ్ మెన్స్, 102, 104, 108, ఆరోగ్యశ్రీ, ఆయుష్, నేషనల్ హెల్త్ మిషన్‌లోని ఇతర అన్ని విభాగాలలోని అన్ని క్యాడర్ల సిబ్బంది, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, తెలంగాణ వైద్య విధాన పరిషత్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ తదితర డైరెక్టరేట్‌లలోని అన్ని క్యాడర్ల సిబ్బంది అందరూ కూడా గత 23ఏండ్లుగా వైద్య ఆరోగ్యశాఖలో సేవలు అందిస్తున్నారు. ఎప్పటికప్పుడు వస్తున్న కొత్త కొత్త రోగాలను అరికట్టడం కోసం పనిచేస్తున్నారు.

ప్రధానంగా 2019 నుండి కోవిడ్‌తో సహవాసం చేస్తూ తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి కరోనా రోగులకు సేవలు అందించారు. ఒక రకంగా చెప్పాలంటే అయిన వారు ఎవరు కూడ దగ్గరికి రాని పరిస్థితుల్లో తమ



ప్రాణాలకు ప్రమాదం అని తెలిసి కూడా, కరోనా రోగులను అక్కున చేర్చుకుని అన్ని రకాల వైద్య ఆరోగ్య చికిత్సలు అందించి వారి ప్రాణాలను కాపాడారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఆరోగ్య పథకాలను

తెలంగాణ ప్రభుత్వం నేటి నుండి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో 18ఏండ్లు, ఆ పైన ఉన్న వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు, కంటి ఆపరేషన్లు ఇతర సౌకర్యాలు కల్పించి, వారి జీవితాల్లో వెలుగులు ప్రసాదించడం అభినందనీయం. కానీ అదే సందర్భంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గత రెండు దశాబ్దాలుగా పనిచేస్తూ రెగ్యులరైజేషన్ కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరూ తమను రెగ్యులర్ చేసి తమ జీవితాల్లో కూడా "వెలుగులు" ప్రసాదించాలని కోరుకుంటున్నారని ప్రభుత్వం గుర్తించాలి.

సమర్థవంతంగా ప్రజలకు అందించి, ప్రజల్లో ప్రభుత్వాలకు పేరు తీసుకువస్తున్నారు. ప్రభుత్వం ఏక కాలంలో 36 రకాల పనులు అప్పగించినా సమర్థవంతంగా పూర్తి చేసి, సిబ్బంది తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలు పెట్టిన కేసీఆర్ మానస పుత్రిక, కేసీఆర్ కిట్ పథకాన్ని 100శాతం ప్రజలకు అందిస్తున్నారు. అదేవిధంగా 2018లో కంటి వెలుగు మొదటి విడతను పూర్తిస్థాయిలో ప్రజలకు అందించి విజయవంతం చేశారు.

తెలంగాణ ప్రభుత్వం నేటి నుండి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో 18ఏండ్లు, ఆ పైన ఉన్న వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు, కంటి ఆపరేషన్లు ఇతర సౌకర్యాలు కల్పించి, వారి జీవితాల్లో వెలుగులు ప్రసాదించడం అభినందనీయం. కానీ అదే సందర్భంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గత రెండు దశాబ్దాలుగా పనిచేస్తూ రెగ్యులరైజేషన్ కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరూ తమను రెగ్యులర్ చేసి తమ జీవితాల్లో కూడా "వెలుగులు" ప్రసాదించాలని కోరుకుంటున్నారని ప్రభుత్వం గుర్తించాలి.

సెల్ :9441011195

యుపీఎస్ఆర్టీసీ మహిళా డ్రైవర్ల కోసం ఖాళీ పోస్టులను ప్రకటించినప్పుడు నేను దరఖాస్తు చేసాను. మేలో శిక్షణ పాసయ్యాను. సెప్టెంబర్‌లో పోస్టింగ్ పొందాను. ప్రస్తుతం మా జీతం తక్కువగా ఉంది. అయితే ఆరు నెలల తర్వాత పోస్టును క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చారు.

త్వరగా అలసిపోతున్నారా..?



ఇంటి పనీ.. ఆఫీసు పనీ.. వేళలకు మించి చేసుకుంటూ వెళితే శరీరం తట్టుకోవడం చాలా కష్టం. ఊరికే జబ్బు పడటం.. త్వరగా అలసిపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. దీన్నే 'బర్న్ అవుట్'గా చెబుతున్నారు నిపుణులు. మీలోనూ ఆ లక్షణాలు కనిపిస్తున్నాయా?

- ఆఫీసుకొచ్చాక ఎన్నిసార్లు కుర్చీలోంచి లేచారు? 'పని చేయడం లేదనో, ఎప్పుడూ తిరుగుతూనే ఉంటుందనో' అనుకుంటారని భయం. అలాగని ఏకధాటిగా కూర్చొని కంప్యూటర్ వంక చూడటమూ మెదడును అలసిపోయేలా చేస్తుందని మీకు తెలుసా? గంటకో సారైనా కుర్చీలోంచి లేవండి. పక్కకు వెళ్లి మానసికంగా, శారీరకంగా ఎలా అనిపిస్తోందో అంచనా వేసుకోండి. నెగెటివ్ ఆలోచనలు మొదలవుతున్నాయి అనిపిస్తే.. మీ పని విధానంలో మార్పులు చేసుకోవాలని అర్థం.
- ఏ సందర్భంలోనైనా ఒకరు తోడున్నారన్న ఆలోచన ఎంత బాగుంటుంది. పని ప్రదేశంలో తప్పనిసరి కాబట్టి, అందరితోనూ బాగానే మాట్లాడతాం. నిజమైన స్నేహితులున్నారా? ఆఫీసులో బాగా నచ్చినవారితో స్నేహం చేయండి. కలిసి తినడం.. సరదాగా కబుర్లు చెప్పుకోవడం, మీ ఒత్తిడిని పంచుకోవడం.. అవతలి వారి ఇబ్బందులను వినడం లాంటివి చేయండి. 'బర్న్ అవుట్' పరిస్థితి దరిదాపుల్లోకీ రాదట. అయితే.. ఆఫీసు రహస్యాలు, బృందానికి సంబంధించిన ఆలోచనలను మాత్రం పంచుకోవద్దు.
- ఒత్తిడి, ఆందోళన పెరుగుతున్న కొద్దీ మందులను ఆశ్రయించేవారే ఎక్కువ. రోజూ కనీసం 20 నిమిషాలు నడిస్తే.. ఆ పరిస్థితి రాదంటున్నారు నిపుణులు. చిన్న చిన్న వర్కవుట్లకు మరో 15 నిమిషాలు కేటాయిస్తే చాలు. వ్యాయామం ఎగ్గొట్టడానికి ఇంట్లో పనిని సాకుగా మాత్రం చెప్పొద్దు. రోజూ కాసేపు పాటలు వినడం, కథలు చదవడం వంటివీ జోడించుకుంటే శరీరం, మనసు రెండూ దృఢంగా మారతాయి.
- త్వరగా లేవడంపై ఉన్న శ్రద్ధ త్వరగా పడుకోవడంపై ఉండదు మన ఆడవాళ్లకి. తిండి విషయంలోనూ అంతే.. అందరికీ దగ్గరుండి అన్నీ సమకూర్చుతాం కానీ.. మన సంగతి పక్కన పెట్టేస్తాం. ఇదీ ఒత్తిడి, అలసటకి కారణమేనంటున్నారు నిపుణులు. కాబట్టి ఆరోగ్యకరమైన ఆహారం, వేళలకు తినడం అనే సూత్రాన్ని తప్పక పాటించండి. తగ్గాలి.. నాజూగ్గా కనిపించాలి అని బలవంతంగా చేసే డైట్‌లూ ఈ సమస్యను పెంచుతాయి. మనస్ఫూర్తిగా కొనసాగించాలనిపిస్తే సరే.. లేదా.. డైట్ మార్గం మార్చండి. వీటివల్ల 'బర్న్ అవుట్' దరిచేరదు.

ఇట్ల చేద్దాం



చెంచా చొప్పున పాలపొడి, శనగపిండి, నారింజ రసాన్ని కలిపిన మిశ్రమాన్ని ముఖం, మెడకు రాసి పావుగంట ఆరనివ్వాలి. చల్లని నీటితో ముఖాన్ని శుభ్రం చేస్తే చాలు. ఎండవల్ల కమిలిన చర్మం పూర్వపు స్థితికి వస్తుంది. రెండు చెంచాల పెరుగు, చెంచా పాలపొడి, అరచెంచా నిమ్మరసం కలిపిన మిశ్రమాన్ని ముఖానికి రాసి 20 నిమిషాలు ఆరనిచ్చి కడగాలి. పిగ్మెంటేషన్ మచ్చలు దూరమై చర్మం తాజాగా మారుతుంది.

లింగ వివక్షను విచ్ఛిన్నం చేస్తూ...

అవకాశాలు కల్పిస్తే మహిళలు ఎక్కడైనా, ఏ రంగంలోనైనా రాణించగలరు. దీనికి మరో ఉదాహరణగా నిలిచారు ప్రియాంక శర్మ... ఇప్పుడు ఆమె తన రాష్ట్రంలో ప్రభుత్వ బస్సును నడిపిన మొట్టమొదటి మహిళా డ్రైవర్‌గా చరిత్ర సృష్టించింది. దేశంలో మహిళా అభివృద్ధికి అడుగడుగునా అడ్డంకులే. ఇక ఉత్తర భారతదేశంలోని మహిళల పరిస్థితి మరింత ఘోరం. అలాంటి చోట ఆమె మహిళా డ్రైవర్‌గా పని చేస్తూ తనలాంటి ఎందరికో ఆదర్శంగా నిలిచిన ఆమె పరిచయం...



ఉత్తరప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (యుపీఎస్ఆర్టీసీ) ఇటీవలే 26 మంది మహిళా డ్రైవర్లను ప్రభుత్వం నడుపుతున్న బస్సులకు నియమించింది. ప్రియాంక శర్మతో పాటు ఇతర మహిళలు లింగ వివక్షను విచ్ఛిన్నం చేసే అవకాశాన్ని పొందారు. దీంతో రాష్ట్ర చరిత్రలో ప్రభుత్వ నడుపుతున్న బస్సును నడిపిన తొలి మహిళగా ప్రియాంక నిలిచారు.

భర్త చనిపోవడంతో...



ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రియాంక 2002లో షోరూమ్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస రాజీవ్ సింగ్‌ను వివాహం చేసుకుంది. అయితే అతను మద్యానికి బానిసై కుటుంబాన్ని అస్సలు పట్టించుకునేవాడు కాదు. ఇద్దరు పిల్లలు పుట్టినా అతనిలో మార్పు లేదు. తాగి తాగి కిడ్నీ వ్యాధికి గురయ్యాడు. చివరకు 2016లో చనిపోయాడు. తినడానికి కూడా తిండిలేని ప్రియాంక తన ఇద్దరు కొడుకులతో బిక్షాటన చేయాల్సి వచ్చింది. పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వాలనే లక్ష్యంతో ఆమె ఉపాధి కోసం దేశంలోని ఎన్నో ప్రాంతాలకు వలస వెళ్ళింది.

ఆదాయం సరిపోయేదికాదు

జీవనోపాధి కోసం ఢిల్లీ, ముంబై, కోల్‌కతా వంటి ప్రదేశాలలో నివసించింది. మొదట ఢిల్లీ వెళ్ళిన ఆమె ఓ ఫ్యాక్టరీలో హెల్పర్‌గా పని చేసింది. కొన్ని రోజులు టీ స్టాల్ కూడా నడిపింది. అయితే వచ్చిన ఆదాయం తన కుటుంబానికి ఏ మాత్రం సరిపోయేది కాదు. దాంతో డ్రైవింగ్ నేర్చుకోవాలని నిర్ణయించుకుంది. తెలిసిన వారి వద్ద శిక్షణ తీసుకుని ఓ ట్రక్కు నడపడం మొదలుపెట్టింది. "డ్రైవింగ్ నేర్చుకున్న తర్వాత నేను పిల్లలను తీసుకుని ముంబయి వెళ్ళాను. డ్రైవింగ్ కోర్సును పూర్తి చేసి అవసరమైన లైసెన్స్‌ను కూడా పొందాను. ట్రక్కు డ్రైవర్‌గా బీహార్, బెంగాల్, మహారాష్ట్ర, అస్సాం వరకు కూడా ప్రయాణం చేశాను" అంటున్నారు ఆమె. చివరకు యుపీ ప్రభుత్వం పబ్లిక్ ట్రాన్స్‌పోర్టులో మహిళా డ్రైవర్ల కోసం నోటిఫికేషన్ వేయడంతో ఆమె కూడా దరఖాస్తు చేసుకుంది.

వేధింపులు ఎక్కువ

సాధారణంగా ఈ రంగంలో పని చేసే మహిళలపై వేధింపులు, సమస్యలు ఎక్కువగా ఉంటాయి. వాటికి భయపడి చాలా మంది మహిళలు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలను నడిపేందుకు ఇష్టపడరు. అయితే కుటుంబం గడవడానికి ప్రియాంక ధైర్యంగా ఈ వృత్తిలతోకి ప్రవేశించింది. మహిళలను డ్రైవర్లుగా నియమించాలని యుపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో దరఖాస్తు చేసుకుంది.

జీతం తక్కువ...

"యుపీఎస్ఆర్టీసీ మహిళా డ్రైవర్ల కోసం ఖాళీ పోస్టులను ప్రకటించినప్పుడు నేను దరఖాస్తు చేసాను. మేలో శిక్షణ పాసయ్యాను. సెప్టెంబర్‌లో పోస్టింగ్ పొందాను. ప్రస్తుతం మా జీతం తక్కువగా ఉంది. అయితే ఆరు నెలల తర్వాత పోస్టును క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చారు. శాఖ అధికారుల నుండి మాకు భవిష్యత్‌లో మంచి మద్దతు లభిస్తోంది" అని ప్రియాంక అన్నారు.

పర్మినెంట్ చేయాలని



ప్రస్తుతం ప్రియాంక ఆ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన 26 మంది మహిళా డ్రైవర్లలో ఒకరు. ఆమె కౌశాంబి బస్ డిపో నుండి డెహ్రాడూన్, రిషికేశ్, మీరట్, లక్నో, మొరాదాబాద్, బరేలీలకు సుదూర బస్సును నడుపుతోంది. 50 మంది ప్రయాణికులను కౌశాంబి నుండి మీరట్‌కు నడపడం ఆమె మొదటి కర్తవ్యం. ప్రస్తుతం ఆమె కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగం చేస్తుంది. భవిష్యత్‌లో ప్రభుత్వ రంగంలో శాశ్వత ఉద్యోగం పొందాలని ఆమె ఆశిస్తోంది. అది తనకు, తన కుటుంబాన్ని చూసుకోవడానికి ఎంతో అండగా ఉంటుందని ఆమె భావిస్తుంది. ప్రియాంక వంటి మహిళలు జీవిత పాఠాలను అందిస్తారు. ఇతర మహిళలకు స్ఫూర్తినిచ్చే చోదక శక్తిగా నిలుస్తారు.

కొన్ని జాగ్రత్తలు పాటిస్తే చాలు



సాధారణంగా నెలసరి సమయంలో ఎక్కువమంది సతమతమయ్యేది అధిక రక్తస్రావం, కడుపునొప్పి సమస్యలతోనే. ఇలాంటప్పుడు సరైన పోషకాహారం తీసుకుంటూ వ్యక్తిగతంగా కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ఎప్పటిలా తాజాగా, హుషారుగా ఉండచ్చు.

- నెలసరి సమయంలో జరిగే అధిక రక్తస్రావం వల్ల శరీరం ఎక్కువ మొత్తంలో రక్తాన్ని కోల్పోతుంది. అందుకే చాలామంది అమ్మాయిలు నీరసించిపోతారు. ఈ సమస్యను అరికట్టడానికి తాజా పండ్లరసాలు, తక్షణ శక్తినిచ్చే ఆహార పదార్థాల మీద దృష్టి పెట్టాలి. ఫలితంగా శరీరం నీరసించిపోకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే నెలసరి సమయంలో నీళ్ల ఎక్కువగా తాగాలి. పెరుగు, ఒమేగా-3 అధికంగా ఉండే నట్స్, తాజా కూరగాయలు, తాజా పండ్లను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల ఒత్తిడి తగ్గి నెలసరితో వచ్చే చికాకులు ఉండవు.
- నెలసరి శుభ్రత విషయంలో రాజీ పడితే దీర్ఘకాలంలో అలర్జీలు మొదలుకుని క్యాన్సర్ వరకూ ఎన్నో రకాల అనారోగ్య ముప్పుల్ని ఎదుర్కోవలసి వస్తుంది. కొంతమంది తిరిగి వాడుకునే ప్యాడ్‌లు, టాంపూన్లను వాడుతుంటారు. అయితే వాటిని వాడిన ప్రతిసారి బాగా శుభ్రం చేయాలి. అలా చేసినప్పుడు మాత్రమే అందులో ఉండే హానికారక సూక్ష్మక్రిములు తొలగిపోతాయి. లేదంటే గర్భాశయానికి ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం ఉంది.
- అపరిశుభ్రంగా ఉన్న న్యాప్కిన్లు, వస్త్రాలను వాడటం వల్ల గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ముప్పు ఎక్కువ. పీరియడ్స్‌లో రక్తస్రావం తక్కువగా ఉన్నా సరే.. ప్రతి 4 నుంచి 6 గంటల వ్యవధికోసారి న్యాప్‌కిన్ తప్పనిసరిగా మార్చుకోవాలి.
- పరిశుభ్రంగా ఉండటానికి న్యాప్‌కిన్స్ తరచూ మార్చుకోవడం ఎంత అవసరమో వాటిని సరైన పద్ధతిలో డిస్పోజ్ చేయడం కూడా అంతే ముఖ్యం. బయోడిగ్రేడబుల్ రకాల్ని ఎంచుకోవాలి. వీటిలో ప్రస్తుతం ప్యాడ్లు, టాంపూన్లు, పీరియడ్ ప్యాంటీలు వంటివి చాలానే దొరుకుతున్నాయి. నచ్చిన రకాలను ఎంచుకోవచ్చు. ఇవి భూమిపై వ్యర్థాలను మిగల్చకుండా పర్యావరణ హితంగా ఉంటాయి.
- నెలసరి సమయంలో జరిగే రక్తస్రావాన్ని సరిగ్గా శుభ్రం చేసుకోకపోతే దానివల్ల మూత్రనాళ సంబంధిత ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఒక న్యాప్‌కిన్ ఎక్కువ సమయం పెట్టుకోవడం వల్ల తొడల మధ్య లేదా ఆ ప్రాంతంలో ర్యాషెస్ వచ్చే అవకాశం ఉంటుంది. వీటినే 'ప్యాడ్ ర్యాషెస్' అంటారు. వీటివల్ల అలర్జీ, దురద వంటి సమస్యలు ఎదురవుతాయి. వీటికి చెక్ పెట్టాలంటే తరచూ ప్యాడ్ మార్చుకుంటూ ఆ ప్రాంతమంతా పొడిగా, శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. అవసరమైతే వైద్యులను సంప్రదించాలి.
- అలాగే ఈ సమయంలో జననాంగాన్ని శుభ్రం చేసుకోవడానికి చాలామంది సబ్బుని ఉపయోగిస్తూ ఉంటారు. కానీ ఇటువంటి సందర్భాల్లో ఆ అవయవాలు వాటంతటవే శుభ్రపడేలా మన శరీర వ్యవస్థ ఆరోగ్యకర బ్యాక్టీరియాలను విడుదల చేస్తుంది. సబ్బు ఉపయోగించడం వల్ల ఈ బ్యాక్టీరియా నశించిపోతుంది. ఫలితంగా హానికారక బ్యాక్టీరియా ఉత్పత్తయ్యే అవకాశం కూడా ఉంటుంది. అందుకే గోరువెచ్చని నీటితో పై నుంచి కింది దిశగా ఆ ప్రాంతాన్ని శుభ్రం చేసుకుంటే సరిపోతుంది.

ప్రభుత్వ తీరు మారకపోతే సమ్మెను ఉధృతం చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

రంగాల కార్మిక సంఘాలు విస్తృత సమ్మెలు చేపట్టడం, ఇప్పటికే కష్టాల్లో ఉన్న బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను మరింత దెబ్బతీస్తోందని ఒక నివేదిక పేర్కొంది. పోస్టల్, రైల్వే సిబ్బంది సమ్మెతో రవాణా, నిల్వలు నవంబరులో క్షీణించాయని తెలిపింది. సమ్మెలు వృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయని పేర్కొంది.

లష్కరే తోయిబా తీవ్రవాది మక్కిని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టిన ఐక్యరాజ్య సమితి

న్యూఢిల్లీ : నిధులను సమీకరించే, తీవ్రవాద కార్యకలాపాలకు ప్రణాళికలు రూపొందించే లష్కరే తోయిబా తీవ్రవాది అబ్దుల్ రహమాన్ మక్కిని భద్రతా మండలిలోని ఐఎస్ఐఎల్, అల్‌ఖైదా ఆంక్షల కమిటీ బ్లాక్ లిస్ట్‌లో పెట్టింది. గతేడాది జూన్, నవంబరు మధ్యలో లష్కరే, జైషే మహ్మద్ నేతలు ఐదుగురిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని భారత్, అమెరికా నుండి ప్రతిపాదనలు రాగా చైనా అడ్డగించింది. ఆ ఐదుగురిలో ఒకరే ఈ మక్కి. కాగా చైనా వైఖరిలో ఇప్పుడు మార్పు ఎందుకు వచ్చిందనే అంశంపై అధికారులు వ్యాఖ్యానించలేదు.

భారత్‌లోనూ బ్రెజిల్ పరిణామాలు

(మొదటిపేజీ తరువాయి)

భారతదేశంలోనూ ఇదే తరహా పరిణామాలు జరుగుతున్నాయని హెచ్చరించారు. బ్రెజిల్‌లో పర్యావరణ ప్రమాదాన్ని పట్టించుకోకుండా అమెజాన్ అడవుల్లో సోయాబీన్ కమతాలను భూస్వాములు, కార్పొరేట్లకు కట్టబెట్టారనీ, దానికి తోడు ఆ అడవుల్లోని ఖనిజ సంపదకోసం మైనింగ్ ముఠాలు సిద్ధమయ్యాయనీ, దానికి అవససరమైన అనుమతులను బోల్సనారో ఇచ్చారని గుర్తుచేశారు. చర్చి పేరుతో ప్రజల్లో విభజన తెచ్చే ప్రయత్నం బోల్సనారో చేశారని చెప్పారు. ఇప్పుడు లూలాకు వ్యతిరేకంగా జరిగిన దాడులకు ఆర్థిక సహకారం అందించింది వారేననే ప్రాథమిక నిర్ధారణ ఉన్నదనీ చెప్పారు. భారతదేశం-బ్రెజిల్ ఘటనలు, అమలవుతున్న విధానాలకు భావసారూప్యత ఉన్నదని చెప్పారు. భారతదేశంలోనూ అడవులను అదానీ, అంబానీలకు కట్టబెట్టారనీ, మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారనీ, రిటైర్డ్ సైనికాధికారులను ప్రభుత్వంలో నియమించుకుంటున్నారనీ, అగ్నిపథ్ పేరుతో సైన్యాన్ని తమ కనుసన్నల్లో ఉంచుకొనే ప్రయత్నాలు చేస్తున్నారని విశ్లేషించారు. బ్రెజిల్‌లో గతంలో లూలా నేతృత్వంలోని ప్రభుత్వం అనేక సమస్యలు పరిష్కరించి, ప్రజలకు మెరుగైన జీవన విధానాన్ని అందించిందని చెప్పారు. బోల్సనారో దేశాధ్యక్షుడు అయ్యాక ఆ విధానాలను కాదని, పూర్తిగా అమెరికా కనుసన్నల్లో పనిచేశారన్నారు. కోవిడ్ టైంలో అమెరికా తర్వాత ఎక్కువ మంది మరణించింది బ్రెజిల్‌లోనేనని తెలిపారు. వైద్యరంగంలో బోల్సనారో ఎలా విఫలమయ్యారో ఇదే నిదర్శనమన్నారు. ప్రపంచ ఆర్థిక మాంద్యం బ్రెజిల్‌ను వెనక్కి నెట్టిందనీ, బోల్సనారోను కాదని అక్కడ ప్రజలు తిరిగి లూలాకు పట్టం కట్టారని వివరించారు. బోల్సనారోకు ట్రంప్‌కు భావసారూప్యం ఉందనీ, ఇద్దరూ ఉదారవాద ఆర్థిక విధానాలతో తిరోగమన, నియంతృత్వ భావాలు కలిగిన వారేనని చెప్పారు. ఇప్పుడు ప్రధాని మోడీ కూడా వీరి సరసన చేరారని అన్నారు. బ్రెజిల్‌లో దాడులకు ఆర్థిక వనరులు సమకూర్చిన వారినీ వదిలిపెట్టబోమని లూలా హెచ్చరించారని చెప్పారు. బ్రెజిల్ ఎన్నికల్లో సైన్యం జోక్యం చేసుకోవాలని బోల్సనారో మద్దతుదారులు అక్టోబర్ నుంచి అక్కడి కంటోన్మెంట్ ఏరియాల్లో ధర్నాలు చేస్తూ రెచ్చగొట్టే ప్రయత్నాలు చేశారని వివరించారు. కార్యక్రమానికి సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయకుమార్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

హైదరాబాద్‌లో వన్డే ధమాకా

(మొదటిపేజీ తరువాయి)

జరుగనున్న ఏడో వన్డే పోరు కానుంది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భారత్, న్యూజిలాండ్ వన్డే మ్యాచ్‌కు ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి హెచ్‌సీఏ అధికారులు పటిష్ఠ ఏర్పాట్లు చేశారు. సుమారు 2500 మంది పోలీసులతో వన్డే మ్యాచ్‌కు భద్రత ఏర్పాటు చేశారు. వన్డే మ్యాచ్‌కు అందుబాటులో ఉన్న సుమారు 40 వేల టికెట్లు హాట్‌కేకుల్లా అమ్ముడుకావటంతో నేడు వన్డే పోరుకు స్టేడియం పూర్తిగా నిండనుంది.

రూ.12లక్షల కోట్లు అదృశ్యం!

(మొదటిపేజీ తరువాయి)

కోరుతాయి. దీనిని వాయిదాల్లో కట్టొచ్చు. రుణ పునర్వ్యవస్థీకరణ అనే అవకాశమూ ఇస్తుంది. అంటే మరికొంత రుణం ఇచ్చి...ఆ ఖాతాదారుడి వెసులుబాటు కల్పిస్తుంది. ఇలాంటి ఎన్నో మినహాయింపులు, అవకాశం ఇచ్చినా మనదేశంలో బడా కార్పొరేట్లు ఎగ్గొట్టిన బ్యాంకు రుణాలు రూ.12లక్షల కోట్లు దాటాయి. వీటిని చడీచప్పుడు లేకుండా 'రైట్ ఆఫ్' చేశారన్నది ప్రధాన ఆరోపణ. కేంద్రంలోని పాలకుల అండదండలు లేకుండా జరగదన్నది బహిరంగ రహస్యం.

మొత్తం రుణాల్లో ఎన్‌పీఏలు 6.5శాతం

ఎన్‌పీఏలపై ఐఎంఎఫ్-2021 నివేదిక ఆసక్తికర విషయాల్ని వెల్లడించింది. మొత్తం రుణాల్లో ఎన్‌పీఏల వాటా అమెరికా, బ్రిటన్‌లో 1శాతం. కెనడాలో 0.4శాతం. దక్షిణ కొరియాలో 0.2శాతం. చైనాలో 1.7శాతం. భారత్ విషయానికొస్తే 6.5శాతంగా ఉంది. ఇది చాలా అసహజం, ప్రమాదకరమని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఏ దేశంలోనూ ఇంతపెద్ద మొత్తంలో ఎన్‌పీఏలు ఏర్పడటం లేదని చెబుతున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల మొత్తం రుణాల్లో ఎన్‌పీఏలు 9.4శాతానికి (డిసెంబర్ 29, 2022నాటికి) చేరుకుంది. యుపీఏ హయాంలో ఏటా రూ.50వేల కోట్లు లాభాలు చూసిన ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఇప్పుడు ఏటా రూ.2లక్షల కోట్ల నష్టాల్ని చవిచూడాల్సి వస్తోంది. వేల కోట్లు, లక్షల కోట్లు ఎన్‌పీఏలుగా మారటంపై బ్యాంకు ఉద్యోగ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇంతపెద్ద మొత్తం ఎక్కడి పోతుందన్నది ప్రజలకు తెలియటం లేదని, 'రైట్ ఆఫ్' ప్రక్రియ అత్యంత రహస్యంగా ముగుస్తోందని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి.

ఇన్ఫెక్షన్ వల్లే బాలింతల మృతి

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో దారుణాలపై ఉన్నతస్థాయి కమిటీ వేయాలి : టీడీపీ అధ్యక్షులు కాసాని

నవతెలంగాణ -హైదరాబాద్

శస్త్ర చికిత్సకు ఉపయోగించే కిట్లకు స్టెఫలో కొకస్ బ్యాక్టీరియా వ్యాపించడం వల్లే ఇటీవల మలక్‌పేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇద్దరు బాలింతల మృతి చెందినట్టు విచారణ కమిటీ ప్రాథమిక నివేదికలో నిగ్గు తేలడం బీఆర్ఎస్ ప్రభుత్వ అధ్వాన్న పనితీరుకు నిదర్శనమని టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ విమర్శించారు. అదే రోజు మరో 18 మందికి డెలివరీ అయ్యాక ఇన్ఫెక్షన్ సోకడంతో వారిని మెరుగైన చికిత్స కోసం వైద్యులు నిమ్స్‌కు తరలించారనీ, ఇందులో ఇద్దరు మహిళల కిడ్నీలకు ఇన్ఫెక్షన్ సోకి దయాలిసిస్ జరుగుతున్నదని చెప్పారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఆసుపత్రిలో నలుగురు బాలింతలు, పేట్ల బురుజు ఆసుపత్రిలో మరో మహిళ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ సందర్భంగా ఇలాంటి ఇన్ఫెక్షన్ కారణంగా దుర్మరణం చెందినా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడకపోవడం దారుణమన్నారు. బాధిత కుటుంబాలకు రూ. 50 లక్షల పరిహారం అందజేయాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం అలసత్వాన్ని వీడి ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించేందుకు వెంటనే అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేకంగా ఆపరేషన్ థియేటర్లలో అత్యాధునిక పరికరాలను, మెరుగైన వసతులను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని కోరారు.

నేడే బీఆర్ఎస్ ఆవిర్భావ సభ

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. ఇటు సీఎంలు, అటు జాతీయస్థాయి నేతలు రానున్న దృష్ట్యా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. 5,200 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తున్నారు. మంగళవారం నుంచే ప్రధాన కూడళ్ల, ముఖ్య రహదారుల వెంట పోలీసులు మోహరించారు. సభా వేదికను పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నారు. అనుమతి ఉన్న నాయకులు మినహా ఎవరినీ సభా వేదిక మీదకు ఎక్కకుండా భద్రతా చర్యలు చేపట్టారు. సభా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మంత్రి హరీశ్‌రావుతో పాటు స్థానిక మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కె.కేశవరావు, మంత్రి మల్లారెడ్డి, లోక్‌సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వరరెడ్డి, తాతా మధు, కౌశిక్‌రెడ్డి తదితరులు తుది ఏర్పాట్లను మంగళవారం పరిశీలించారు. మరోవైపు సమీకృత కార్యాలయాల భవన సముదాయాన్ని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, సీపీ విష్ణు ఎస్ వారియర్, నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్‌సురభి, అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, మధుసూదన్ తదితరులు మంత్రులతో కలిసి ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు.

5,200 మందితో బందోబస్తు, ట్రాఫిక్ మళ్లింపు..

మంగళవారం ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని సీపీ విష్ణు ఎస్ వారియర్ ప్రకటించారు. అడిషనల్ డీజీ విజయ్‌కుమార్, ఐజీలు షానవాజ్‌ఖాసీం, చంద్రశేఖర్‌రెడ్డి, వరంగల్ పోలీసు కమిషనర్ ఏవీ రంగనాథ్, డీఐజీలు రమేష్‌నాయుడు, చౌహన్, ఖమ్మం సీపీ, మహబూబాబాద్, కొత్తగూడెం ఎస్పీలు, పది మంది అడిషనల్ ఎస్పీలు, ఏసీపీలు 39, సీఐలు, ఆర్ఐలు 139, ఎస్ఐలు 409 మంది ఇలా మొత్తం 5,200 మంది పోలీసులతో పటిష్ఠ భద్రత ఏర్పాటు చేశారు. నగరం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నారు. సూర్యాపేట నుంచి ఖమ్మం వచ్చే వాహనాలను కోదాడ మీదుగా విజయవాడ హైవేకు మళ్లిస్తున్నారు. వరంగల్ నుంచి వచ్చే వాహనాలను వరంగల్ ఎక్స్‌రోడ్ మీదుగా కోదాడ మార్గంలో తరలిస్తున్నారు. అలాగే వాహనాల పార్కింగ్ కోసం క్యూఆర్ కోడ్‌ను అందుబాటులోకి తెచ్చారు. సుమారు 400 ఎకరాలను పార్కింగ్ కోసం కేటాయించారు. ఏరియాల వారీగా నంబర్లు ఇచ్చారు. మీడియా పాస్‌ల బాధ్యతను మీడియా కన్వీనింగ్ కమిటీకి అప్పగించడంతో పాస్‌ల కోసం తంటాలు పడాల్సి వచ్చింది. అయినా పాస్‌లు సక్రమంగా అందకపోవడంతో పలువురు స్థానిక మీడియా ప్రతినిధులు సోషల్ మీడియా వేదికగా నిరసన వ్యక్తం చేశారు.

మధ్యప్రదేశ్‌లో ఆందోళన బాట పడుతున్న ప్రభుత్వ ఉద్యోగులు

- ఫిబ్రవరి 26న భారీ నిరసన ప్రదర్శన !

న్యూఢిల్లీ : మధ్యప్రదేశ్‌లో అధికార బీజేపీ తీరుపై వివిధ వర్గాలు ఆందోళనకు దిగుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ ఉద్యోగులు శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో, పదోన్నతుల్లో, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు అమలుజేస్తామని 2016లో సీఎం శివరాజ్ సింగ్ ప్రజలకు వాగ్దానం చేశారు. గత ఆరేండ్లుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్నా... వాగ్దానాన్ని నిలబెట్టుకోవటంలో ప్రభుత్వం విఫలమైందని ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఈ ఏడాది మధ్యప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు రాబోతున్న తరుణంలో ఈ అంశం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. తమకు ఇచ్చిన వాగ్దానాన్ని బీజేపీ నెరవేర్చలేదని ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 'ఏజేజేఏకేస్' ఫిబ్రవరి 26న రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చింది.

'ఏజేజేఏకేస్' ప్రధాన కార్యదర్శి సూర్యవంశి మాట్లాడుతూ, "లక్షలాది మంది ప్రజలు హాజరైన సభలో బహిరంగంగా సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ రిజర్వేషన్ల అమలుపై వాగ్దానం చేశారు. అన్ని రకాల నియామకాల్లో అమలుజేస్తామన్నారు. పాలనా విభాగం సైతం విధివిధానాలు సిద్ధం చేసింది. అయినా ఆరేండ్లుగా అమలు జేయకుండా అధికార బీజేపీ కాలయాపన చేస్తూ వస్తోంది. ఆరోగ్యం, ఆర్థికం, కోఆపరేటివ్, జిల్లా కోర్టులు, మెడికల్ కాలేజీలు..ఇలా అన్నిచోట్లా ఔట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగ ఖాళీల్ని భర్తీ చేస్తోంది. రిజర్వేషన్లు లేకుండా ఖాళీలను నింపుతున్నారు. ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను బీజేపీ సర్కార్ కాలరాస్తోంది" అని అన్నారు. తమ డిమాండ్లపై జనవరి 29లోగా ప్రభుత్వం నుండి స్పందన రాకపోతే, ఫిబ్రవరి 26న భోపాల్‌లో ఉద్యోగులు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనకు దిగుతారని మీడియాకు వెల్లడించారు.

కేటీఆర్‌కు అరుదైన గౌరవం

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ ఐటీ శాఖకు చెందిన అఫిషియల్ ట్విట్టర్ అకౌంట్ 22వ స్థానాన్ని దక్కించుకుంది. ఐటీ శాఖ మంత్రిగా ఆ రంగం పురోభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి కేటీఆర్...సోషల్ మీడియాలోనూ చాలా చురుగ్గా ఉంటారు.

రెండు కోట్ల ఉద్యోగాల జాడెక్కడ?

(మొదటిపేజీ తరువాయి)

సమాన విద్యా ఉపాధి అవకాశాల కోసం భగత్‌సింగ్ తన జీవితాన్ని బలిదానం చేశారని గుర్తుచేశారు. నేటి పాలకులు వాటిని తుంగలో తొక్కి కులమతాల పేరుతో రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. ఉద్యోగాల కల్పించకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకొని యువత పోరాట మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి శివవర్మ, యూటీఎఫ్ సీనియర్ నాయకులు లక్ష్మణ్ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారాసింగ్, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బాలపీరు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి భాస్కర్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ చంద్ర నాయక్,సేవ్య నాయక్, మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఇక ప్రతి నెలా విద్యుత్ చార్జీల పెంపు

(మొదటిపేజీ తరువాయి)

భారాలు వేసేందుకు అనుమతి ఇవ్వాలని ఈఆర్‌సీకి ప్రతిపాదిస్తున్నాయి. డిస్కంల ప్రతిపాదనపై ఈఆర్‌సీ బహిరంగ విచారణ నిర్వహించి ట్రూఅప్ భారం వేయాలా? వద్దా? అనే నిర్ణయం తీసుకుంటుంది. ఈ ట్రూప్ చార్జీలు ప్రజలపై మోపేందుకు విద్యుత్ నియంత్రణ మండలి(ఈఆర్‌సీ)ని సంప్రదించాల్సిన అవసరం కూడా లేదని పేర్కొంది. దీంతో ఇక నుంచి ప్రతి నెల వినియోగదారులకు తెలియకుండానే భారాలు పడనున్నాయి.

పిల్లలకు అమ్మమ్మ, నానమ్మల ప్రేమ ముఖ్యం : హైకోర్టు

(మొదటిపేజీ తరువాయి)

కోర్టు తిరస్కరించడంతో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మనమరాలిని వారంలో రెండు గంటల పాటు చూసేందుకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లలిత అనుమతినిచ్చారు. అల్లుడు, అత్తల మధ్య వివాదాలు పిల్లల మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపకూడదని అన్నారు. అమ్మమ్మ తన మనవరాలిని వారానికోసారి కలవడానికి అనుమతివ్వాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు.

ఇక్కడా అవే మార్గదర్శకాలను పాటించండి

న్యూఢిల్లీ : యూరప్‌లో అనుసరించే మార్గదర్శకాలను భారత్‌లో ఎందుకు పాటించటం లేదని సుప్రీంకోర్టు గూగుల్‌ను మంగళవారం ప్రశ్నించింది. ఆండ్రాయిడ్ ఫోన్‌లలో ఉచితంగా యాప్‌లను ఇన్‌స్టాల్ చేసేందుకు యూరప్‌లో పాటించే మార్గదర్శకాలను భారత్‌లోనూ పాటిస్తారా అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ జె.బి. పార్థివాలాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ప్రశ్నించింది. దీనిపై ప్రతిస్పందనను తదుపరి విచారణలో తెలపాలని గూగుల్‌ను ఆదేశించింది. ఎన్‌సీఎల్ఏటీ నిర్ణయంపై ధర్మాసనం కొన్ని అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ.. విచారణను బుధవారానికి వాయిదా వేసింది. అన్యాయమైన, పోటీకి విరుద్ధమైన పద్ధతులను అవలంభిస్తున్న గూగుల్ సంస్థపై కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) రూ. 1,338 కోట్ల జరిమానా విధించిన సంగతి తెలిసిందే. ఈ ఆదేశాలపై నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్ఏటీ) స్టే ఇచ్చేందుకు నిరాకరించడంతో గూగుల్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 2016లో ఆండ్రాయిడ్ ఫోన్‌లలో యాప్‌లను ఉచితంగా ఇన్‌స్టాల్ చేసే గూగుల్ చర్య అన్యాయమని ఈయూ కమిషన్ గుర్తించిందనీ, అనంతరం ఈ విషయంలో ఎలా ముందుకు వెళ్లాలో సూచించిందని సీసీఐ సుప్రీంకోర్టుకి తెలిపింది. అయితే భారత్‌లో మాత్రం మునుపటి మార్గదర్శకాలను కొనసాగిస్తున్నదనీ, కమిషన్ సూచించిన ఆదేశాలకు కట్టుబడేందుకు సుముఖత చూపలేదని సీసీఐ పేర్కొంది.

'కంటి వెలుగు'కు వేళాయే

రేపటి నుంచి వంద రోజులపాటు 'కంటివెలుగు'కు సన్నద్ధం

- కరీంనగర్‌జిల్లాలో 7.93లక్షల మందికి కంటి పరీక్షల లక్ష్యం
- 29 గ్రామీణ, 19 పట్టణ కేంద్రాలకు 48 బృందాలు
- ప్రతి బృందంలో ఒక వైద్యాధికారి, ఆప్టోమెట్రిషియన్
- ఏర్పాట్లన్నీ పూర్తి చేసిన వైద్య, ఆరోగ్యశాఖ
- 18ఏండ్లు నిండిన వారందరికీ పరీక్షలుచేయాలని నిర్ణయం



మాక్‌డ్రిల్‌లో భాగంగా కంటి పరీక్షలు చేయించుకుంటున్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రజల కంటి సమస్యలను గుర్తించి వారికి మెరుగైన వైద్యంతోపాటు కంటి అద్దాలు అందించేందుకు ప్రభుత్వం కంటి వెలుగు పేరుతో కార్యక్రమాన్ని రూపొందించిన విషయం తెలిసిందే. ఇప్పటికే తొలి విడతగా 2018 ఆగస్టు 15న కంటి పరీక్షలు ప్రారంభించి 2019 మార్చివరకూ నిర్వహించింది. ఇప్పుడు రెండో విడతలో భాగంగా రేపటి (ఈనెల19) నుంచి మరోమారు కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో 18 ఏండ్లు నిండిన వారందరికీ కంటి పరీక్షలు చేయాలనే లక్ష్యంతో కరీంనగర్ జిల్లాలో 48 మంది పారామెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్లతోపాటు అవసరమైన వైద్యులను బృందాల వారీగా ఆయా కేంద్రాలకు కేటాయించింది.

48 బృందాల ద్వారా కంటి వైద్య పరీక్షలు

జిల్లాలో కంటి వెలుగు కింద నిర్వహించే శిబిరాల్లో పరీక్షలు చేసి, అవసరమైన వారికి కళ్ల అద్దాలు, మందులు పంపిణీ చేయడానికి 48 బృందాలను నియమించింది. కరీంనగర్ జిల్లా మొత్తంగా 7.94లక్షల మందికి కంటి పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లో 2లక్షలా 14వేలా 258మంది, పట్టణ ప్రాంతాల్లో 5లక్షలా 79వేలా 599 మందికి కంటి వెలుగు కింద పరీక్షలు చేసేందుకు గుర్తించారు. ఇందుకోసం 48 బృందాలు వారికి కేటాయించిన 29 గ్రామీణ, 19 పట్టణ ప్రాంతాల్లో శిబిరాలు ఏర్పాట్లు చేసేందుకు సన్నద్ధమైంది. ఈ బృందాలకు అదనంగా మరో నాలుగు బఫర్ బృందాలనూ కేటాయించింది. ప్రతి బృందంలో ఒక వైద్యాధికారి సహా ఒక ఆప్టోమెట్రిషియన్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉంటారు. వీరికి తోడుగా స్థానికంగా ఉండే ఏఎన్ఎమ్‌లు, ఆశాలు, హెల్త్ సూపర్‌వైజర్లు, స్థానికంగా ఉండే ఇతర శాఖల ఉద్యోగులను భాగస్వామ్యం చేశారు. నేడు హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ కంటి వెలుగు ప్రారంభించిన అనంతరం 19 నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నిర్వహించేందుకు ఇప్పటికే వైద్యఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, డీఎమ్‌హెచ్‌ఓలకు మార్గదర్శకాలను జారీ చేశారు.

బృంద సభ్యులకు శిక్షణ పూర్తి

ముందస్తు ప్రణాళికలో భాగంగా బృంద సభ్యులు వైద్య అధికారి, అప్టోమెట్రిషియన్, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ పూర్తి చేశారు. ఏఎన్ఎమ్‌లు, ఆశాలు, హెల్త్ సూపర్‌వైజర్లకూ అవగాహన కల్పించారు. ఇందు కోసం ఈనెల 16న మాక్‌డ్రిల్‌ను సైతం నిర్వహించి లోపాలను గుర్తించారు. వాటిని సవరిస్తూ బృంద సభ్యులకు కార్యక్రమ నిర్వహణ పట్ల మరింత అవగాహన కల్పించారు. ఈ 48 మంది బృందాలను పర్యవేక్షించేందుకు నాలుగు పారామెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్లను నియమించారు. జిల్లాలో నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని మరింత పర్యవేక్షించేందుకు డీటీసీఓ డాక్టర్ కేవీ.రవీందర్‌రెడ్డి, పీఓ డాక్టర్ శిల్పారెడ్డిలకు బాధ్యతలు అప్పగించారు. ఈ బృందాలను ఆయా శిబిరాలకు చేరవేసేందుకు 50 వాహనాలను జిల్లా వైద్యారోగ్యశాఖ అద్దెకు తీసుకుంది. ప్రతి బృందానికి రెండు సిమ్‌కార్డులు, రెండు ట్యాబ్‌లు, ఒక పవర్‌బ్యాంక్‌లను అందించారు.

శిబిరాలను సద్వినియోగించుకోవాలి

– డాక్టర్ జువేరియా, కరీంనగర్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి



ప్రభుత్వం ఆయా పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ఈ కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. శిబిరం ఉదయం 9గంటలకు ప్రారంభమై సాయంత్రం 4గంటలవరకు సాగుతుంది. శిబిరంలో వచ్చిన సమాచారాన్ని ఏ రోజుకు ఆరోజే కంటి వెలుగు యాప్‌లో నమోదు చేస్తాము.

పెన్షనర్ల రాష్ట్ర కౌన్సిల్ సభ్యునికి సన్మానం


సన్మానిస్తున్న దబ్బెట రవీందర్

నవతెలంగాణ-జమ్మికుంట: పట్టణంలోని విస్ డం జూనియర్ కళాశాలలో ఇటీవల పెన్షనర్ల రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన కోడిగూటి మొగిలయ్యను సోమవారం పెన్షనర్ల జమ్మికుంట శాఖ మండల అధ్యక్షుడు మోహన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బెట రవీందర్ మాట్లాడుతూ ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షన్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం మండల అధ్యక్షులు మోహన్ రావు, బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు బి.ప్రభాకర్, జి.లక్ష్మణ్ దాస్, టి.భావన ఋషి, ఎం.కోమురెల్లి, ఎం.శ్యామ్ సుందర్, పెన్షనర్ల సంఘం సభ్యులు అర్.సురేందర్, ఎ.చంద్రయ్య, ఎ.మల్లయ్య, డి.సాంబయ్య, బి.రాజయ్య, డి.మురళి, రాజేశ్వర్ రావు, ఎం.రాంచంద్రం, డి.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పత్తి గరిష్ట ధర క్వింటాలుకు రూ.8050

నవతెలంగాణ-జమ్మికుంట: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు కాటన్ విడి పత్తి 541 క్వింటాళ్లు 50 వాహనాలలో రైతులు మంగళవారం విక్రయానికి తీసుకురాగా గరిష్ట ధర రూ.8050, మోడల్ ధర రూ. 8000, కనిష్ట ధర రూ.7400 పలికింది. అలాగే కాటన్ బ్యాగ్సులలో 19 క్వింటాళ్లు 9 మంది రైతులు విక్రయానికి తీసుకు రాగా గరిష్ట ధర రూ.7600, మోడల్ ధర రూ.7500, కనిష్ట ధర రూ.7 వేల ఒక వంద పలికిందని మార్కెట్ కార్యదర్శి గుగులోతు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

పాపయ్యపల్లి గ్రామ ఉప సర్పంచ్‌గా గుండేకారి రాము ఎన్నిక


ఎన్నికైనట్లు పత్రాన్ని అందజేస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-జమ్మికుంట: మండలంలోని పాపయ్యపల్లి గ్రామ ఉప సర్పంచ్‌ను అవిశ్వాసం పెట్టి తొలగించగా మంగళవారం నూతన ఉప సర్పంచిగా గుండెకారి రాములు.. గ్రామ సర్పంచ్ ఆగయ్య ఆధ్వర్యంలో వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఎనిమిది మంది వార్డు సభ్యులకు ఏడుగురు హాజరయ్యారు. ఉప సర్పంచ్ అభ్యర్థి మినహా ఓటింగ్‌లో పాల్గొన్న ఆరుగురు వార్డు సభ్యులు, ఎంపీడీఓ కల్పన సమక్షంలో ఉప సర్పంచ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కల్పన ఎంపీఓ సతీష్ రావు, గ్రామ సర్పంచ్ వజపల్లి ఆగయ్య , వార్డ్ సభ్యులు మీసాల శంకర్, ఆరెపల్లి స్వరూప, గుండెకారి సరోజన, తొర్నే సంజీవ రావు, సూరం రవీందర్, శనిగరపు స్రవంతి, పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న గ్రామీణ వైద్యులు

నవతెలంగాణ-జమ్మికుంట: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్నపల్లె గ్రామంలో ఆర్ఎంపీ వైద్యు డు బెజ్జంకి నాగరాజు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జమ్మికుంట ఆదర్శ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పైడిపల్లి భీమన్న ఆధ్వర్యంలో మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, మృతుని భార్య బెజ్జంకి శకుంతలకు రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గారంపల్లి రాజేశ్వరరావు, ఉపాధ్యక్షులు వేముల అశోక్, మాచినపల్లి గోపి, కోశాధికారి అప్పల సదానందం, సభ్యులు నాగేశ్వర్ రావు, తిరుపతి, ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న సింగిల్ విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి

నవతెలంగాణ-చొప్పదండి: మండలంలోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన చొప్పదండి సింగిల్ విండో లో సంఘం సభ్యుడైన ఆకుల ఆది రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఆయన కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం చొప్పదండి సింగల్ విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు కోస్న తిరుపతి రెడ్డి, రేవెల్లి బాలయ్య, దుర్గం పద్మ సభ్యులు అప్పిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

కోట్ల వీరభద్ర స్వామిని దర్శించుకున్న జడ్పీటీసీ దంపతులు


జడ్పీటీసీని సన్మానిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-గంగాధర: మండలంలోని కోట్ల నర్సింహుల పల్లి గ్రామంలో ఉన్న శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు జడ్పీటీసీ దంపతులు పుల్కం అనురాధ -నర్సయ్య హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, పురోహితులు ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ దంపతులను స్థానిక సర్పంచ్ తోట కవిత-మల్లారెడ్డి శాలువాతో సన్మానించి ప్రసాదం అందజేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కరీంనగర్: గొర్రెలు మేకల పెంపకదార్ల సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2023 క్యాలెండర్‌ను పశు సంవర్ధక శాఖ, జిల్లా పశు వైద్య అధికారి బి.నరేందర్ ఆవిష్కరించారు. గొర్రెల పెంపకందారులు జీవాల అభివృద్ధికి తోడ్పడుతూ మాంసం ఉత్పత్తిని పెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు పొనగాని మహేష్, కార్యదర్శి కాల్వ సురేష్, ఉపాధ్యక్షులు వేల్పుల కొమురయ్య, జిల్లా కమిటీ సభ్యులు జక్కుల కుమారస్వామి, కాల్వ నర్సయ్య, తమ్మనవేణి ఓదెలు, నలెంగి కొము రయ్య, జంగ కొమురయ్య, మద్రి రాజు, లెంకల మహేష్, నవీన్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

రాజన్న గోశాలకు గడ్డి తరలింపు


ట్రాక్టర్‌లో గడ్డి పంపిస్తున్న రైతు భాస్కర్

నవతెలంగాణ-గంగాధర: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గోశాలలో ఉన్న కోడెల మేతకు అవరమైన గడ్డిని గంగాధర సింగిల్ విండో ఉపాధ్యక్షుడు, రైతు వేముల భాస్కర్ తరలించారు. రాజన్న సన్నిధిలోని గోశాలలో ఉన్న గోవులు, కోడెల మేతకు సరిపడా గడ్డి కట్టలను తన స్వంత ట్రాక్టర్‌లో వేసి స్వచ్ఛందంగా పంపారు. గోవులు, కోడెల సంరక్షణ బాధ్యతను రాజన్న ఆలయం తరుపున చూస్తుండగా .. రైతులు, దాతలు తోచిన విధంగా మేతకు అవసరమైన సహాయ, సహకారాలు చేయడం మంచిదని భావిస్తారు. పెరుక మహేష్, తూం వినయ్, గంగాధర శ్రీకాంత్, జనార్దన్ రాజన్న గోశాలకు గడ్డి తరలించారు.

మహిళల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్

నవతెలంగాణ-శంకరపట్నం: పుట్టిన బిడ్డ, మహిళ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం గద్దపాక గ్రామంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 10 నిమిషాలు, పోషణ్ అభియాన్ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. చిన్నారుల ఎదుగుదల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండల ప్రాథమిక వైద్యశాల అధికారి వేణుగోపాల్‌ను ఆదేశించారు. ఐసీడీఎస్, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా, చిన్నారుల ఎదుగుదల కోసం, మహిళల్లో రక్తహీనత తగ్గించేందుకు పౌష్టిక ఆహారాన్ని ప్రభుత్వాలు అందిస్తున్నాయని, గర్భిణులు అంగన్వాడీ కేంద్రాల్లో పేరు నమోదు చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని పండంటి బిడ్డకు జన్మనివ్వాలని సూచించారు. గర్భిణులు ప్రభుత్వ వైద్యశాల సేవలు, వైద్య సిబ్బంది సూచనలు పాటించి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకొని ప్రభుత్వాసుపత్రులలోనే ప్రసవం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయ్ కుమార్ రెడ్డి, డీఎంహెచ్ఓ జుబేరియా, డీఆర్‌డీఓ శ్రీలత రెడ్డి, డీపీఓ వీర బుచ్చయ్య, డీడబ్ల్యూఓ సబిత, ఏసీడీపీఓ అరవింద, తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎండీ ఖాజా బషిరోద్దీన్, మండల వైద్య అధికారి వేణుగోపాల్, అంగన్వాడీ సూపర్వైజర్ రాజశ్రీ, స్రవంతి, కవిత, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణులు, చంటి పిల్లల తల్లులు, చిన్నారులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

నవతెలంగాణ-శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మహిళ, శిశుసంక్షేమ శాఖ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పిల్లల ఎదుగుదల, పౌష్టిక ఆహారంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ వెంకటరమణా రెడ్డి హాజరయ్యారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, గర్భిణులకు సీమంతం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మోతే భాగ్యలక్ష్మి ఎల్లారెడ్డి, ఏసీడీపీఓ అరవింద, సూపర్వైజర్లు రాజశ్రీ, స్రవంతి, కవిత, అంగన్వాడీ టీచర్లు గాజుల కాంతా, రాజమణి, చంటి పిల్లల తల్లులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ శిక్షణ శిబిరం ప్రారంభం


మాట్లాడుతున్న జి.వి రామకృష్ణారావు

నవతెలంగాణ-మానకొండూర్: మండలంలోని అన్నారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న సీనియర్ సాఫ్ట్‌బాల్ పురుషుల జట్టు శిక్షణ శిబిరాన్ని మంగళవారం బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జి.వి రామకష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులనుద్దేశించి ఆయన మాట్లాడారు. శిక్షణ శిబిరంలో నూతన మెలకువలు నేర్చుకొని ఈ నెల 21 నుంచి 23 వరకు భూపాలపల్లిలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో ఎక్కువ మంది క్రీడాకారులు ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొట్ల కిషన్, జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, ఎంపీటీసీ రాయనర్సు, మానకొండూరు సర్పంచ్ రొడ్డ పథ్వీరాజ్, పడకంటి వీరేశం, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పురం అనిల్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వీరాచారి, శ్యామ్ రాజ్, పాల్గొన్నారు.

మైనార్టీల పట్ల కేసీఆర్ ప్రభుత్వం చిన్నచూపు

బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి,

మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ ముజీబ్



నవతెలంగాణ-కరీంనగర్: తెలంగాణ రాష్ట్రంలోని మైనార్టీల పట్ల కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, చిన్నచూపు చూస్తోందని, మైనార్టీ వర్గాల అభివద్ధి సంక్షేమాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ ముజీబ్ మండిపడ్డారు. మైనార్టీల సమస్యల పరిష్కారం కోరుతూ బీజేపీ మైనారిటీ మోర్చా కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్‌లోని కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మైనార్టీలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై దష్టి సారించి పరిష్కరించాలని, అర్హులకు మైనార్టీ కార్పొరేషన్ నుండి తక్షణం రుణాలు అందించి ఆదుకోవాలని అన్నారు.. లేనిపక్షంలో మైనార్టీల సంఘటిత శక్తితో బీఆర్ఎస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అనంతరం మైనార్టీల సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, జిల్లా ఆఫీస్ సెక్రటరీ మాడుగుల ప్రవీణ్, జిల్లా మీడియా కన్వీనర్ కటకం లోకేష్, జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, జానపట్ల స్వామి, ఎడమ సత్యనారాయణ రెడ్డి, యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్శెట్టి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్



నవతెలంగాణ-కరీంనగర్: వయోవృద్ధుల సంక్షేమ, సంరక్షణ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో స్త్రీ, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లితండ్రులు, వయోవృద్ధుల సంక్షేమం, సంరక్షణ చట్టాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 40 పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఆ దిశగా జిల్లా, మండల, గ్రామ స్థాయిలో అగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వయోవృద్ధుల సంరక్షణ కోసం రూపొందించిన చట్టాల గురించి సీనియర్ సిటీజన్స్ తెలుసుకోవడంతో పాటు తోటివారందరికి తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి హరిసింగ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ జువేరియా, జిల్లా సంక్షేమ అధికారి సబిత, లీగల్ అధికారి ఐలయ్య, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ వెంకట నర్సయ్య, రాష్ట్ర సీనియర్ సిటిజన్ కౌన్సిల్ మెంబర్ పుచ్చిడి మోహన్ రెడ్డి, వయోవద్ధుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సముద్రాల జనార్ధన్ రావు, రిటైర్డ్ పోలీస్ అసోసియేషన్ చైర్మన్ ఎన్ హరిప్రసాద్ ,మోసం అంజయ్య, రాధమ్మ, కేశవరెడ్డి, ఐలయ్య, తోట లక్ష్మణ రావు, పుష్పలత, రిటైర్డు ఉద్యోగులు, పలువురు సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

పనులను త్వరితగతిన పూర్తి చేయాలి


అధికారులతో మాట్లాడుతున్న సుడా చైర్మన్

నవతెలంగాణ-మానకొండూర్: మానకొండూర్‌లో జరుగుతున్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జి.వి రామకృష్ణా రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఆర్అండ్‌బి, విద్యుత్ శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యుత్, మిషన్ భగీరథ పైపులైన్, మురికి కాలువ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. ముందుగా అధికారులతో కలిసి మురికి కాలువ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి శేఖర్ గౌడ్, సర్పంచ్ పథ్వీరాజ్, ఉప సర్పంచ్ మురళి, విద్యుత్ ఏఈ ఫసి అహ్మద్, ఆర్ అండ్ బీ ఎఈ రాజశేఖర్, మిషన్ భగీరథ అధికారులు, శిరీష, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-గంగాధర: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంలా మారిందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలోని తన నివాస కార్యాలయంలో మంగళవారం చొప్పదండి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన 69 మంది లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ పథకం కింద మంజూరైన 15,79,000, రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల్లోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తాగుడుకు బానిసై ..

అప్పుల బాధ భరించలేక యువకుడి ఆత్మహత్య


ఆత్మహత్య చేసుకున్న ప్రేమ్‌కుమార్

నవతెలంగాణ-జమ్మికుంట: మద్యానికి బానిసై చేసిన అప్పులు తీర్చలేక మడిపల్లి ప్రేమ్ కుమార్ (30) అనే యువకుడు సోమవారం తన ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. జమ్మికుంట పట్టణ సీఐ కె.రామచంద్రరావు తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో నివాసముంటున్న మడిపల్లి ప్రేమ్ కుమార్ బండలు పరిచే పని చేస్తూ జీవించేవాడని, ఈ క్రమంలోనే మద్యానికి బానిసై అప్పులు చేస్తూ అప్పులు తీర్చలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి తండ్రి సదానందం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

దళిత కుటుంబాలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి



నవతెలంగాణ-కరీంనగర్: రామడుగు మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామ శివారులో ఉన్న సర్వే నెంబర్ 417లో మిగులు/అదనంగా ఎ 3-00 ఉన్న భూమిని గ్రామానికి చెందిన ఎడమ సత్యనారాయణ రెడ్డి, ఎడమ శ్రీనివాస్‌రెడ్డి అక్రమంగా సాదాబైనామా సృష్టించి, కొన్ని దొంగ కాగితాలు తయారు చేసి పట్టా కావాలని ప్రయత్నిస్తున్నారని, ఈ భూమిని వార్ల పేర్ల మీద అమలు చేయకుండా, ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నిరుపేద కుటుంబాలైన దళితులకు ఇండ్ల స్థలాలు కేటాయాలని కోరుతూ ఎంపీటీసీ దేశరాజుపల్లి,మాజీ ఎంపీటీసీ దొబ్బల మధు,వార్డు సభ్యులు దొబ్బల ఎల్లేష్ కుమార్,గాండ్ల తిరుపతి,ఔదరి అంజనేయులు,పొన్నం కనుకయ్యగౌడ్, లింగంపెల్లి రాంప్రసాద్ కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా దేశరాజ్‌పల్లి సర్వే నెంబర్ 417లో మొత్తం విస్తీర్ణం 9-13 గుంటలు ఉన్నదని, కాని ఇందులో అదనంగా ఉన్న 3 ఎకరాల మిగులు భూమిని అధికారులకు తప్పుదోవ పట్టించి సేత్వారు మార్చించి 12-13 గుంటలుగా మార్చి అక్రమంగా స్వాధీనపరుచు కొటకు ప్రయత్నిస్తున్నారని, ఈ భూమిని గ్రామ ప్రజల సమక్షంలో మోఖాపై పరిశీలించి, దీనికి సంబంధించిన ఒరిజల్ పత్రాలు పరిశీలించి 1950 నుంచి సంబంధించిన సెత్వార్, పహాణీలు పట్టాదారులు వివరాలు పరిశీలించి, ఈ భూమి అక్రమమైనదిగా తేలితే వారు పెట్టుకున్న ఆర్జీని రద్దు చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని వారు కోరారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-గన్నేరువరం: మండలం లోని గుండ్లపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చల్లూరి ఎల్ల య్య, వంగల మహేందర్ రెడ్డి కుటుంబాలను డీసీసీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్య నారాయణ, స్థానిక నాయకులతో కలిసి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలి పారు. మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వీరివెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముల్కల మల్లేశం, మండల నాయకులు చాడ సతీష్ రెడ్డి, మాచర్ల శంకర్, బొల్లి శంకరయ్య న్యాలపట్ల సంపత్, ఎర్రల రాజయ్య, చాడ లింగారెడ్డి, భీంరెడ్డి వీరారెడ్డి, గుంటి అధీప్ పాల్గొన్నారు.

మతోన్మాదుల వేధింపులతోనే రోహిత్ వేముల ఆత్మహత్య

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్



నవతెలంగాణ-కరీంనగర్: పట్టణంలోని మంకమ్మతోటలో ఉన్న కేవీపీఎస్ జిల్లా కార్యాలయంలో రోహిత్ వేముల ఏడో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. రోహిత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ మాట్లాడుతూ మతోన్మాదుల కుట్రలకు హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీలో దళిత రీసెర్చ్ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. దేశంలో దళిత విద్యార్థుల పట్ల వివక్షత ఉద్దేశపూర్వకంగా ఫెలోషిప్ల నిలిపివేత జరుగు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రోహిత్ వేముల పోరాట స్ఫూర్తితో మనువాదం మతోన్మాదంపై బీజేపీ ప్రభుత్వం కాషాయపు విద్యా విధానానికి వ్యతిరేకంగా పో రాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నగర కార్యదర్శి గాజుల కనక రాజు, ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షుడు వినయ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లెంకలపల్లి అనిల్, కేవీపీఎస్ నాయకులు శ్రీకాంత్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ధరణికి నిరసనగా 'ధర్నా'

కలెక్టరేట్ ఎదుట వైఎస్సార్‌టీపీ ఆందోళన



నవతెలంగాణ-కరీంనగర్: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ధరణి పోర్టల్ రైతుల పాలిట పెను శాపంగా మారిందని, వెంటనే ధరణి పోర్టల్‌ను సవరించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌టీపీ అధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. వైఎస్సార్ టిపి జిల్లా ప్రెసిడెంట్ అక్కెనపల్లి కుమార్ అధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నగేష్, రాష్ట్ర నాయకుడు డాక్టర్ శివరామ్, జిల్లా మహిళ ప్రెసిడెంట్ వెన్నం రజితా రెడ్డి, నాయకులు ఊకంటి రవీందర్ రెడ్డి, అంజనేయులు, ఎస్కె జావీద్, సాన రాజన్న, భూమారెడ్డి, దీనా దేశాయ్, ప్రేమలత, దేవునూర్ శ్రీనివాస్, పోలు శ్రీనివాస్, గండి రాజేశ్వరరావు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ సిబ్బందికి జీవో 60 వర్తింపచేయాలి



నవతెలంగాణ-కరీంనగర్: తెలంగాణ రాష్ట్రంలో మోడల్ హాస్టల్ సిబ్బందికి, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీవో 60 వర్తింప చేయకుండా, 24 గంటలు హాస్టల్లో ఉండి పని చేయడం వల్ల సిబ్బంది తీవ్రమైన మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జే.వెంకటేష్ అన్నారు. మంగళవారం రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే ఆవరణ, ఒకే రకమైన పని చేస్తున్న సిబ్బందికి వేరే జీతాలు, వేరే జీతాలు, వేరు జీవోలు అమలు చేయడం దుర్మార్గమన్నారు. రాబోయే అసెంబ్లీలో చలో హైదరాబాద్ నిర్వహించి మా సత్తా చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ ఎడ్ల రమేష్, నాయకులు సంతోష, సుజాత, రజిత, సునీత, శరోజన, లావణ్య, వందన తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయులకు నూతన పీఆర్సీ ప్రకటించాలి

నవతెలంగాణ-శంకరపట్నం: ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్లకు సంబంధించిన నూతన వేతన సవరణ -2023 కమీషన్ ఏర్పాటు చేసి తక్షణమే ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రెండవ పీఆర్సీ కోతలు లేకుండా 2023 నుంచి అమలు చేయాలని లేని ఎడల ఐఆర్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలపై తగు నిర్ణయాలు తీసుకొని అమలు చేయాలని అన్నారు.

IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE AT KARIMNAGAR

I.A.No. 551 OF 2022
IN
U/R C.M.A. No. OF 2022
IN
I.A.No. 540 OF 2019
IN
O.S.No. 260 OF 2019
(On the file of Prl. Jr. Civil Judge-Cum-JMFC at Karimnagar)

Between:
Gandla Laxmirajam & Others
...Petitioners/Appellants/Plaintiffs
AND
Kota Lachaiah & Others
...Respondents/Respondents/Defendants

To
R-2, Kota Lasmaiah S/o.Chandraiah, Aged:50 years, Oce:Agriculture, R/o. Nagunur village, Karimnagar Mandal & Dist.
R-5, Kota Lachamma W/o. Chandraiah, Aged:70 years, Oce: House-hold, R/o. Nagunur village, Karimnagar Mandal & Dist.

Take notice that you are hereby ordered by the Hon'ble Dist Judge, Karimnagar, to appear in person or through duly instructed counsel for you to file counter/contest the above case **on 14.02.2023 at 10-30 a.m.,** before this court, failing which, you will be set exparte and the matter will be decided in your absence.

// BY ORDER OF THE COURT //

-Sd-
E. MADHUSUDHAN RAO,
Counsel for the Petitioners/Appellants/Petitioners
Karimnagar, Cell: 9440070774

IN THE COURT OF THE HON'BLE FAMILY COURT-CUM-IV ADDL. DIST. JUDGE AT KARIMNAGAR

E.P.No. [9] of 2015
in
O.S.No.[8] of 2013

Between:

Chinthakindi Prakash
... Petitioner/ Decree holder.

And
Nyalamadugu Lavanya and another
...Respondents/ J.Dr and D.hr. No.1.
To
1] **Nyalamadugu Lavanya W/o. late Manohar age: 28 years,**
Occu: House hold r/o. Chintha kunta V/o. Karimnagar mandal and Dist.
....J.Dr./sole defendant.

Take notice that on the 26th day of June 2015 the decree holder in the above suit presented an application to this Court that the Court may execute on your behalf a Sale deed where of a draft is filed of the immovable property specified hereunder and that the 24th day of January 2023 is appointed for the hearing of the said application that you are at liberty to appear on the said day and to state in writing objection to the said draft.

Description of Property

The suit property total area is 24 guntas of land and it is part of 34 guntas of land in Sy.no. 244 situate at Chintakunta village of Karimnagar mandal and dist. and is bounded by:

North: Land of Nyalamadugu Shyam sunder
South: Land of Nyalamadugu Shivaiah
East: Way
West: Land of Zilla Bhattraj Sangham

//By Order of the Court//

M.d. Kaleem Mohiuddin
Advocate, Karimnagar

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-మల్లాపూర్


చెక్కులు అందజేస్తున్న డాక్టర్ సంజయ్

పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ సంజయ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంపీపీ కటిపెల్లి సరోజనతో కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను 38 మంది రూ.16 లక్షల లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాటిపెల్లి సరోజన, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కదుర్క నరసయ్య, సర్పంచులు కుందేళ్ళ నరసయ్య, సరి కేల లక్ష్మి, గోవింద్ నాయక్, రుక్మా, నత్తి లావణ్య, కృష్ణవేణి, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఏనుగు రామ్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ డీలర్ మల్లయ్య, వైస్ ఎంపీపీ గౌరు నాగేష్, చిట్యాల లక్ష్మణ్, బండి లింగాస్వామి, బాదినపల్లి ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

వంజరి సంఘం రాష్ట్ర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పాలకవర్గ సభ్యులు

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధి గ్రామమైన చెర్ల కొండాపూర్‌లో వంజరి సంఘ అధ్యక్షులు బొమ్మేన శంకర్, చెర్లకొండాపూర్ సర్పంచ్ రాజేశ్వరావు పేట గ్రామ వంజరి సంఘ అధ్యక్షులు పటేరు సత్యనారాయణ ఆధ్వర్యంలో రాష్ట్ర వంజరి సంఘ క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సత్తక్కపల్లి మాజీ సర్పంచ్ నల్ల విట్టల్, జిల్లా కార్యదర్శి గంగోని క్రాంతికుమార్, లక్ష్మీపతి, లక్ష్మీ నారాయణ, శంకర్, వంజరి కులస్తులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులకు పరామర్శ

నవతెలంగాణ-పెగడపల్లి

పెగడపల్లి మండల పరిధిలోని మద్దులపల్లి గ్రామంలో కాంతయ్య భార్య గడ్డం సత్తెమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గజ్జల స్వామి పరామ ర్శించారు. ఆయన వెంట బతికే పెల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి, అయితరవేని కొమురయ్య, సంజీవ్, బలరాంరెడ్డి, దీకొండ తిరుపతి, సింగసాని స్వామి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్ గోడపత్రిక ఆవిష్కరణ


సైన్స్ ఫెయిర్ గోడపత్రిక ఆవిష్కరిస్తున్న అర్డీఓ

నవతెలంగాణ-మెట్‌పల్లి

మెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 23న నిర్వహించ తలపెట్టిన సైన్స్ ఫెయిర్,ఎగ్జిబిషన్, పదో తరగతి విద్యార్థుల టాలెంట్ టెస్ట్‌కు సంబంధించిన గోడపత్రికను అర్డీఓ వినోద్ కుమార్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ.. కళాశాల, పాఠశాల స్థాయి విద్యార్థుల్లోని శాస్త్రీయ, సృజనాత్మక నైపుణ్యతలను వెలికి తీయుటకు సైన్స్ ఫెయిర్, ఎగ్జిబిషన్‌లు ఉపయోగపడుతాయన్నారు. దీనితో పాటు పదో తరగతి చదువుతున్న మండలంలోని విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌ను అదే రోజులు ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ .కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు కె.గంగాధర్, జగపతి, నర్సయ్య, ప్రతిభ, ఝాన్సీ, నవీన్, గణేష్, రాజు, సాజియా, దశకుమార్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సమస్యలపై పరిష్కార వేదిక

నవతెలంగాణ-కోరుట్ల

పట్టణంలోని కరెంటు ఆఫీసులో విద్యుత్ సమస్యలపై పరిష్కార వేదిక నిర్వహించినట్టు కోరుట్ల విద్యుత్ టౌన్, రూరల్ ఏఈలు తెలిపారు. బుధవారం బుదవారం ఉదయం 10.30నిముషాల నుండి మధ్యాహ్నం 1గంట వరకు చైర్మన్ సిజిఆర్ఎఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని, మీటరు, బిల్లులకు సంబందించిన సమస్యలు తెలుపాలని ఈ కార్యక్రమాన్ని కోరుట్ల, మండల ప్రజలు విజయవంతం చేయాలని అన్నారు

అభివృద్ధి పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎంపీపీ మారుసాయిరెడ్డి మంగళ వారం భూమిపూజ చేశారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామమైన మూడు బొమ్మల మేడిపల్లి గ్రామంలో రూ.2 లక్షలతో సీసీ రోడ్డు, మురుగు కాలువల పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీసు తిరుపతిరెడ్డి, పంచాయతీ పాలకవర్గం కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.3.40 లక్షలు నిధులు మంజూరు

- ఎంపీపీ జాజాల భీమేశ్వరి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జాజాల భీమేశ్వరి

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండలంలోని 17 గ్రామాలకు ఈజీఎస్ నిధుల నుంచి మూడు కోట్ల 40 లక్షల రూపాయలు సీసీ రోడ్లు వేయడానికి మంజూరైనట్టు ఎంపీపీ జాజాల భీమేశ్వరి తెలిపారు. అమ్మకపేట గ్రామానికి రూ.15 లక్షలు, భర్తీపూర్ రూ.10 లక్షలు, డబ్బా రూ.20 లక్షలు, ఎరుదండి రూ.20 లక్షలు, ఎర్రపూర్ రూ.15 లక్షలు, ఫకీర్ కొండాపూర్ రూ.20 లక్షలు , గోదూర్ రూ.20 లక్షలు, ఇబ్రహీంపట్నం రూ. 30 లక్షలు, కేశాపూర్ రూ.10 లక్షలు , కోజన్ కొత్తూరు రూ.10 లక్షలు ,కోమటి కొండాపూర్ రూ.15 లక్షలు, మూలరాంపూర్ రూ.35 లక్షలు, తిమ్మాపూర్ రూ.20 లక్షలు, తిమ్మాపూర్ తండా రూ.30 లక్షలు, వర్షకొండ రూ.25 లక్షలు, వేముల కుర్తి రూ.25 లక్షలు ,యామాపూర్ రూ.20 లక్షలు మంజూరైనట్లు ఎంపీపీ భీమేశ్వరి వెల్లడించారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకు ఎంపీపీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, ఎంపీటీసీలు పడాల మమత, తిమ్మని రాములు ,నాయకులు జాజాల జగన్‌రావు,దేశెట్టి రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టులో హైకోర్టు జస్టిస్ పూజలు

నవతెలంగాణ- మల్యాల

కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళ వారం హైకోర్టు జస్టిస్ పుల్ల కార్తీక్ కుటుంబ సమేతంగా ఆంజనేయ స్వామి దర్శనానికి రాగా ఆలయ అర్చకులు ప్రత్యేక స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ,ఆలయ సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..


జడ్జికి తీర్థ ప్రసాదాలు అందజేస్తున్న అర్చకులు

సీనియర్ సిటిజన్లు సమాజ మార్గదర్శకులు

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

నవతెలంగాణ-జగిత్యాల


డైరీ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

సీనియర్ సిటిజన్స్ సమాజ మార్గదర్శకులని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన వయోవృద్ధుల సంరక్షణ చట్టంపై అవగాహన పుస్తకాలు, పిలుపు మాసపత్రికలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎమ్మెల్యేకు సీనియర్ సిటిజన్స్ డైరీ 2023 హరి ఆశోక్ కుమార్ బహుకరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,టాస్కా ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి, యాకూబ్, బొల్లం విజయ్,కోశాధికారి వి.ప్రకాశ్, ,ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఆశోక్‌రావు, సత్య నారాయణ, కె.భీమయ్య, రెవెన్యూ యాకుబ్, కొండాపూర్ యాకూబ్, బోబ్బాటి కరుణ, గంగాధర్, మానాల కిషన్,సింగం గంగాధర్, జిల్లా, డివిజన్, మండలాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్ ప్లాన్‌లో రైతుల భూములు తొలగిస్తాం

- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల మాస్టర్ ప్లాన్‌ను రద్దు చేయాలని నర్సింగాపూర్ మహిళా రైతులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ ఇంటి ముందు నిరసనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మా భూములను తీసుకోవద్దని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారికి అండగా ఉంటానని. ఒక్క గుంట భూమిని కూడా ఎక్కడికి పోనిచ్చేది లేదని రైతులకు హామీ ఇచ్చారు. రైతుల భూములను మాస్టర్ ప్లాన్ నుంచి తొలగిస్తామని చెప్పారు.

రైతుల పక్షాన ఉంటా.. మాస్టర్ ప్లాన్ రద్దుకు నాది భరోసా

- అసత్య ప్రచారం నమ్మొద్దు
- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల పట్టణ శంకులపల్లి, మోతే, నరసింగాపూర్ గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, మహిళలు జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి మాస్టర్ ప్లాన్‌లో భాగంగా వ్యవసాయ భూములను వ్యాపార, రీక్రియేషన్ ఇతర జోన్‌ల నుండి తొలగించాలని కోరారు. యథావిధిగా కొనసాగించాలని వినతి పత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రైతుల భూములను జోన్‌ల నుండి తొలగిస్తామని, మాస్టర్ ప్లాన్ రద్దుకు కృషి చేస్తామని భరోసా కల్పించారు.

సంతాపం తెలిపిన అడ్లూరి లక్ష్మణ్‌కుమార్


పరామర్శిస్తున్న లక్ష్మణ్‌కుమార్

నవతెలంగాణ-ధర్మపురి

ధర్మపురి మండల కేంద్రంలోని 7వ వార్డులో కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అలకొండ నరసయ్య, కుటుంబ సభ్యులను డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం పరామర్శించారు. మండలంలోని రామయ్యపల్లె గ్రామానికి చెందిన కలమడుగు దుర్గవ్వ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంఘనభట్ల దినేష్, వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, షబ్బీర్, రఫీయుద్దీన్, సుధాకర్‌రెడ్డి, సుద్దాల ప్రశాంత్, తదితరులు ఉన్నారు.

'కంటి వెలుగు'ను విజయవంతం చేయాలి

- పెగడపల్లి ఎంపీడీవో పుల్లయ్య

నవతెలంగాణ-పెగడపల్లి


కంటి వెలుగు ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎంపీడీవో

రేపు ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఎంపీడీవో పుల్లయ్య అన్నారు. పెగడపల్లి మండల పరిధిలోని దోమలకుంట, నందగిరి గ్రామాల్లో కంటి వెలుగు కేంద్రాల్లో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్న ప్రజలకు కంటి వెలుగుపై అవగాహన కల్పించి, 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు చేయించాలన్నారు. కళ్ళ సైట్ ఉన్నవారికి ఉచితంగా కళ్లద్దాలు అందిస్తారన్నారు. ఈ కార్య క్రమంలో కంటి వెలుగు ఇన్‌చార్జి డాక్టర్ రాకేష్ , సూపర్ వైజర్ జయ శీల, గ్రామాల సర్పంచులు గాజుల రాకేష్, నిహారిక శ్రీనివాస్, పంచా యతీ కార్యదర్శులు వంశి వర్ధన్, మధు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణలో బహుజన రాజ్యం రాబోతుంది

- గ్రామ స్థాయిలో బీఎస్పీ బలోపేతానికి కృషి చేయాలి
- బీఎస్పీ ధర్మపురి నియోజకవర్గ ఇన్‌చార్జి విజయ్‌కుమార్

నవతెలంగాణ- పెగడపల్లి


పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయ్ కుమార్,

తెలంగాణ రాష్ట్రంలో త్వరలోనే బహుజన రాజ్యం రాబోతుందని బహుజన సమాజ్ పార్టీ ధర్మపురి నియోజకవర్గ ఇన్‌చార్జి నక్క విజయ్ కుమార్ అన్నారు. పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామంలో యువకులు బీఎస్పీలో చేరారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు నక్క గంగాధర్, బీసీ సెల్ మహిళా విభాగం అధ్యక్షురాలు నీల మంజ, ఉపాధ్యక్షుడు దీకొండ అజయ్, కార్యదర్శి సీపెల్లి బాబు, మైనార్టీ సెల్ మండల మహిళా అధ్యక్షురాలు షాహినా బేగం, జిల్లా నాయకులు కొత్తూరి శంకర్, గొడుగు నరేష్, ఆరెవెల్లి వికాస్, విష్ణ, వినోద్‌కుమార్, కుమారస్వామి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని ఆదుకుంటాం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గజ్జల స్వామి


ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుంటున్న గజ్జల స్వామి,

నవతెలంగాణ-పెగడపల్లి

పెగడపల్లి మండల పరిధిలోని నందగిరి గ్రామా నికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పరుశురాం కుటుంబాన్ని ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గజ్జల స్వామి అన్నారు. పెరాలసిస్‌తో బాధపడుతున్న కాంగ్రెస్ కార్యకర్త మారంపల్లి పరశురాం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట అయితరవేని కొమురయ్య, గోపు అశోక్ రెడ్డి, సుంకర రవి, రమేష్ , అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మారంపల్లి లచ్చయ్య, దేవదాసు, శంకం పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణ పనులు పరిశీలన

నవతెలంగాణ-పెగడపల్లి:

పెగడపల్లి మండల పరిధిలోని ఏడు మోటలపల్లి గ్రామంలో చేపడుతున్న క్రీడా ప్రాంగణ పనులను ఎంపీవో మహేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడా ప్రాంగణ పనులను వేగాంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన సర్పంచ్ ఇస్లావత్ రవి నాయక్ పాల్గొన్నారు.

జడ్పీటీసీకి వినతి

నవతెలంగాణ-బుగ్గారం


వినతి పత్రం అందజేస్తున్న యువకులు

బుగ్గారం మండలంలోని గోపులాపూర్ గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని యువకులు జడ్పీటీసీ బాధనేని రాజేందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు గంగాధర్, గ్రామ యూత్ బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు నాగరాజు,బంద్ర రాయమల్లు, ఎడ్ల తిరుపతి, బీర్పురి నగేష్, గాజుల నవీన్,నక్క నగేష్ పాల్గొన్నారు.

ఉపసర్పంచ్ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-బుగ్గారం

బుగ్గారం గ్రామ ఉపసర్పంచ్ చుక్క శ్రీనివాస్ నెల రోజుల క్రితం ఉపాధి నిమిత్తమై దుబాయ్ వెళ్లాడు. ఆ స్థానాన్ని మంగళవారం గ్రామ సర్పంచ్ మూల సుమలత శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా నగునూరి రామకృష్ణగౌడ్‌ను ఉప సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. తరువాత రామ కృష్ణను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జోగినిపెల్లి సుచందర్, వార్డు సభ్యులు పొన్నం శంకర్‌గౌడ్, నక్క జితేందర్, పద్మదూడ సమ్మేల్, రేంటం సరోజన, చెప్పెల్లి లత-ప్రభాకర్, ముద్దం శశికళ -వెంకటేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రవీందర్‌రెడ్డి పరామర్శ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్


పరామర్శిస్తున్న రవీందర్‌రెడ్డి

జగిత్యాలరూరల్ మండలం చల్‌గల్ గ్రామానికి చెందిన బోమ్మిడి సాయికుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను ముదిగంటి రవీందర్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మొర్రి విజయ్, ఇత్తడి రాజారెడ్డి ,మల్లేష్ , రాము , సతీష్ జ్ఞానేశ్వర్, నాగేంద్ర ఉన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన డీఈవో

నవతెలంగాణ-మల్లాపూర్


డీఈవో నారాయణ

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా విద్యాధికారి నారాయణ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే మార్చి ఎగ్జామ్స్‌కి విద్యార్థులకు సూచనలు చేశారు. అదే విధంగా పిల్లలను అదనపు తరగతులు తీసుకొని స్టడీ అవర్స్ మెయింటైన్ చేస్తూ పాస్ పర్సంటేజీని పెంచాలని చెప్పేసి అధ్యాపకులకు సూచించారు. ఎంసెట్ నిర్వహణపై ప్రత్యేకమైన నిర్వహించాలని, భవిష్యత్తులో పిల్లలకు ఏఏ అవసరాలు అత్యంత అత్యవసరమైన ఉన్నాయో వాటిని తీర్చడానికి ముందు ఒక కార్యాచరణ అనేది తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలోని కళాశాల ప్రిన్సిపల్ మహ్మద్ అబ్దుల్ ఖాలిక్ లెక్చరర్స్ ప్రమీల, ఏ. శ్రీనివాస్, ఏ. రాజేందర్, బి. రాజేశం, ఏ సుధాకర్, విఆర్ సరిత, శ్రీనివాస్, రాజకుమార్, జూనియర్ అసిస్టెంట్ మల్లేశ్వరి, రాజం, స్వర్ణలత పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరం విజయవంతం చేయాలి

నవతెలంగాణ - ధర్మారం

మండలంలోని కటికనపల్లి గ్రామంలో 21న ఎల్లం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్,ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ హైదరాబాద్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం చేయాలని తహసీల్దార్ శ్రీనివాస్ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరం కరపత్రాల ఆవిష్కరించి మాట్లాడారు. వైద్య పరీక్షల కోసం దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా ప్రజలంతా తమకు అందుబాటులోకి వచ్చిన ఈ వైద్య సేవలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ మెగా వైద్య శిబిరంలో అన్నిరకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేయడంతో బాటు అవసరమగు రోగులకు మందులు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే కంటి చూపు సమస్యలు ఉన్నవారికి ప్రత్యేక పరీక్షలు చేసి కంటి అద్దాలు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్ ఎం కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు ఆకుల సురేష్ కుమార్,నూతి మల్లన్న,అపర్ణ సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు ముత్యాల బాలరాంరెడ్డి, ఏఎంసి చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ మేడ వేణి తిరుపతి, ఏఎంసీ వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య, ఉపసర్పంచ్ ఆవుల లత, మాజీ ఏఎంసీ చైర్మన్ గుర్రం మోహన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు రాచూరి శ్రీధర్,వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

టీడీపీతోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్

తెలుగుదేశం పార్టీతోనే తెలంగాణ అభివృద్ధితోపాటు బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని టీడీపీ నాయకుడు అక్కపాక తిరుపతి అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రగతి మత్స్య కార్మిక సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఉస్తెం శ్రీనివాస్ ముదిరాజ్,టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సమక్షంలో పార్టీలో చేరడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నాయకులు అక్కపాక తిరుపతి, సిరవని స్వప్నల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీడీపీలో చేరిన ఉస్తెం శ్రీనివాస్ ముదిరాజ్,రైల్వే విశ్రాంత ఉద్యోగి కలవేన రాజేశంలను వారు ఘనంగా సన్మానించారు. ఉస్తెం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో కలవేన రాజేశం, కొండమూలి వెంకటేష్, కల్లెపల్లి సాగర్, మల్లేశం, పోగుల సతీష్, చిలువేరి వెంకటేష్, బంగారు శ్రీనివాస్ పాల్గొన్నారు.

రథోత్సవంలో ఎమ్మెల్యే రసమయి

నవతెలంగాణ - ఇల్లంతకుంట


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

మండలంలోని జంగంరెడ్డిపల్లె గ్రామంలో జరిగిన రామలింగేశ్వర స్వామి రథోత్సవంలో ఎమ్మెల్యే రసమ యి బాలకిషన్ మంగళవారం పాల్గొన్నారు. మూడు రోజుల జాతరలో భాగంగా చివరి రోజు ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే రసమయి, ఆరెపల్లె మోహన్‌తోపాటు స్థానిక ప్రజాప్రతినిధులను ఆలయ సిబ్బంది, పూజారులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మెన్ వేణు, ఎంపీపీ ఊట్కూరు రమణారెడ్డి, స్థానిక సర్పంచ్ శ్రీలత నరేందర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఫ్యాక్స్ చైర్మెన్ తిరుపతి రెడ్డి, ఏఎంసీ చైర్మెన్ సంజీవ్ పాల్గొన్నారు.

రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తులు జరపాలి

- సింగరేణి డైరెక్టర్ ఇఅండ్ఎం డి.సత్యనారాయణ

నవతెలంగాణ-గోదావరిఖని:


మ్యాప్‌ను పరిశీలిస్తున్న డైరెక్టర్

సింగరేణి భూగర్భ గనులలో తప్పని సరిగా రక్షణ తో కూడిన బొగ్గు ఉత్పత్తులు జరపాలని డైరెక్టర్ ఇఅండ్ఎం డి.సత్యనారాయణరావు సూచించారు. ఆర్జీ 1 పరిధిలోని జీడికె 11వ గనిని ఆయన మంగళవారం సందర్శించారు. గనిలో పని స్థలాల గురించి, చేపట్టిన ప్రణాళికల గురించి మ్యాఫ్ ద్వారా పరిశీలించారు. ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ కోసం తీసుకుంటున్న చర్యల గురించి అడిగి, తగు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం గని వద్ద మ్యాన్ రైడింగ్ సిస్టమ్, బెల్ట్ కన్వెయర్, యంత్రాల పనితీరును పరిశీలించారు. ఆయన వెంట ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ, లెవన్ గ్రూప్ ఏజంట్ చిలుక శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ వి.రామ్మూర్తి, గ్రూప్ ఇంజనీర్ బి.రాందాస్, ఫిట్ ఇంజనీర్ రాజబాబు తదితరులున్నారు.

కార్మికున్ని పరామర్శించిన ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్

నవతెలంగాణ - గోదావరిఖని :


పరామర్శిస్తున్న జనక్ ప్రసాద్

సింగరేణి ఆర్జీ-2 ఓసీపీ 3లో డంపర్ ఆపరేటర్‌గా కొనసాగుతున్న చిట్టంపల్లి ప్రకాష్ డంపర్ ప్రమాదంలో గాయపడి గోదావరిఖనిలోని సింగరేణి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ మంగళవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి, ధైర్యం చెప్పారు. ఆయన వెంట యూనియన్ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, సెంట్రల్ క్యాంపైనింగ్ ఇన్‌చార్జి వికాస్ కుమార్ యాదవ్, సెంట్రల్ నాయకులు కృష్ణ, మార్కండేయ, అంజనేయులు ఉన్నారు.

కంటి వెలుగు ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్

నవతెలంగాణ - గోదావరిఖని:


పరిశీలిస్తున్న కమిషనర్

19న ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించి 42వ డివిజన్ కళ్యాణ్ నగర్ రాజస్థాన్ భవన్‌లో ఏర్పాట్లను రామగుండం మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు, 42వ డివిజన్ కార్పొరేటర్ బాల రాజ్‌కుమార్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ చేతుల మీదుగా కంటి వెలుగు కార్యక్రమం ఇక్కడి నుంచే ప్రారంభం అవుతుందని, ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట అడ్డగుంటపల్లి ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మణికేశ్వర్ రెడ్డి, పిహెచ్ఎం అనిత, ఏఎస్ఎంఎస్ జి .స్వప్న, ఏ.లలిత, ఏఎస్‌హెచ్ఏఎస్ కె.సరస్వతి, మల్లేశ్వరి, సుజాత రూపా రాణి, ఏడబ్ల్యూటి వాణి, ఉమాదేవి, ఆర్‌పిఎస్ పద్మ కళావతి, హేనా దేవి, పి.సుష్మ, ఆప్తమెట్రీస్ పి.కార్తీక్, డిఈఓ మెప్మా కో ఊర్మిళ తదితరులున్నారు.

ప్రైవేటీకరణ, టెండర్ అమ్మకానికి అర్థాలు తెలుసుకోవాలి

నవతెలంగాణ-గోదావరిఖని:


మాట్లాడుతున్న బద్రి దేవేందర్

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోల్ బ్లాక్ టెండరింగ్ ప్రక్రియను వక్రీకరిస్తూ భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ మీద చేసిన వ్యాఖ్యలను బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బద్రి దేవేందర్ పటేల్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి టెండర్‌కి ముందు కొన్ని సవంవత్సరాలు సమయం ఇచ్చినప్పటికీ ఒక కెజి బొగ్గు కూడా వెలికి తీయకపోగా, ప్రైవేటీకరణ చేస్తున్నారని నిందలు వేయడం సరికాదని, టెండర్ ప్రక్రియ హైకోర్టు జుర్గేమెంట్ ప్రకారం కేటాయించారని తెలిపారు. తాడిచెర్ల 1కు సంబంధించి ఎలాంటి కోల్ టెండర్ లేకుండా 3వేల టన్ను చొప్పున ఎఎంఆర్ ఇండియాకు ఎక్కువ కోట్ చేసి ఎవరు అమ్మారని, మొదటగా రామగుండం ఎమ్మెల్యే ప్రైవేటీకరణ, టెండర్ అమ్మడానికి అర్థాలు తెలుసుకోవాలని అన్నారు. ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించింది ఎవరో చెప్పాలని ప్రశ్నించారు. సింగరేణి కార్మికులను తప్పుడు ప్రచారంతో తప్పుదోవ పాటించొద్దని, రామగుండం ప్రజలు కూడా నిజానిజాలు తెలుసుకోవాలని అన్నారు. సమావేశంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇలవేణి అనిల్, మండల ప్రెసిడెంట్ రావుల స్వరాజ్, విజయ్ తదితరులున్నారు.

మేడిపల్లి ఎస్సీ కాలనీ సందర్శించిన ఆర్డీఓ

నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం కార్పొరేషన్ మూడవ డివిజన్ మేడిపల్లి ఎస్సీ గ్రామాన్ని మంగళవారం రోజు పెద్దపల్లి ఆర్డీవో వెంకట మాధవరావు సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఆర్డీవోకు పలు సమస్యలను విన్నవించారు. గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వెంటనే అమలు చేయాలని మూడవ డివిజన్ కార్పొరేటర్ కుమ్మరిశ్రీనివాస్ ఆధ్వర్యంలో మేడిపల్లి ఎస్సీ కాలనీ వాసులు ఆర్డీవోకు విన్నవించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సానుకూలంగా స్పందించి త్వరలోనే మేడిపల్లి ఎస్సీ కాలనీకి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అమలు అయ్యే విధంగా హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రామగుండం తహసీల్దార్ జవేద్ పాషా, కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ తదితరులున్నారు.

తాగునీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు

నవతెలంగాణ - గోదావరిఖని:

రామగుండం కార్పొరేషన్ పరిధిలో 45డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య పరిష్కారం కోసం ప్రజలు ఆ డివిజన్ కార్పొరేటర్ కొమ్ము వేణు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించారు. ఈ మంగళవారం సంబంధిత అధికారులను పురమాయించి మరమ్మతులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. మున్సిపల్ సిబ్బందితో మంచినీటి పైపులైన్ మరమ్మతులను వేగవంతం చేసి, ప్రజలకు మంచినీటిని సరఫరా అయ్యేలా దగ్గరుండి చూసిన కార్పొరేటర్‌కు ఈ సందర్భంగా డివిజన్ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

యువతకు ఆదర్శంగా నిలుస్తున్న పంచాయతీ కార్యదర్శులు

నవతెలంగాణ-ఓదెల

ఓదెల మండలంలోని ఐదుగురు పంచాయతీ కార్యదర్శులు గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షలో పాసై యువతకు ఆదర్శంగా నిలిచారు. గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో పాసై మెయిన్స్‌కు అర్హత సాధించిన పంచాయతీ కార్యదర్శులు నాంసాన్‌పల్లి, పిట్టల ఎల్లయ్య పల్లి, గూడెం, బాయమ్మపల్లి, ఉప్పరపల్లి గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులుగా పని చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులుగా గ్రామాల్లో పని చేస్తూ వీరు గ్రూప్1 మెయిన్స్‌కు అర్హత సాధిం చడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

కుమ్మరి శ్రీకాంత్



కుమ్మరి శ్రీకాంత్ సొంత ఊరు రాఘవపూర్, మండల పెద్దపల్లిలో నివసిస్తున్న తాను వ్యవసాయ ఆధారిత కుటుంబం నుంచి వచ్చాడు. శ్రీకాంత్‌ను తన తండ్రి వ్యవసాయం చేస్తూ చదివించాడు. శ్రీకాంత్ డిగ్రీ పాసై, పీజీ ఎమ్మెస్సీలో ఎలక్ట్రానిక్ చేశాడు. పంచాయతీ కార్యదర్శిగా కొనసాగుతున్న తను గ్రూప్1 మెయిన్స్‌కు అర్హత సాధించాడు. ప్రస్తుతం ఓదెల మండలంలోని ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్నాడు.

సంకరి వెంకటేష్



సంకరి వెంకటేష్ మంచిర్యాల జిల్లాలోని కాసిపేట గ్రామంలో నివసిస్తున్న తన తండ్రి సింగరేణి బొగ్గు గనిలో పనిచేస్తూ చిన్నప్పుడే చనిపోవడంతో తన తల్లి వచ్చిన పెన్షన్‌తో వ్యవసాయం చేస్తూ డిగ్రీ వరకు చదివించింది. డిగ్రీ చదివిన వెంకటేష్ గత నాలుగు సంవత్సరాలుగా పంచాయతీ కార్యదర్శిగా చేస్తూ గ్రూప్ వన్ మెయిన్స్‌కు అర్హత సాధించాడు. ప్రస్తుతం ఓదెల మండలం లోని నాంసాన్ పల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా కొనసాగుతున్నాడు.

మాదాసు ప్రసాద్



మాదాసు ప్రసాద్ కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామంలో నివసిస్తున్న తనను తన తండ్రి వ్యవసాయం చేస్తూ బీటెక్ వరకు చదివించాడు. బీటెక్ చదివిన ప్రసాద్ ఓదెల మండలంలోని భీమరపల్లి, బాయమ్మపల్లి గ్రామాల పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ గ్రూప్ వన్ మెయిన్స్‌కు అర్హత సాధించాడు.

సామన్ దిలీప్



సామాన్ దిలీప్ కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన తన తండ్రి చిన్నప్పుడే చనిపోవడంతో తన తల్లి వ్యవసాయ కూలీగా పని చేస్తూ డిగ్రీ వరకు చదివించింది. డిగ్రీ వరకు చదివిన తను నాలుగు సంవత్సరాల నుంచి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. ప్రస్తుతం ఓదెల మండలంలోని గూడెం గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ గ్రూప్ వన్ మెయిన్స్‌కు అర్హత సాధించాడు.

రౌతు చంద్రశేఖర్



రైతు చంద్రశేఖర్ మంథని మండలంలోని గుంజపాడు గ్రామంలో నివసిస్తున్న తన తండ్రి సింగరేణి కార్మికుడిగా పనిచేసి చంద్రశేఖర్‌ను ఇంజనీరింగ్ చదివించాడు. ఇంజనీరింగ్ వరకు చదివిన చంద్రశేఖర్ నాలుగు సంవత్సరాలుగా పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. ప్రస్తుతం ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తూ గ్రూప్ వన్ మెయిన్స్‌కు అర్హత సాధించాడు.

కలిసికట్టుగా కృషి చేస్తే కాంగ్రెస్‌దే అధికారం.!

కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-రాయికల్


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కలిసి కట్టుగా కృషి చేస్తే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని వర్తక సంఘంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించి పట్టణంలోని 12వార్డు కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయ సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ మాదిరిగా నిరుపేదలకు సామాజిక భద్రత పెన్షన్ పెంచాలని రాయికల్ లో రు.2000 ఇవ్వాలని ప్రతిపాదించాననీ గుర్తు చేశారు. కాంగ్రెస్ పెన్షన్ రు.2000 ఇస్తామంటే కేటీఆర్ ఎద్దేవా చేశారని, అనంతరం కాంగ్రెస్ బాటలో నడిచారని అన్నారు.కాంగ్రెస్ పార్టీనీ ఇంటింటికి తీసుకెళ్తే కాంగ్రెస్ గెలుపును అడ్డుకోవడం ఎవరితం కాదన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పెన్షన్ రు.2500,వరికి మద్దతు ధర ధాన్యం క్వింటాల్ కు తరుగు లేకుంటే రు.2500 కొనుగోలు చేస్తామన్నారు. తొమ్మిదేళ్లలో రాయికల్‌లో ఒక్క ఇల్లయిన ఇచ్చారా అని నిలదీశారు. నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ ఆలోచన విధానమే దేశానికి అన్నం పెడుతుందన్నారు. గ్రామీణ నిరుపేద దళిత, బడుగు,బలహీనవర్గాలు వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పథకం నేటి వరకు అమల్లో ఉందని సూచించారు. బీఆర్ఎస్ పాలనలో ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన పంట రుణాలపై రాయితీ,విత్తన రాయితీ వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలపై రాయితీ నిలిపివేసి రైతుబంధు రైతుబంధు పేరిట రాయితీలు కనుమరుగు అయ్యాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి ,కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు రవీందర్ రావు,మ్యాకల రమేష్,ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,సర్పంచ్ అక్కినేని గంగారెడ్డి ,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యేడి మహిపాల్, ఎద్దండి దివాకర్‌రెడ్డి, మున్ను, బత్తిని భూమయ్య,బాపురపు నర్సయ్య, షాకీర్, పడిగేల రవీందర్, గంగారెడ్డి, కడకుంట్ల నరేష్, ప్రభాకర్,కొత్తపల్లి గోపాల్, మసూద్, మహేష్,వాసం దిలీప్,సింగి రెడ్డి రాజిరెడ్డి, కటుకం మధు,పాశం భూమయ్య పాల్గొన్నారు.

వేజ్ బోర్డు పరిష్కారంలో పురోగతి కార్మికుల విజయం

- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య

నవతెలంగాణ-గోదావరిఖని:


మాట్లాడుతున్న వాసిరెడ్డి సీతారామయ్య

బొగ్గు గని కార్మికుల 11వ వేజ్ బోర్డు పరిష్కారంలో పురోగతి కార్మికుల విజయంతోపాటు నాలుగు జాతీయ సంఘాల కృషి ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. మంగళవారం స్థానిక 11వ ఇంక్లయిన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నాలుగు జాతీయ సంఘాల ఒత్తిడితోనే జనవరి 3న కోల్ కతాలో జరిగిన ఎనిమిదో సమావేశంలో కోల్ ఇండియా యాజమాన్యం డిపిఇ గైడ్ లైన్స్‌తో సంబంధం లేకుండా బేసిక్‌పై 19శాతం చెల్లించేందుకు అంగీకారం తెలిపిందన్నారు. వేజ్ బోర్డు అంగీకారం పై అవగాహన లేని కొన్ని కార్మిక సంఘాలు విమర్శలు చేస్తూ కార్మికులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. అధికారుల సంఘం ఈ వేజ్ బోర్డు ఒప్పందం వల్ల కార్మికుల జీతాల కంటే అధికారుల జీతం తగ్గుతుందని డిపిఈ గైడ్ లైన్స్ అమలు చేయాలని కోల్ ఇండియా యాజమాన్యంకు ఉత్తరం రాసిందని ఆయన ఆరోపించారు, ఇది సరైంది కాదని అధికారుల సంఘం ఈ ఉత్తరాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, లేనిచో కోల్ ఇండియా, సింగరేణి వ్యాప్తంగా అధికారుల సంఘం పై ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం కొత్త బొగ్గు గనులను సింగరేణి కి ఇవ్వకుండా టెండర్ ప్రక్రియ ద్వారా ప్రైవేటీకరణ చేస్తున్నదని, ఇది ప్రమాదకరమని దీనిని అడ్డుకోక పోతే భవిష్యత్‌లో సింగరేణి మనుగడ కష్టమన్నారు. సింగరేణిలో రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టీకరణ వేగవంతం చేసిందన్నారు. సింగరేణిలో కోర్టు తీర్పు ప్రకారం గుర్తింపు సంఘం ఎన్నికలు వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కన్వీనర్ ఆరెల్లి పోషం, బ్రాంచి ఉపాధ్యక్షులు రంగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏసీడీ విద్యుత్ బిల్లులను వెంటనే రద్దు చేయాలి

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్
- గోదావరిఖని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా

నవతెలంగాణ - గోదావరిఖని:


ధర్నా చేస్తున్న నాయకులు

ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఏసీడీ బిల్లులను రద్దు చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ డిమాండ్ చేశారు. మంగళవారం గోదావరిఖని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొని మాట్లాడుతూ.. (ఏసీడీ) అడిషనల్ కంజంక్షన్ డిపాజిట్ బిల్లులను రద్దు చేయాలని, పేద ప్రజలపై భారం పడుతుందని అన్నారు. ఈ బిల్లులను ప్రజలు కట్టలేని పరిస్థితిలో ఉన్నారని, వెంటనే ప్రభుత్వం ఏసీడీ బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. అనంతరం ఏడీఈకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు మహంకాళి స్వామి, పెద్దెల్లి తేజస్విని ప్రకాశ్, గాదం విజయనంద్, గట్ల రమేశ్, బొమ్మక రాజేశ్, చుక్కల శ్రీనివాస్, దాసరి విజయ్, నజిమ్, ఆసిఫ్ పాషా, అప్పసి శ్రీనివాస్, మేకల పోషం, పీక అరుణ్ కుమార్, బూర్ల శ్రీనివాస్, సమ్మెట స్వప్న, నల్లాల జ్యోతి, సంధ్య, వనమాల, సునీత, మేకల స్వప్న తదితరులున్నారు.

విద్యుత్ సమస్యపై క్షేత్ర స్థాయిలో పరిశీలించిన ఏడీఈ

నవతెలంగాణ - గోదావరిఖని:


పరిశీలన చేస్తున్న ఏడీఈ

రామగుండం కార్పొరేషన్ 5వ డివిజన్‌లో నెలకొన్న విద్యుత్ సమస్యలపై ప్రజలు పెద్దపల్లి ఎస్ఈ దృష్టికి తీసుకుపోగా, ఆయన ఆదేశాలతో ఏడీఈ అడిచర్ల శ్రీనివాస్ క్షేత్ర స్థాయిలో మంగళవారం పరిశీలించారు. లోఓల్టేజీ సమస్యలు పరిష్కారం చేసి, అవసరమైనచోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. చెరువులో నుండి ఉన్న 11కేవీవిద్యుత్ వైర్లను సరిచేసి విద్యుత్ సరఫరాకి అంతరాయం లేకుండా వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తామని చెప్పారు. సమస్య పరిష్కారానికి స్పందించిన ఎస్ఇ సుదర్శన్, ఏడీఈ అడిచెర్ల శ్రీనివాస్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, లైన్మెన్ కుమార్, స్థానికులు ప్రభాకర్ రావ్, నాగరాజు, మహేందర్ రెడ్డి, జయశంకర్ ఉన్నారు.

ప్రజానాయకుడు జ్యోతిబసు వర్ధంతి

నవతెలంగాణ - గోదావరిఖని:


నివాళి అర్పిస్తున్న నాయకులు

ప్రజానాయకుడు జ్యోతిబసు 13వ వర్ధంతి సందర్భంగా మంగళవారం రామగుండం సీఐటీయూ కార్యాలయంలో జ్యోతిబసు చిత్ర పటానికి సీపీఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి ఎం రామాచారి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ అధికారం అంటే అధికారం ఉంటే అలంకరణ కాదని, ఆడంబరం కాకూడదని ఆపన్నులకు తోడుగా కావాలని, అవసరం ఉన్న వారికి అండగా ఉండాలని ఆశించి ఆచరించిన అసలైన నాయకుడు అందరికీ ఆప్తుడు జ్యోతి బసు అని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల ద్వారా గెలిచి సుదీర్ఘ కాలం పాటు వరుసగా 5సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి, అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసి రికార్డ్ సృష్టించారని, ఆశలతో కాకుండా ఆశయాలతో వచ్చే నాయకుల్ని ప్రజలు ఎన్నుకోవాలని అది కమ్యూనిస్టు పార్టీలతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏం.రామాచారి, గుండు కనకయ్య, తుంగపిండి మల్లేష్, వై.సత్యనారాయణ, మార్క్యాపురం, మామిడి సతీష్, కీర్తి వెంకటేశం, డి.కృష్ణ తదితరులున్నారు.

ఈనెల 29న ఎస్‌సీసీడబ్ల్యూయూ రాష్ట్ర మహాసభలు

నవతెలంగాణ-గోదావరిఖని:


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కొత్తగూడెంలో ఈ నెల 29న జరిగే ఎస్‌సిసిడబ్ల్యుయు రాష్ట్ర 7వ మహాసభను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు టి.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముందుగా మహాసభల పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. గత రెండు దశాబ్దాలుగా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు హక్కుల సాధనకై ఐఎఫ్‌టియు నిరంతర పోరాటాలు కొనసాగిస్తున్నదని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు డి.బ్రహ్మానందం, ఏ.వెంకన్న, తోకల రమేష్, ఈ.నరేష్, బి.అశోక్, కోంద్ర మొగిలి, కొయ్యడ శంకర్, మాట్ల సమ్మయ్య, సుద్దాల మనోజ్ తదితరులున్నారు.

గ్రూప్-1 మెయిన్స్‌కు అర్హత సాధించిన సింగరేణి కార్మికుడు

నవతెలంగాణ - యైటింక్లైన్ కాలనీ :



ఇటీవల విడుదలైన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలు రాసి మెయిన్స్‌కు అర్హత సాధించాడు ఓ సింగరేణి కార్మికుడు. ఆర్జీ-3 స్టోర్‌లో పని చేస్తున్న మారుపాక రఘుబాబు సింగరేణి కార్మికుడు మెయిన్స్‌కి అర్హత సాధించాడు. నిత్యం విధుల్లో అలసట లేకుండా ఉండే మాతోటి కార్మికుడు గ్రూప్-1 మెయిన్స్‌కు అర్హత సాధించడం చాలా ఆనందంగా ఉందని తప్పక మెయిన్స్‌లో విజయం సాధిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ గ్రూప్-1 మెయిన్స్‌లో తప్పక ఉద్యోగం సాధిస్తానని గతంలో కూడా పలు పోటీ పరీక్షలలో విజయం సాధించానని సివిల్స్ సాధించడమే తన అంతిమ లక్ష్యమని తెలిపాడు.

క్వార్టర్ల కౌన్సిలింగ్

నవతెలంగాణ - యైటింక్లైన్ కాలనీ :



ఆర్జీ-2 ఏరియా సీఈఆర్ క్లబ్‌లో మంగళవారం జిడికే 11 ఇంక్లైన్, ఓసీపీ-1 ఉద్యోగులలో ఇంతవరకు క్వార్టర్ లేని ఉద్యోగులకు, చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో 608 క్వార్టర్లకు గాను 155మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా కౌన్సిలింగ్‌కు 55మంది హాజరయ్యారు. అందులో 47మంది క్వార్టర్లను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనెల్) అండ్ అధికార ప్రతినిధి జి.రాజేంద్రప్రసాద్, టిబిజికెఎస్ జిఎం కమిటి సభ్యులు ప్రభాకర్ రెడ్డి, ఈఈ సివిల్ ప్రతాపగిరి రాజు, సీనియర్ పర్సనల్ అధికారి వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఈనెల 19 నుంచి 'కంటి వెలుగు'

- డాక్టర్ శంకరా దేవి

నవతెలంగాణ - మంథని

మంథని మండలంలో ఈనెల 19న కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు గద్దల పల్లి పీహెచ్సీ, మంథని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శంకర దేవి తెలిపారు. మంథని పట్టణంలోని మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, మండలంలోని ధర్మారం, సిరిపురం గ్రామంలోని గ్రామపంచాయతీ, ప్రభుత్వ పాఠశాలలో ఆవరణలో ఉదయం 9గంటలకు కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

వ్యాసరచన పోటీలో మంథని విద్యార్థిని ప్రతిభ

నవతెలంగాణ - మంథని


బహుమతి అందుకుంటున్న శ్రీజ

మంథని జడ్పీ హెచ్ఎస్ బాలికల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న వేల్పుల శ్రీజ వ్యాస రచన పోటీలో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది.వివేకానంద జయంతి సందర్భంగా గోదావరిఖనికి చెందిన అక్షర ఫౌండేషన్ ఆన్లైన్‌లో నిర్వహించిన ఈ పోటీలో మంథనికి చెందిన శ్రీజ మొదటి బహుమతి సాధించింది. ఈ మేరకు మంగళవారం జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, మంథని ఎంఈఓ దాసరి లక్ష్మీల చేతుల మీదుగా మెమోంటోని అందజేశారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయే పత్రిక నవతెలంగాణ



నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన తహసీల్దార్ రమేష్

నవతెలంగాణ - ఓదెల

మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం నవతెలంగాణ నూతన క్యాలెండర్‌ను తహసీల్దార్ రమేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. నవతెలంగాణ దినపత్రిక ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి పత్రిక నవతెలంగాణ పత్రిక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ అనిల్, నవతెలంగాణ విలేకరి మారాం తిరుపతి రెడ్డి, ఏడీవీటీ జిల్లా ఇన్‌చార్జి శోభన్ పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చండి

- రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంమూర్తి

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్



సమావేశంలో మాట్లాడుతున్న రజక సంఘం నాయకులు

రాష్ట్రంలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్లు వర్తింపజ చేయాలని రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి రాంమూర్తి డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో రజక వృత్తిదారుల జిల్లా సమితి సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు బొడ్డుపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి రాంమూర్తి హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రజకులకు ఇస్త్రీ లాండ్రీలకు ఉచిత విద్యుత్ అందిస్తామని నూతన పథకం ప్రవేశపెట్టి ఎడాది గడుస్తున్నా అమలు కావడంలేదన్నారు. ఈ సమావేశంలో రజక సంఘం రాష్ట్ర ఆర్డినేటర్ దామనపల్లి రాజేశం, రజక సంఘం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ములుకుంట్ల రాజేశం, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి అశోక్, సుల్తానాబాద్ మండల ప్రధాన కార్యదర్శి చాతరాజు రమేష్, నాయకులు బొడ్డుపల్లి కుమార స్వామి, బొడ్డుపల్లి సంపత్, కొండమూరి వెంకటేశం పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ



నవతెలంగాణ - పెద్దపల్లిటౌన్

పెద్దపల్లి మండలం ముత్తారం గ్రామంలో నివాసముంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన బాలసాని రాజేందర్‌గౌడ్ అనారోగ్యంతో గత కొన్ని రోజుల క్రితం మృతి చెందగా, మంగళ వారం ఏగోలపు కుమార్‌గౌడ్ చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు.

మల్కపేట ప్యాకేజీ -9 పనుల్లో వేగం పెంచాలి

నవతెలంగాణ - కొనరావుపేట : కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న మల్కపేట ప్యాకేజీ -9 టన్నెల్, సర్జ్ పూల్ పంప్ హౌస్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు.మంగళవారం ఆయన మల్కపేట ప్యాకేజి -9 టన్నెల్ పనులను, సర్జ్ పూల్ పంప్ హౌస్ ను, ఈఎన్‌సీ నల్లా వెంకటేశ్వర్లు, ఎస్ఈ సుధాకర్ రెడ్డి, సంబంధిత ఇంజనీర్లతో కలిసి క్షేత్ర స్థాయిలో సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న ప్యాకేజీ -9 పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేలా చూడాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్‌లను ఆదేశించారు. ప్రతి రోజూ 24 గంటలు పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఎక్కడైనా సీపెజి సమస్యలు ఉంటే గుర్తించాలన్నారు. కంట్రోల్ రూం నుండి సబ్ స్టేషన్ అనుసంధాన పనులను పూర్తి చేయాలని సూచించారు. అలాగే పంపులకు వైరింగ్ కనెక్షన్ పనులను పూర్తి చేయాలన్నారు. అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్లు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండి పనుల్లో వేగం పెంచాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో సమస్యలు ఉంటే వెంటనే తమకు తెలపాలని కలెక్టర్ సూచించారు. ఆయన వెంట ఇంఛార్జి డీఆర్‌ఓ టి.శ్రీనివాస రావు, ఈఈ శ్రీనివాస రెడ్డి, సంబంధిత ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన కూలి - ముగిసిన సమ్మె

నవతెలంగాణ - సిరిసిల్ల : తీన్ తార్ వస్త్రం తయారు చేసే ఆసాములు, కార్మికుల కూలీ పెంచాలని చేపట్టిన సమ్మె, యజమానుల కూలీ పెంపుతో ముగిసింది. ప్రభుత్వ ఆర్డర్ తీన్ తార్ వస్త్రాన్ని తయారు చేసే, ఆసాముల, కార్మికుల కూలీ పెంచి, సబ్సిడీ అందించాలనే డిమాండ్‌తో ఆసాములు, కార్మికులతో సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనతో యజమానులు దిగివచ్చి, మంగళవారం ఆసాములు, కార్మికులతో చర్చలు జరిపారు. ఈ చర్చల్లో తీన్‌తార్ వస్త్రానికి సంబంధించి పవర్లూమ్ కార్మికులకు మీటర్‌కు 2-75పైసల కూలి, ఆసాములకు మీటర్‌కు 6-25పైసల కూలి పెంచినట్లు నిర్ణయించారు. వీటితోపాటు ఆసాములకు రావలసిన డాబీ, పింజర సబ్సిడీని వచ్చే 2023బతుకమ్మ చీరల ఆర్డర్లు వరకు అందించేలా చర్యలు తీసుకుంటామని, పవర్లూమ్ కార్మికులకు రావలసిన 10శాతం యారన్ సబ్సిడీ కార్మికుల ఉత్పత్తి వివరాలను 15రోజులలోపు చేనేత జౌళిశాఖ అధికారులకు అందజేస్తామని యజమానులు హామీ ఇవ్వడంతో సమ్మె విరమిస్తున్నట్లు ఆసాములు, కార్మికులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మూషం రమేష్, ఆసాముల సంఘం నాయకులు సిరిసిల్ల రవీందర్ మాట్లాడుతూ, ఆసాములకు కూలి పెంచిన అసోసియేషన్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. చర్చలలో జీందం చక్రపాణి, మంచే శ్రీనివాస్, యజమానుల సంఘం నాయకులు మండల సత్యం, యేల్దంది దేవదాస్, గోవిందు రవి, దూడం శంకర్, కార్మిక సంఘం నాయకులు కోడం రమణ, గుండు రమేష్, శ్రీపతి మునిందర్, సబ్బని చంద్రకాంత్ ఆసాముల సంఘం నాయకులు చేరాల అశోక్, మండల రాజు, పోరండ్ల శ్రీనివాస్, నరేష్, రాజేశం పాల్గొన్నారు.

జిల్లాలు మారినవారికి బదిలీల్లో అవకాశం కల్పించాలి

టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ డిమాండ్

నవతెలంగాణ - తంగళ్ళపల్లి : జిల్లాలు మారిన వారికి పాత స్టేషన్ పాయింట్లు పరిగణించి బదిలీల్లో అవకాశాలు కల్పించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అడెపు శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తంగళ్లపల్లి మండల కేంద్రం లో మంగళవారం టిఎస్ యుటిఎఫ్ తంగళ్లపల్లి మండల శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 317 జీఎం అమలులో భాగంగా అనేక మంది ఉపాధ్యాయులు నూతన జిల్లాలకు కేటాయించడం జరిగిందన్నారు. వారికి కొత్త జిల్లాలో పాఠశాలలను కేటాయించే సమయంలో ఆయా జిల్లాల్లో ఉన్న మొత్తం ఖాళీలను చూపించలేదని ఆరోపించారు. కేవలం జిల్లాలో ఖాళీగా ఉన్న మారుమూల స్థానాలను మాత్రమే చూపించారని మండిపడ్డారు.పాఠశాల కేటాయింపు సమయంలో వారి పాత స్టేషన్ పాయింట్లను పరిగణించకుండా కేవలం సర్వీస్ సీనియారిటీ ప్రకారం కౌన్సెలింగ్ నిర్వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఉన్న ఖాళీల్లో కొన్ని పట్టణ ప్రాంతాల పాఠశాలలను స్పౌజ్,ఇతర ప్రిఫరెన్సియల్ అభ్యర్థులు, సీనియర్లు దక్కించుకున్నారన్నారు. దీంతో పాత జిల్లాల్లో ఒకే పాఠశాలలో 10 సంవత్సరాలు పని చేసిన వారు సైతం నూతన జిల్లాలో సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చింది ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత బదిలీల్లో 317 ద్వారా కొత్త జిల్లాలకు వచ్చిన వారికి పాత స్కూల్ స్టేషన్ పాయింట్లను ఇస్తూ బదిలీలకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశం లో జిల్లా బాధ్యులు రవీందర్, మధుసూదన్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, వెంకటేశం, నాగరాజు,మండల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయిలు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ - తంగళ్ళపల్లి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిడ్ మానేరు ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగుకు నీరందుతుందని ప్రభుత్వం నిర్మిస్తే ఓ కాంట్రాక్టర్ మట్టిని తవ్వుతూ మళ్లీ ప్రాజెక్టులోనే పారబోయిస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు ఆరోపించారు. మిడ్ మానేరు ప్రాజెక్టు అదనపు టిఎంసి కోసం తవ్వుతున్న కాలువ నుండి తీస్తున్న మట్టిని తిరిగి మళ్లీ మిడ్ మానేరు ప్రాజెక్టులోనే కాంట్రాక్టర్ పారబోయిస్తున్నాడని వచ్చిన ఆరోపణల ప్రాంతాన్ని సీపీఐ బృందం ఆ ప్రదేశాన్ని మంగళవారం సందర్శించింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ మిడ్ మానేరు అదనపు ప్రాజెక్ట్ అదనపు టీఎంసీ కోసం కాలువను కాంట్రాక్టర్ తవ్విస్తున్నారు.మట్టి నీ దూరం తరలించకుండ ప్రాజెక్ట్ పరిధిలోని చీర్లవంచ ఓగులపూర్ ప్రాంత పరిధిలోని నీటి లో పారపోస్తున్నారని మండిపడ్డారు. ప్రాజెక్ట్ నీటి స్టోరేజ్ సామర్థ్యం తగ్గి ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు.తెలంగాణ వరప్రధాయినిగా ప్రభుత్వం మిడ్ మానేరు ను నిర్మిస్తే కాంట్రాక్టర్ మట్టిని తెచ్చి ప్రాజెక్ట్ లో పోయడమెంటని ప్రశ్నించారు. ప్రభుత్వం కానీ, అధికారులు కానీ పట్టనట్టు వ్యవహరించడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే అట్టి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ను కలిసి ఈ విషయం పై మెమొరాండం అందజేయడం జరుగుతుందని తెలిపారు. కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోని పక్షం లో రైతాంగాన్ని ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. సందర్శించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంచకట్ల రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సోమ నాగరాజు, సిపిఐ సీనియర్ నాయకులు జంగాపల్లి లచ్చయ్య ఉన్నారు.

పంచాయితీ సిబ్బందికి కలెక్టర్ అభినందన

నవతెలంగాణ - కొనరావుపేట : కోనరావుపేట గ్రామ పంచాయితీ సిబ్బందిని పాలకవర్గాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ జయంత్ అభినందించారు. మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణలో కంపోస్ట్ యార్డు ద్వారా తయారు చేసిన సేంద్రీయ ఎరువును రైతులకు విక్రయిస్తున్నామని గ్రామ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కంపోస్ట్ ద్వారా సేంద్రీయ ఎరువు తయారు చేయడం వల్ల రైతులకు లాభం జరగడంతోపాటు గ్రామ పంచాయితీకి ఆదాయం వస్తుందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. ఈ సందర్భంగా సేంద్రీయ ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు గ్రామపంచాయతీ పాలకవర్గం సిబ్బందిని అభినందించారు.

మృతుడి కుటుంబానికి కాలనీవాసుల చేయూత

నవతెలంగాణ - సుల్తానాబాద్ : సుల్తానాబాద్ పట్టణంలోని గాంధీ నగర్‌కు చెందిన పూర్ణచందర్ ఇటీవల కరెంట్ షాక్‌తో మృతి చెందగా కాలనీవాసులు రూ.50వేలు సేకరించారు. ట్రాలీ అసోసియేషన్ సభ్యులు రూ.10వేలు, గాంధీ నగర్‌కు చెందిన అల్లం సత్యనారాయణ దంపతులు రూ.12 వేలు ఇవ్వగా.. మొత్తం రూపాయలను బాండు ద్వారా మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనుమాల అరుణ బాపూరావు, మాజీ వార్డు సభ్యురాలు మేడి విజయ శ్రీనివాస్, ఆదర్శ యూత్ సభ్యులు ఉన్నారు.

మెగా వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి

పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : పట్టణంలోని ట్రినిటీ ప్రైమరీ స్కూల్లో సన్ షైన్ హాస్పిటల్ సహకారంతో నిర్వహిస్తున్న మల్టీ స్పెషాలిటీ ఉచిత వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం బ్రోచర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సన్ షైన్ హాస్పిటల్ కరీంనగర్ వారి సహకారంతో పెద్దపల్లి పట్టణంలోని ట్రినిటీ ప్రైమరీ స్కూల్‌లో ఈనెల 22న ఉదయం 10 గంటల నుండి ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభమవుతుందన్నారు. ఈ శిబిరంలో మల్టీ స్పెషాలిటీ డాక్టర్స్ కార్డియాలజీ, ఆర్థోపెడిక్, పీడియాట్రీషియన్, డెంటిస్ట్, ఎండి జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్, ఆప్తమాలజిస్ట్, ఇతర రుగ్మతలకు సంబంధించిన స్పెషాలిటీ డాక్టర్స్ పెద్దపల్లికి విచ్చేసి ప్రజలకు ఉచితంగా పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందిస్తారన్నారు. ఈ శిబిరంలో రాండమ్ బ్లడ్ షుగర్, బీపీ, బ్లడ్ గ్రూపింగ్, ఈసీజీ, 2డీ ఎకో ఉచితంగా పరీక్షలు చేస్తామన్నారు. డాక్టర్లు రాసిన మందులు ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సన్ షైన్ హాస్పిటల్ సీఈవో డాక్టర్ సురేష్, హెల్త్ క్యాంప్ ఆర్గనైజర్స్ ఇంజనీరింగ్ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ సయ్యద్ అజీజ్,లైసెట్టి బిక్షపతి, చొప్పరి వంశీ పాల్గొన్నారు.

మడ్డి సాయికిషోర్‌గౌడ్‌కు ఐకాన్ అవార్డు

నవతెలంగాణ - సుల్తానాబాద్ రూరల్ : సుల్తానాబాద్ మండలంలోని ఐతరాజపల్లి గ్రామానికి చెందినవై కే ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడ్డి సాయికిషోర్ గౌడ్ కువివేకానంద జాతీయస్థాయి ఐకాన్ అవార్డును హైదరాబాద్ సెంట్రల్ ఏసీపీ రామదాసు అందచేశారు. హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న వారికి అవార్డుల ప్రధానం చేశారు.

చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలి

హమాలీ సంఘం జిల్లా అధ్యక్షులు సావన పెల్లి రాములు

నవతెలంగాణ - ఇల్లంతకుంట : మండలంలోని ముస్కాన్ పేటలో హమాలీ సంఘం ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు రాములు మాట్లాడుతూ 23న కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా ఉంటుందన్నారు. కార్మికులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాములు కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక కోడ్‌లను రద్దు చేసి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో పనిచేస్తున్న హమాలీలకు కూలి రేట్లు నిర్ణయించి ప్రభుత్వమే చెల్లించాలన్నారు. హమాలీలకు హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, తదితర డిమాండ్లతో కలెక్టరేట్ ఎదుటు ధర్నా జరుగుతుందని జిల్లా నలుమూల నుంచి హమాలీ కార్మికులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంజి, రమేష్, కనకయ్య, నాగరాజు, హరీష్, సంపత్, వంశీ, ప్రభాకర్ పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

నవతెలంగాణ - కొనరావుపేట : కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్లాక్ జయంతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమ డ్రై రన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఏర్పాటు చేసిన కౌంటర్ల ను సందర్శించి కౌంటర్ వారీగా వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, క్యాంపుకు వచ్చే ప్రజల కోసం కుర్చీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 26 బృందాలతో కంటి వెలుగు క్యాంపులు ఈ నెల 19నుంచి ప్రారంభిస్తామని తెలిపారు. ఈరోజు డ్రై రన్ నిర్వహించడం ద్వారా క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే దానికి పరిష్కారం చూపేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాలలో క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. క్యాంపులు గ్రామాల్లో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తామని, క్యాంపుకు వచ్చే ప్రజలు తమ వెంట ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు, మొబైల్ నెంబర్ తప్పనిసరిగా తీసుకురావాలని, వీరి వివరాలు మొత్తం ఆన్ లైన్‌లో నిక్షిప్తంగా పొందుపరుస్తామన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా.సుమన్ మోహన్ రావు, ఎంపీడీఓ రామకష్ణ, తహశీల్దార్ నరేందర్, ఎంపీటీసీ దేవరకొండ నరసింహ చారి



ఉపసర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - జూలపల్లి : జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, టీబి ప్రోగ్రాం అధికారి వీరిద్దరూ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంటి వెలుగు కరపత్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్ రెడ్డి,ఎంపీడీవో వేణుగోపాలరావు, ఎంపీ ఓ కిరణ్,సర్పంచ్ నర్సింగ్ యాదవ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-బోయినిపల్లి : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బోయినిపల్లి జడ్పిటిసి కత్తెరపాక ఉమా కొండయ్య అన్నారు. బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామ రైతు వేదికలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించి ట్రయల్ రన్ నిర్వహించి వైద్యులకు పలు సూచనలు చేశారు. అనంతరం జెడ్పీటీసీ కత్తెరపాక ఉమా కొండయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం రేపు ఖమ్మంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన తరువాత మండలంలోని ప్రాథమిక వైద్య కేంద్రాలలో ప్రారంభిస్తామన్నారు. అనంతరం పోస్టర్ అవిస్కరించారు.

నవతెలంగాణ - ఇల్లంతకుంట : ఇల్లంతకుంటలో బుధవారం ప్రారంభమయ్యే కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలని డాక్టర్లు శరణ్య, రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం కంటి వెలుగు కార్యక్రమం డ్రై రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ రవికాంత్, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య స్థానిక సర్పంచ్ భాగ్యలక్ష్మి బాలరాజు, హెచ్‌ఈవో ఖుద్దూస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - వీర్నపల్లి : కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంపీపీ మాలోతు భూల పేర్కొన్నారు. వీర్నపల్లి మండలం కేంద్రంలో చేపట్టనున్న రెండవ విడుత కంటి వెలుగు కార్యక్రమం అధికారులు ప్రజా ప్రతినిధుల తో కలిసి ఏర్పాట్లు పరిశీలించి మండల ప్రజలు కంటి వెలుగు కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మల్లేశం, తహసీల్దార్ తాఫజుల్ హుసేన్, ఎంపీడీవో నరేష్, ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రవి, బంజార సంఘం జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు కళా, ముదిరాజ్ మండల అధ్యక్షుడు లింబాద్రి పాల్గొన్నారు.

గడిలా పాలనను అంతంచేయాలి

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ - బోయినిపల్లి : మండలంలోని పలు గ్రామాల్లో బిఎస్పీ రాజ్యాధికార రెండవ విడత యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. బహుజన జాతులను ఏకం చేసి బహుజన రాజ్యం తీసుకరవడానికే బిఎస్పీ పోరాడుతుందని తెలిపారు. ఓటును అమ్ముకుని బహుజనులు రాజ్యాధికారాన్ని దూరం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గడీల పాలనను అంతం చేసి బహుజనుల రాజ్యం సాధించే దిశగా ప్రజలు కష్టపడాలని పిలుపునిచ్చారు. మండలంలోని గురుకుల పాఠశాలను వేములవాడకు తరలించడంలో అధికార పార్టీ నాయకులు విఫలమయ్యారని విమర్శించారు. మిడ్ మానేరు లో యువత ఉపాధి లేకుండా ఉన్నా అధికార పార్టీ నేతలు నిమ్మకునిరుఎత్తినట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బహుజన రాజ్యంలో అన్ని కులాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. అనంతరం బోయినిపల్లి మండల కేంద్రంలో బీఎస్పీ పార్టీ కార్యాలయంలో ప్రారంభించి పలు గ్రామాల్లో బీఎస్పీ జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ్‌లు కొనుకటి శేఖర్,మంద రవి,జిల్లా అధ్యక్షుడు నల్లల శ్రీనివాస్, కోశాధికారి కంపెల్లి రాజు, అసెంబ్లీ అధ్యక్షుడు మహంకాళి తిరుపతి,మహిళ కో కన్వీనర్ ఇరుగురాల స్వప్న, జోనల్ కన్వీనర్ స్వరూప, నాయకులు అలువల అజేయి, పెగ్గర్ల మహేందర్,బొడ్డు రాజలింగం పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం

- అధికారిక కార్యక్రమాల్లో సమాచారం ఇవ్వట్లేదని సర్పంచ్‌లు ఆందోళన
- మిషన్ భగీరథ నీటి సరఫరా పై అధికారులను నిలదీసిన సభ్యులు
- సమాధానాలు దాటవేసిన ఎంపీడీఓ



నవతెలంగాణ - రామగిరి : రామగిరి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా జరిగింది. ముందుగా సమావేశానికి అధికార ఎంపీటీసీలు పెద్దంపేట ఎంపీటీసీ కామ శ్రీనివాస్ ఒక్కరు మినహా ఎవరు హాజరు కాలేదు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నలుగురు ఎంపీటీసీలు ముందుగా వాకౌట్ చేశారు. అనంతరం సంతకాలు చేసి సభ నడవడానికి ప్రయత్నించారు. సభ నడవడానికి ముందే మండలంలోని లొంక కేసారం గ్రామ సర్పంచ్ ఎండి మంజూర్ సర్పంచులకు, ఎంపీటీసీలకు అధికారులు ఏ కార్యక్రమం చేసిన సమాచారం ఇవ్వడం లేదని తమ గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని ఎంపీపీ, ఎంపీడీఓ సందర్శించి గ్రామ సర్పంచ్‌కి సమాచారం ఇవ్వడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో ఎంపీడీఓ ఇనుముల రమేష్ సమావేశం జరుగుతూ ఉంటే సమాధానాలు చెప్తామని అనగా పాత్రికేయులు కల్పించుకొని స్థానిక సర్పంచికి తెలియకుండా కార్యక్రమాలు నిర్వహించడం ఏంటని వెంటనే ఎంపీడీఓను ప్రశ్నించగా, మీ ఇష్టం ఉన్నది రాసుకోండి మీరు ఇక్కడ ప్రశ్నలు అడగడానికి వీల్లేదని దురుసుగా సమాధానం చెప్పాడు. దీంతో వెంటనే సర్పంచ్ మంజూర్ ఎవరు అడిగితే వారిపై దురుసుగా సమాధానం చెప్తారా సర్పంచులు మీ కంటికి కనబడడం లేదా? దళిత బంధు విషయంలో ఎంతమంది దగ్గర ఎన్ని డబ్బులు తీసుకొని మంజూరు చేశారని, ఈ విషయం బహిర్గతం కావాలని పింఛన్ల విషయం కూడా బయటికి రావాలన్నారు. పింఛన్ కార్డులు ఇచ్చి ఎంక్వైరీ పేరిట తీసివేశారని ముందుగా ఎందుకు ఇచ్చారు. తర్వాత ఎందుకు తీసివేశారు అని ప్రశ్నించారు. వీటికి ఎంపీడీఓ ఎలాంటి సమాధానం ఇవ్వలేదు అదేవిధంగా సమావేశంలో ఆదివారం పేట, పన్నూర్, రాజాపూర్ సర్పంచుల మైదం కుమార్ అల్లం పద్మ తిరుపతి, పాశం ఓదెలు మిషన్ భగీరథ నీటి గురించి మాట్లాడుతూ, నీరు సరిగ్గా రావడంలేదని తామే డంపింగ్ చేస్తున్నామని, సర్పంచులు ప్రశ్నించగా సంబంధిత అధికారి త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చల్లా రామ్మోహన్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి అరవింద్, ఐకెపి ఏపిఎం గొట్టే స్వరూపారాణి, ఎన్పీడీసీఎల్ సబ్ ఇంజనీర్ సతీష్, ఎంపీఓ కాటం భాస్కర్ జడ్పిటిసి మేదరవేణి శారద కుమార్ యాదవ్, పి.ఎ.సిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, సర్పంచులు రామగిరి లావణ్య నాగరాజు,బుర్ర పద్మ శంకర్ గౌడ్,గంట పద్మ వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు.

పేరుకే జనరల్ బాడీ సమావేశం : కొప్పుల గణపతి ఎంపీటీసీ పన్నూర్

ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకే సమస్యలు పరిష్కరించ పరిష్కరించడం కోసం సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నారు. నిజానికి ఏ సమస్యలు పరిష్కరించడం లేదు. నిధులున్నా వినియోగించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సంక్షేమ పథకాలు అమలు చేయాలి.

ఈ సమావేశాలతో ఎవరికి లాభం : కొట్టే సందీప్, ఎంపీటీసీ కల్వచర్ల

ఈ సమావేశాల వల్ల ఎవరికి లాభం. ఎంపిటిసిలు ఉత్సవ విగ్రహాలుగా నిధులు లేక మిగిలిపోతున్నారు. ఓ పక్క ప్రభుత్వం నిధులు ఉన్నాయని చెబుతుంటే అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. అధికారులు ఇకనైనా ఇలాంటి పద్ధతి మార్చుకోవాలి.

సొంతగడ్డపై భారత్ గర్జించే పులి. ఇది టెస్టు క్రికెట్‌కు మాత్రమే పరిమితం కాదు. వన్డే ఫార్మాట్‌లోనూ టీమ్ ఇండియా అదే దూకుడు చూపిస్తుంది. 2010 ఆరంభం నుంచి భారత్ స్వదేశంలో 25 ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడగా, ఏకంగా 22 సిరీస్‌లు సొంతం చేసుకుంది. 2023 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ ఏడాదిలో ఈ రికార్డుకు మరింత ప్రత్యేకత సంతరించుకుంది. మిషన్ వరల్డ్‌కప్ దిశగా సాగుతున్న టీమ్ ఇండియా కొత్త ఏడాదిని 3-0 క్లీన్‌స్వీప్‌తో మొదలెట్టింది. వన్డే క్రికెట్ చరిత్రలోనే అతిపెద్ద విజయంతో ఊపుమీదున్న రోహిత్‌సేన.. నేడు న్యూజిలాండ్ సవాల్‌కు సిద్ధం కానుంది. హైదరాబాద్ వేదికగా భారత్, న్యూజిలాండ్ తొలి వన్డే నేడు.



ఇక కివీస్ సవాల్

- సొంతగడ్డపై భారత్‌కు మరో పరీక్ష
- హైదరాబాద్‌లో తొలి వన్డే నేడు

మధ్యాహ్నం 1.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..



నవతెలంగాణ-హైదరాబాద్

ఐసీసీ 2023 వన్డే వరల్డ్‌కప్ ఏడాదిలో భారత్ మరో పరీక్ష ఎదుర్కొనుంది. శ్రీలంకను చిత్తుగా ఓడించి సిరీస్ క్లీన్‌స్వీప్ చేసిన భారత్‌కు హైదరాబాద్ కాస్త కఠిన సవాల్ ఎదురు కానుంది. స్వదేశంలో ఎదురులేని రికార్డులున్న భారత్‌పై 2016, 2017 వన్డే సిరీస్‌లను నిర్ణయాత్మక మ్యాచ్ వరకూ తీసుకెళ్లిన న్యూజిలాండ్.. ఇటీవల పాకిస్థాన్‌పై 2-1 వన్డే సిరీస్ విజయంతో భారత్‌లో అడుగుపెట్టింది. ఇటు భారత్, అటు న్యూజిలాండ్ తాజా విజయాల జోరు మీదున్నాయి. ఐసీసీ వరల్డ్ నం.1 వన్డే జట్టు న్యూజిలాండ్‌ను ఎదుర్కొనేందుకు ఐసీసీ వరల్డ్ నం.2 వన్డే జట్టు భారత్ రంగం సిద్ధం చేసుకుంది. సొంతగడ్డపై భారత్ విసిరే పంజాను న్యూజిలాండ్ తట్టుకోగలదా? చూడాలి.

మెరిసేందుకు ఓ అవకాశం! :

భారత్ ఇటీవల రెండు భారీ విజయాలు సాధించింది. శ్రీలంకపై తొలుత బ్యాటింగ్ చేసిన రెండు మ్యాచుల్లోనూ వరుసగా 373, 390 పరుగుల భారీ స్కోర్లు నమోదు చేసింది. ఈ రెండు సందర్భాల్లానూ సూపర్‌స్టార్ విరాట్ కోహ్లి శతక మోత మోగించాడు. వ్యక్తిగత కారణాల రీత్యా కెఎల్ రాహుల్, అక్షర్ పటేల్ న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు దూరంగా ఉన్నారు. దీంతో ఈ ఇద్దరి స్థానంలో తుది జట్టులోకి రానున్న క్రికెటర్లు అవకాశం సద్వినియోగం చేసుకునే పనిలో ఉన్నారు. 2023 వరల్డ్‌కప్‌కు రోహిత్ శర్మకు తోడుగా శుభ్‌మన్ గిల్ ఓపెనింగ్ చేస్తాడని జట్టు మేనేజ్‌మెంట్ ఓ స్పష్టతతో ఉంది. దీంతో ఆడిన చివరి వన్డేల్లో ద్వి శతకం సాధించిన ఇషాన్ కిషన్ బెంచ్‌పై కూర్చున్నాడు. కెఎల్ రాహుల్ స్థానంలో కిషన్ నేడు తుది జట్టులోకి రానున్నాడు. వికెట్ కీపింగ్‌తో పాటు మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ అవకాశం దక్కించుకోనున్నాడు. వన్డే తుది జట్టులో చోటు కోసం మెగా ట్రయల్‌తో పాటు ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌కు ప్రథమ ప్రాధాన్య వికెట్ కీపర్‌గా నిలిచేందుకు కిషన్ ఆట సాగనుంది. అక్షర్ పటేల్ స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ తుది జట్టులోకి రానున్నాడు. బెంచ్‌కు పరిమితమైన వాషింగ్టన్ సుందర్ కివీస్‌పై సత్తా చాటేందుకు ఎదురు చూస్తున్నాడు. ఇక శ్రేయస్ అయ్యర్‌కు గాయం కావటంతో అనూహ్యంగా వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. అతడి స్థానంలో టీ20 మొనగాడు సూర్యకుమార్ యాదవ్ తుది జట్టులోకి రావటం లాంఛనమే. 50 ఓవర్ల ఫార్మాట్‌లో తనదైన శైలి చూపించేందుకు సూర్యకుమార్ సిద్ధంగానే ఉన్నాడు. టాప్ ఆర్డర్‌లో విరాట్ కోహ్లి, శుభ్‌మన్ గిల్ ఫామ్‌లోకి రాగా.. కెప్టెన్ రోహిత్ శర్మ తనదైన ఇన్నింగ్స్ బాకీ పడ్డాడు. కివీస్‌పై వన్డేల్లో నాయకుడు ఫామ్‌లోకి వస్తే భారత్‌కు ఇక పరుగుల పండగే. బౌలింగ్ విభాగంలో భారత్ ముగ్గురు పేసర్లకు తోడు హార్దిక్ పాండ్యను బరిలోకి దింపనుంది. స్పిన్ పిచ్‌పై వాషింగ్టన్ సుందర్‌కు తోడు కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్‌లలో ఒకరు లేదా ఇద్దరూ బరిలోకి దిగే అవకాశం కనిపిస్తోంది. మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమిలతో కలిసి యువ స్పీడ్‌గన్ ఉమ్రాన్ మాలిక్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నాడు. లోకల్ హీరో మహ్మద్ సిరాజ్‌పై తొలి వన్డేలో ప్రత్యేక ఫోకస్ ఉండనుంది.

కివీస్ నిలిచేనా?! : వైట్‌బాల్ ఫార్మాట్‌లో న్యూజిలాండ్ ఎప్పుడూ బలమైన జట్టే. కానీ కెప్టెన్ కేన్ విలియమ్సన్, స్టార్ పేసర్ ట్రెంట్ బౌల్ట్, టిమ్ సౌథీలు లేకుండానే ఆ జట్టు భారత్‌లో అడుగుపెట్టింది. గాయంతో ఇశ్ సోధి తొలి వన్డేకు దూరమయ్యాడు. గ్లెన్ ఫిలిప్స్ తీవ్ర జ్వరం నుంచి కోలుకోవటం పర్యాటక జట్టు శిబిరంలో కాస్త ఊరట. బ్యాటింగ్ విభాగంలో కేన్ విలియమ్సన్, బౌలింగ్ విభాగంలో బౌల్ట్, సౌథీ స్థానాలు భర్తీ చేయటమే కివీస్‌కు అసలు సమస్య. భారత్‌ను సొంతగడ్డపై ఇరకాటంలో పడేయటం కివీస్‌కు బాగా తెలుసు. ఉపఖండ పరిస్థితుల్లోనూ భారత్‌పై విజయం సాధించవచ్చని ఇటీవల బంగ్లాదేశ్ నిరూపించింది. ఎటాకింగ్ స్పిన్ దళంతో భారత్‌పై పైచేయి సాధించవచ్చని న్యూజిలాండ్‌కు తెలుసు. కానీ హైదరాబాద్ వన్డేలో ఆ జట్టు ముగ్గురు స్పిన్నర్లను బరిలోకి దింపలేని స్థితి. ఇశ్ సోధి మోకాలి గాయానికి గురవటంతో ఇద్దరు స్పిన్నర్లతోనే ఆడనుంది.

ఇక కెప్టెన్ టామ్ లేథమ్ న్యూజిలాండ్‌కు అతిపెద్ద బలం. భారత్‌పై టామ్ లేథమ్‌కు మంచి రికార్డుంది. భారత్‌పై 17 వన్డే ఇన్నింగ్స్‌ల్లో 65.07 సగటుతో, 98.93 స్ట్రయిక్‌రేట్‌తో లేథమ్ పరుగులు పిండుకున్నాడు. భారత్‌పై చివరగా ఆడిన వన్డేలోనూ 104 బంతుల్లో అజేయంగా 145 పరుగులు సాధించాడు. ఆ ఫామ్‌ను కొనసాగించాలని లేథమ్ భావిస్తున్నాడు. విలియమ్సన్ లేని వేళ లేథమ్ బ్యాటింగ్ విభాగంలో మరింత బాధ్యత తీసుకోవాల్సి ఉంది. ఇతర బ్యాటర్లకు భారత్‌లో ఆడిన అనుభవం లేదు. ఇది ఆ జట్టుకు ప్రతికూలం. కానీ ఫిన్ అలెన్, డెవాన్ కాన్వే, హెన్రీ నికోల్స్, మార్క్ చాప్‌మన్, డార్లీ మిచెల్ ప్రతిభావంతులు. గ్లెన్ ఫిలిప్స్ ప్రమాదకర ఆటగాడు. పాకిస్థాన్‌పై ఆడిన అనుభవంతో భారత్‌లోనూ మెరిసేందుకు ఎదురుచూస్తున్నారు. బౌలింగ్ విభాగంలో లాకీ ఫెర్గుసన్ కివీస్‌ను నడిపించనున్నాడు. 2023 వన్డే వరల్డ్‌కప్ ముంగిట భారత్‌తో సిరీస్‌లో ఫలితంతో సంబంధం లేకుండా విలువైన అనుభవం గడించటంపైనే న్యూజిలాండ్ ఎక్కువగా దృష్టి సారించినట్టు కనిపిస్తోంది!.

పిచ్, వాతావరణం : రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఇప్పటివరకు ఆరు వన్డేలు జరిగాయి. గణాంకాల ప్రకారం ఆ ఆరు వన్డేల్లోనూ స్పిన్నర్లు చక్రం తిప్పారు. చివరగా 2019లో ఆస్ట్రేలియాతో వన్డేలోనూ భారత స్పిన్నర్లు కుల్దీప్, జడేజా, కేదార్‌లు మెరవటంతో కంగారూలు స్వల్ప స్కోరుకే పరిమితం అయ్యారు. ఇక్కడ స్పిన్నర్ల సగటు 38.70, ఎకానమీ 4.96. పేసర్ల సగటు 40.84 కాగా ఎకానమీ 5.74గా ఉంది. నేడు భారత్, న్యూజిలాండ్ వన్డేలోనూ స్పిన్ కీలక పాత్ర పోషించనుంది. తొలి వన్డేకు వాతావరణం అనుకూలంగా ఉంది. మధ్యాహ్నం ఉష్ణోగ్రతలు 31 డిగ్రీల సెల్సియస్ ఉండనుంగా.. రెండో ఇన్నింగ్స్ సమయానికి ఆహ్లాదకరంగా ఉండనుంది. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునేందుకు మొగ్గుచూపవచ్చు.



తుది జట్లు (అంచనా) :

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్/ యుజ్వేంద్ర చాహల్, మహ్మద్ షమి, మహ్మద్ సిరాజ్, ఉమ్రాన్ మాలిక్.

న్యూజిలాండ్ : ఫిన్ అలెన్, డెవాన్ కాన్వే, మార్క్ చాప్‌మాన్/హెన్రీ నికోల్స్, డార్లీ మిచెల్, టామ్ లేథమ్ (కెప్టెన్, వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్, మైకల్ బ్రాస్‌వెల్, మిచెల్ శాంట్నర్, హెన్రీ సిప్లే, జాకబ్ డఫ్ఫీ, లాకీ ఫెర్గుసన్.

వన్డేల్లో వేగంగా వెయ్యి పరుగులు సాధించిన భారత బ్యాటర్లుగా కోహ్లి, ధావన్ సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నారు. 1000 పరుగులకు ఆ ఇద్దరు 24 ఇన్నింగ్స్‌లు ఆడారు. ఆ రికార్డును తిరగరాసేందుకు శుభ్‌మన్ గిల్‌కు అవకాశం ఉంది. 18 ఇన్నింగ్స్‌ల్లో గిల్ 894 పరుగులు చేశాడు. మరో 106 పరుగులు సాధిస్తే గిల్ ఈ ఘనత దక్కించుకోనున్నాడు.

2022 ఆరంభం నుంచి ఐసీసీ శాశ్వత సభ్య దేశాల బౌలర్లలో అత్యధిక వికెట్లు కూల్చిన బౌలర్‌గా హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ కొనసాగుతున్నాడు. ఈ సమయంలో సిరాజ్ 19.87 సగటుతో 33 వికెట్లు పడగొట్టాడు. నేడు సొంతగడ్డపై సిరాజ్ మరో మెరుపు ప్రదర్శనపై కన్నేశాడు.

అయ్యర్ అవుట్



న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు భారత మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ దూరమయ్యాడు. తిరువనంతపురంలో శ్రీలంకతో మూడో వన్డేలో శ్రేయస్ అయ్యర్ వెన్నుపూస గాయానికి గురయ్యాడు. నొప్పి ఉందంటూ శ్రేయస్ జట్టు ఫిజియోకు ఫిర్యాదు చేయగా.. తదుపరి పరీక్షలు, చికిత్స, రిహాబిలిటేషన్ నిమిత్తం శ్రేయస్ అయ్యర్‌ను బెంగళూర్‌లోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)కు పంపించారు. శ్రేయస్ అయ్యర్ స్థానంలో ఐపీఎల్, దేశవాళీ క్రికెట్‌లో రాణించిన రజత్ పటీదార్‌ను బీసీసీఐ ఆల్ ఇండియా సీనియర్ సెలక్షన్ కమిటీ ఎంపిక చేసింది.

సింధు పరాజయం

- ఇండియా ఓపెన్ సిరీస్



న్యూఢిల్లీ : భారత స్టార్ షట్లర్ పి.వి సింధు ఇండియా ఓపెన్ నుంచి నిష్క్రమించింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో 14-21, 20-22తో థాయ్‌లాండ్ షట్లర్ సుపనిద చేతిలో పరాజయం పాలైంది. వెటరన్ షట్లర్ సైనా నెహ్వాల్ 21-17, 12-21, 21-19తో డెన్మార్క్ అమ్మాయి బ్లిచ్‌ఫెడ్‌పై గెలుపొం దింది. మెన్స్ సింగిల్స్‌లో యువ షట్లర్ లక్ష్యసేన్ 21-14, 21-15తో వరుస గేముల్లో సహచర షట్లర్ హెచ్.ఎస్ ప్రణయ్‌పై గెలు పొందాడు. మెన్స్ డబుల్స్‌లో సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్ శెట్టి జోడీ 21-13, 21-15తో స్కాట్లాండ్ జోడీపై వరుస గేముల్లో విజయం సాధించారు. మహిళల డబుల్స్‌లో శృతి మిశ్రా, సిక్కి రెడ్డి జంట 17-21, 19-21తో తొలి రౌండ్లోనే పరాజయం పాలైంది.

జకోవిచ్ శుభారంభం



- ఆస్ట్రేలియన్ ఓపెన్ 2023

మెల్‌బోర్న్ : తొమ్మిదిస్లారు చాంపియన్ నొవాక్ జకోవిచ్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో శుభారంభం చేశాడు. గత ఏడాది హైడ్రామా అనంతరం ఆస్ట్రేలియా ఓపెన్‌లో తొలిసారి ఆడుతున్న జకోవిచ్ మెన్స్ సింగిల్స్‌లో తొలి రౌండ్లో స్పెయిన్ ఆటగాడిపై వరుస సెట్లలో అలవోక విజయం నమోదు చేశాడు. 6-3, 6-4, 6-0తో రాబర్లో కార్బెల్లాస్ బేనా (స్పెయిన్)ను చిత్తుగా ఓడించాడు. తొలి రెండు సెట్లలో ప్రత్యర్థికి గేములు కోల్పోయినా.. చివరి సెట్‌లో ఏకపక్ష విజయం నమోదు చేశాడు. బ్రిటన్ స్టార్ ఆండీ ముర్రే ఓటమి నుంచి గట్టెక్కాడు. ఇటలీ ఆటగాడు బెరాటినిపై తొలి రెండు సెట్లను 6-3, 6-3తో నెగ్గిన ముర్రే.. తర్వా తి రెండు సెట్లను 4-6, 6-7(7-9)తో చేజార్చు కున్నాడు. నిర్ణయాత్మక ఐదో సెట్‌ను 7-6(10-6)తో టైబ్రేకర్‌లో గెలుపొందిన ముర్రే తర్వాతి రౌండ్‌కు చేరుకున్నాడు. మెల్‌బోర్న్‌లో వేడి గాలుల కారణంగా మంగళవారం జరగాల్సిన చాలా మ్యాచులు మధ్యలో నిలిచిపోగా, మరికొన్ని మ్యాచులను రీ షెడ్యూల్ చేశారు.

హైదరాబాద్ తడబాటు

- మహారాష్ట్రతో రంజీ మ్యాచ్

పుణె : రంజీ ట్రోఫీలో హైదరాబాద్ చెత్త ప్రదర్శన కొనసాగుతోంది. మహారాష్ట్రతో రంజీ మ్యాచ్‌లో హైదరాబాద్ వెను కంజలో కొనసాగుతోంది. తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న మహారాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు దిశగా సాగుతోంది. నౌషద్ షేక్ (145 నాటౌట్) అజేయ శతకంతో మహారాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో తొలి రోజు ఆట ముగిసే సమయానికి 353/5 పరుగుల వద్ద నిలిచింది. ఆశయ్ పాల్కర్ (61 నాటౌట్) అజేయంగా ఆడుతు న్నాడు. హైదరాబాద్ బౌలర్లలో కార్తికేయ మూడు, రవితేజ రెండు వికెట్లు పడగొట్టారు.

భారీ కోల్‌కతా సెట్‌లో భోళాశంకర్



చిరంజీవి

చిరంజీవి కథానాయకుడిగా, మెహర్ రమేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోలా శంకర్' షూటింగ్ మంగళవారం హైదరాబాద్‌లో పునఃప్రారంభమైంది. రామబ్రహ్మం సుంకర భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ సినిమా కొత్త షెడ్యూల్‌ను భారీ కోల్‌కతా సెట్‌లో మేకర్స్ ఆరంభించారు.

'వాల్తేరు వీరయ్య'తో చిరంజీవి భారీ బ్లాక్ బస్టర్ సాధించడంతో 'భోళా శంకర్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. చిరంజీవిని స్టైలిష్, మాస్ క్యారెక్టర్‌లో దర్శకుడు మెహర్ రమేష్ ప్రెజెంట్ చేస్తున్నారు. ఈ చిత్రంలో చిరంజీవి సోదరిగా కీర్తి సురేష్ నటిస్తుండగా, తమన్నా కథానాయికగా కనిపించనుంది.

రఘుబాబు, రావు రమేష్, మురళీ శర్మ, రవిశంకర్, వెన్నెల కిషోర్, తులసి, ప్రగతి, శ్రీ ముఖి, బిత్తిరి సత్తి, సత్య, గెటప్ శ్రీను, రష్మీ గౌతమ్, ఉత్తేజ్, ప్రభాస్ శీను తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి స్క్రీన్ ప్లే, దర్శకత్వం: మెహర్ రమేష్, నిర్మాత: రామబ్రహ్మం సుంకర, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కిషోర్ గరికిపాటి, సంగీతం: మహతి స్వర సాగర్, డీఓపీ: డడ్లీ, ఎడిటర్: మార్తాండ్ కె వెంకటేష్, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్, కథా పర్యవేక్షణ: సత్యానంద్, డైలాగ్స్: తిరుపతి మామిడాల, ఫైట్ మాస్టర్స్: రామ్-లక్ష్మణ్, దిలీప్ సుబ్బరాయన్, కాచే కంపాక్డీ, కొరియోగ్రఫీ: శేఖర్ మాస్టర్, లిరిక్స్: రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్, శ్రీమణి, సిరాశ్రీ.

ఆడ ఉంది నీవే.. ఈడ ఉంది నీవే



ధనుష్

నిర్మాత సూర్యదేవర నాగవంశీ నేతృత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కోలీవుడ్ అగ్ర నటుడు ధనుష్‌తో జతకడుతూ 'సార్' చిత్రాన్ని శ్రీమతి సాయి సౌజన్య (ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థ)తో కలిసి నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ చిత్ర నిర్మాణ సంస్థ ఈ చిత్రానికి సమర్పకునిగా వ్యవహరిస్తోంది. ఇందులో ధనుష్‌తో సంయుక్త మీనన్ జోడీ కడుతున్నారు.

వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెలుగు, తమిళంలో నిర్మిస్తున్న ఈ ద్విభాషా చిత్రం 'సార్'(తెలుగు) 'వాతి' (తమిళం) నిర్మాణ కార్యక్రమాలు ముగింపు దశలో ఉన్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన 'బంజారా' అనే పాటను మేకర్స్ మంగళవారం విడుదల చేశారు. 'ఆడ ఉంది నీవే ఈడ ఉంది నీవే, నీది కానీ చోటే లేనేలేదు బంజారా..' అంటూ సుద్దాల అశోక్‌తేజ అందించిన అద్భుతమైన సాహిత్యానికి అంతే అద్భుతమైన జివి ప్రకాష్ సంగీతం, అనురాగ్ కులకర్ణి స్వరం తోడై పాటను మరో స్థాయికి తీసుకెళ్లాయి. అలాగే సంగీతానికి తగ్గట్టుగా నృత్య దర్శకుడు విజయ్ బిన్ని అందించిన స్టెప్పులు అందర్నీ అలరిస్తున్నాయి.

'జీవితం వెనుక ఉన్న వేదాంతాన్ని, జనన మరణాల మధ్య ఉన్న బతుకు బాట, దాని పరమార్థాన్ని చిత్ర కథానుసారం చెప్పే ప్రయత్నం చేశాం. భగవంతుడు మనకు ఏమీ చేయట్లేదని అనుకోవద్దు. నీకోసం ఒక స్థానం పెట్టాడు. అక్కడికి చేరుకోవటం నీ భాధ్యత అని చెప్పే పాట ఇది. బతుకు ప్రయాణం గురించి పాట కావాలని, చిత్ర కథ, సందర్భం దర్శకుడు చెప్పిన తీరు నచ్చింది. ఆది శంకర తత్వాన్ని, భగవద్గీత సారాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ గీతానికి సాహిత్యం అందించటం జరిగింది' అని గీత రచయిత సుద్దాల అశోక్ తేజ తెలిపారు.

విద్యావ్యవస్థ తీరుపై కథానాయకుడు చేసే పోరాటం నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు.

నవచిత్రం

అందరూ మహానుభావులు కాలేరు



కె.వి.రమణ , బాలకృష్ణ, వకులా భరణం కృష్ణమోహన్‌రావు

'భూమ్మీద ఎందరో పుడతారు, గిడతారు కానీ అందరూ మహానుభావులు కాలేరు. తమ స్వశక్తితో అత్యున్నస్థితికి వెళ్లాలంటే అకుంఠిత దీక్ష కావాలి నిరంతర ప్రయత్నం జరగాలి. అలాంటి వారిలో శిఖర సమానులు ఎల్వీ ప్రసాద్ గారు' అని హీరో బాలకష్ణ అన్నారు.

మంగళవారం ప్రసాద్ లాబ్స్‌లో ఆకృతి ఆధ్వర్యంలో ఎల్‌వి ప్రసాద్116వ జయంతి, ఆకృతి- ఎల్‌వి ప్రసాద్ పురస్కార ప్రదానోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.

ఈ సందర్భంగా పురస్కారం స్వీకరించిన బాలకృష్ణ భావోద్వేగంతో ప్రసంగించారు. 'నాన్న గారితో ప్రసాద్ గారి అనుబంధం ఎంతో ప్రత్యకమైనది. ఆయనలోని ప్రతిభను మొదట గుర్తించింది ఎల్వి ప్రసాద్ గారు. అందుకే 'మనదేశం'లో వేషం ఇచ్చి 'పల్లెటూరి పిల్ల'లో హీరోని చేశారు. అంతే ఇక నాన్న వెనుదిరిగి చూసుకోలేదు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డా. కె. వి. రమణ పురస్కారం ప్రదానం చేసి ప్రసంగించారు. మరో విశిష్ట అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర బి. సి. కమిషన్ చైర్మన్ డా. వకులా భరణం కృష్ణ మోహన్ రావు ప్రసంగిస్తూ మూడు భాషల తెలుగు టాకీలో నటించిన ప్రసాద్ గారు చిరస్మరణీయులు అన్నారు. సీల్ వెల్ కార్పొరేషన్ చైర్మన్ బండారు సుబ్బారావు సభకు అధ్యక్షత వహించగా, ఆకృతి సుధాకర్ సమన్వయ బాధ్యతలు నిర్వహించారు.

మల్లిక.. ఓ మల్లిక



సమంత

సమంత ప్రధాన పాత్రధారిగా గుణశేఖర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'శాకుంతలం'. దిల్‌రాజు సమర్పణలో నీలిమ గుణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'అభిజ్ఞాన శాకుంతలం' ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రం నుంచి నేడు (బుధవారం) 'మల్లిక..ఓ మల్లిక..' అంటూ సాగే పాటను మేకర్స్ విడుదల చేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 17న ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ కానుంది.

అగ్ని నేపథ్యంలో అవతార్ 3



జేమ్స్ కామెరూన్

'అవతార్', 'అవతార్ 2' (ది వే ఆఫ్ వాటర్) ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా కలెక్షన్ల సునామీని సృష్టించాయి. అంతేకాకుండా విజువల్ వండర్స్‌గా పిల్లల దగ్గర్నుంచి పెద్దల వరకు అమితంగా ఆకట్టుకున్నాయి. అయితే ఈ నేపథ్యంలో వీటికి సీక్వెల్‌గా రాబోయే 'అవతార్ 3' ఎలా ఉంటుంది? అనే ప్రశ్నకి సమాధానం కోసం సినీ ప్రేమికులు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అయితే ఆ ఆతృతకి చెక్ పెడుతూ దర్శక దిగ్గజం జేమ్స్ కామెరూన్ 'అవతార్ 3' ఎలా ఉండబోతోందో చెప్పారు.


'అవతార్ 2' ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ప్రతిష్టాత్మక క్రిటిక్స్ ఛాయిస్ అవార్డుని దక్కించుకుంది. ఈ అవార్డుల వేడుకపై జేమ్స్ కామెరూన్ తన తదుపరి సినిమా 'అవతార్ 3' గురించి మాట్లాడుతూ, అగ్ని ప్రధానంగా మూడో భాగం ఉంటుందని చెప్పారు. 'అగ్ని ఒక చిహ్నం.. ప్రయోజనకారి. మూడో భాగంలో ఇదే ప్రధాన ఇతివృత్తంగా ఉంటుంది. సంస్కృతి మిళితమై కాన్సెప్ట్ సాగుతుంది. దీంతోపాటు మరో రెండు సంస్కృతులు కూడా మీకు పరిచయం అవుతాయి. ఒమక్టయా, మెట్కైనా తెగలను మీరు కలుస్తారు. పాండోరాలోనే ఇదొక విభిన్నమైన ప్రదేశం' అంటూ 'అవతార్ 3' నేపథ్యం గురించి జేమ్స్ కామెరూన్ క్లారిటీ ఇచ్చారు.

'అవతార్ 2'తోపాటే 'అవతార్ 3' చిత్రీకరణ కూడా మేకర్స్ దాదాపు పూర్తి చేశారు. కొంత ప్యాచ్ వర్క్‌తో పాటు కొన్నికీలకమైన విజువల్ ఎఫెక్ట్స్ పని మాత్రమే మిగిలి ఉంది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది డిసెంబర్‌లో ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది.

హాలీవుడ్ రేంజ్‌లో ఏ మాస్టర్ పీస్

'శుక్ర', 'మాటరాని మౌనమిది' చిత్రాలతో ప్రతిభ గల దర్శకుడిగా పేరు తెచ్చుతున్న సుకు పూర్వాజ్ తాజాగా తన మూడో సినిమా 'ఏ మాస్టర్ పీస్'కు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. సూపర్ హీరో బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కించనున్న ఈ చిత్రాన్ని సినిమా బండి ప్రొడక్షన్స్ పతాకంపై శ్రీకాంత్ కండ్రేగుల నిర్మిస్తున్నారు.

మంగళవారం ఈ సినిమా హీరో సూపర్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసారి దర్శకుడు ఈ సినిమా ను హాలీవుడ్ రేంజ్‌లో సరికొత్త కంటెంట్, ప్రెజంటేషన్‌తో రూపొందించనున్నట్టు పోస్టర్ చూస్తే తెలుస్తోంది.



'ఏ మాస్టర్ పీస్' హీరో ఫస్ట్‌లుక్

తమ సూపర్ హీరో ఎలా ఉండబోతున్నాడో, తను ఈ సినిమాని ఎలా చూపించబోతున్నాడో ఒక్క పోస్టర్‌తో చెప్పాడు దర్శకుడు. పిల్లలకు ఎంతో ఇష్టమైన సూపర్ హీరోను మన తెలుగు ప్రేక్షకులకు కూడ పరిచయం చేస్తూ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా చిత్రికరించ బోతున్నాం అంటూ దర్శకుడు తెలిపారు.

'ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. ఈ నెల26 నుండి ఫిబ్రవరి 10 వరకు అరకులో మొదటి షెడ్యూల్, ఫిబ్రవరి 18 నుండి మార్చి 30 వరకు రెండవ షెడ్యూల్, చివరగా కులుమనాలి లో ఏప్రిల్ 2 నుండి ఏప్రిల్ 10వ తేదీతో షూటింగ్ పూర్తి చేస్తాం. మా దర్శకుడు సుకు పూర్వాజ్ గతంలో తీసిన రెండు సినిమాలు 'శుక్ర', 'మాటరాని మౌనమిది' ప్రేక్షకుల విశేష ఆదరణతో మంచి విజయాల్ని సాధించాయి. దీంతో ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగా ఈ సినిమా ఉంటుందనే నమ్మకంతో ఉన్నాం' అని నిర్మాత చెప్పారు.

అరవింద్ కృష్ణ, బిగ్ బాస్ ఫేమ్ ఆషురెడ్డి, స్నేహా గుప్త తదితరులు ఈ చిత్రంలో ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.